

# జగనాసుర వధ

## ఎందుకు?

ల్యాండ్, శాండ్, వైన్, మైన్.. ఈ నాలుగు పదాలు గత ఐదేళ్లుగా మన రాష్ట్రంలో తరచుగా వినపడుతున్నాయి. భూకబ్జాలు, ఇసుక దోపిడి, మద్యం లావాదేవీలు, అక్రమ గనుల తవ్వకాలు విచ్చలవిడిగా కొనసాగుతూ ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేశాయి. విలువైన ప్రభుత్వ, ప్రైవేటు భూములు, ఆస్తులు వైసీపీ నేతల పరమయ్యాయి. సామాన్యుని మేలు కోసం గతంలో చంద్రబాబు ఉచితంగా అందించిన ఇసుక వైసీపీ నేతలు, మూకల అక్రమార్జనకు సాధనంగా మారింది. మద్యపానాన్ని నిషేధించాకే తిరిగి ఓట్లు అడుగుతానన్న జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక అతి పెద్ద మద్యం వ్యాపారిగా మారారు. కూరగాయలకు కూడా ఆన్ లైన్ పేమెంట్లు జరుగుతున్న తరుణంలో ప్రభుత్వ దుకాణాల్లో మద్యాన్ని భారీస్థాయిలో కేవలం నగదు చెల్లింపులకే విక్రయిస్తున్నారు. విలువైన గనులు వైసీపీ ఘనుల దోపిడీకి బలయ్యాయి. వీటి కారణంగా సగటు మనిషి చితికిపోయాడు.

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన రాష్ట్రంలో సాగుతున్న ఈ మాఫియా పాలనపై సోమవారం తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మాఫియాల కబంధ హస్తాల నుంచి రాష్ట్రానికి, ప్రజలకు విముక్తి కలగాలంటే జగనాసుర వధ జరగాలి. దీనికి ముహూర్తం మే 13.

**ఇక మిగిలింది 6 రోజులే!**





# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


కురుక్షేత్ర యుద్ధంలో కౌరవ వధ తథ్యం. సందేహం లేదు, మే 13న జరగబోయేది కురుక్షేత్ర యుద్ధమే. అందుకు తెదేపా, జనసేన, బీజేపీ శ్రేణులంతా సన్నద్ధంకండి. తిరుమల పవిత్రత సాక్షిగా చెబుతున్నా.. ఈ యుద్ధంలో గెలిచేది కూటమే. రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా అడుగులేద్దాం. ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి ఇక్కడే చదువుకున్నా. ఇక్కడే క్లెమోర్ బ్లాస్ట్ నుంచి స్వామి నన్ను రక్షించాడు. అలాంటి పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమల సాక్షిగా చెబుతున్నా.. కూటమి గెలుస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి డబుల్ ఇంజిన్ సర్కార్‌తో రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధివైపు తీసుకెళ్తాం.

– నారా చంద్రబాబు నాయుడు



కలియుగ దైవం తిరుమల వెంకన్నను అవమానించిన వ్యక్తికి ఎందుకు ఓటేయాలి? తిరుమల పవిత్రతను దెబ్బతీసిన వాళ్లను స్వామి మట్టిలో కలిపేయడం ఖాయం. పవిత్ర పుణ్యక్షేత్రంలో ఆధ్యాత్మికత, భక్తిభావం కనుమరుగై.. ఎక్కడ చూసినా దళారీ వ్యవస్థ రాజ్యమేలుతోంది. శ్రీవాణి ట్రస్ట్ పేరుతో టికెట్ ధరలు పెంచారు. తితిదే కాంట్రాక్టు పనుల్లో భూమన 10నుంచి 12శాతం కమీషన్ తీసుకుంటున్నారు. తితిదే ఉద్యోగుల ఇంటి పట్టాలపైనా జగన్ బొమ్మలా? ఈ పరిస్థితి మార్చుకుందాం. తిరుపతికి ఆధ్యాత్మిక పూర్వవైభవాన్ని తెచ్చుకుందాం. రాష్ట్ర ప్రజలు సన్నద్ధం కావాలి.

– జనసేన అధినేత పవన్ కళ్యాణ్

# కౌరవ వధ తథ్యం

- 13న జరిగేది కురుక్షేత్ర యుద్ధమే..
- పవిత్ర తిరుపతి సాక్షిగా.. గెలిచేది కూటమే
- తిరుమల పవిత్రతను జగన్ మంటగలిపాడు
- అలాంటివాళ్లు మట్టికొట్టుకుపోతారు..
- డ్రామాల పాలకుడు రాష్ట్రానికి అవసరమా?
- టీడీపీ హయాంలోనే తిరుపతి అభివృద్ధి
- తిరుపతి రోడ్ షోలో చంద్రబాబు, పవన్ ఉద్ఘాటన

3

జగన్ నోట మరోసారి

## ఓటమి మాట

ఓటమి అంచుల్లో ఉన్నవాడే గెలుపు గురించి ఎక్కువ మాట్లాడుతుంటాడు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తీరు అచ్చంగా అలాగే ఉంది. పదేపదే గెలుపు మాట మాట్లాడుతూనే.. గెలిచే అవకాశాలు లేవని చెప్పకనే చెబుతున్నాడు. ఇప్పుడు -ఆడలేక మద్దెల ఓడు అన్న చందమే ముఖ్యమంత్రిది.



సాక్షాత్తూ ముఖ్యమంత్రే నిష్పాక్షిక ఎన్నికల నిర్వహణపట్ల నమ్మకం లేనివిధంగా మాట్లాడటం.. చేతులెత్తేశాడని చెప్పడానికి సంకేతమేనని అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. కూటమి వేగం.. జగనుకు ముచ్చెమటలు పట్టిస్తోందని చెప్పడానికి ఇదే నిదర్శనం!

10

విశాఖను ఐటీ రాజధానిగా

## అభివృద్ధి చేస్తాం!

- 5కోట్ల ఆంధ్రులు గర్వపడేలా అమరావతి రాజధాని
- కుటుంబసభ్యులే నమ్మని జగన్‌ను ప్రజలెలా నమ్మాలి?
- కూల్చడం మా బ్లడ్‌లో లేదు, రుషికొండ ప్యాలెస్‌ను ప్రజావసరాలకే వినియోగిస్తాం
- ల్యాండ్, శ్యాండ్, వైన్, మైన్ సొమ్మంతా ఏ పందికొక్కులు తిన్నాయో చెప్పాలి
- విజయనగరం యువగళం సభలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్

4



## చివరిశ్వాస వరకూ...

కుప్పం ప్రజలకు రుణపడి ఉంటానన్న భువనమ్మ

9



## బాబుతోనే సాధ్యం



ముస్లింల అభ్యున్నతిపై తన్జీమ్ ఈ ముఫ్తియాన్ సంస్థ

8

నేడు విజయవాడలో

## మోదీ, చంద్రబాబు రోడ్‌షో

3

## సీమలో ఫ్యానుకు ముచ్చెమటలు!

16

## పథకాలు ఆపాలని ఈసీ చెప్పలేదు: సీఈఓ

16

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయాలి

రాష్ట్ర వ్యాప్తంగా మండల తహశీల్దార్లకు రైతుల వినతి పత్రాలు

11

చైతన్యరథం



# వైసీపీ భూస్థాపితమే!



- కూటమి గెలుపును ఆపడం అసంభవం
- జగన్‌రెడ్డి.. పెద్దిరెడ్డి.. ఇద్దరూ తోడుదొంగలు
- అవినీతి సొమ్మును జూన్ 4 తర్వాత కక్కిస్తా
- ముస్లింల 4 శాతం రిజర్వేషన్లు కాపాడతా
- కుప్పంతో సమానంగా పుంగనూరు అభివృద్ధి
- ఎంపీగా కిరణ్, ఎమ్మెల్యేగా చల్లాని గెలిపించండి
- పుంగనూరు ప్రజాగళంలో చంద్రబాబు పిలుపు

పుంగనూరు(చైతన్య రథం): అధికారం కోసం ముద్దులు పెట్టిన జగన్, సీఎం అయ్యాక పిడిగుద్దులు గుద్దాడు. జగన్ పాలనలో పెట్రోల్, డీజిల్, విద్యుత్ ఛార్జీలు అన్నీ బాదుడే బాదుడు అని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. చిత్తూరు జిల్లాపుంగనూరులో మంగళవారం నిర్వహించిన ప్రజా గళం సభలో మాట్లాడుతూ...."మేం పొత్తు పెట్టుకుని వాస్తవాలు చెబుతున్నాం. కానీ గతంలో జగన్ చీకటి ఒప్పందం చేసుకున్నాడు. రాష్ట్రం కోసం పెట్టుకున్న పొత్తు మంచిదా? చీకటి ఒప్పందం మంచిదా? కేసుల కోసమే జగన్ ఒప్పందం చేసుకున్నాడు, మేం రాష్ట్ర ప్రయోజనాల కోసం,అభివృద్ధితోపాటు సంక్షేమంకోసం పొత్తు పెట్టుకున్నామని చంద్రబాబు ప్రకటించారు.

## జగన్ ఫ్రస్టేషన్‌లో ఉన్నాడు

పెద్దిరెడ్డి ఒక రకమైతే, సైకో జగన్ అంతకుమించిన రకం. ఇద్దరూ తోడుదొంగలు. ఓటమి భయంతో జగన్ తీవ్ర ఫ్రస్ట్రేషన్‌లో ఉన్నాడని ఎద్దేవా చేశారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం ధరలు 200 శాతం పెంచేశారని మండిపడ్డారు. మద్యం అమ్మకాల్లో జగన్, పెద్దిరెడ్డి వాటాలు పంచుకుంటున్నారని ఆరోపించారు. రూ. పంద రూపాయలు వచ్చే కరెంటు చార్జీలు... నేడు వెయ్యికి పెంచేశారని ఫైర్ అయ్యారు. జగన్‌కు తగిలిన గులకరాయి కనబడదు,దెబ్బ మాత్రం తగిలిందని ఎద్దేవా చేశారు. నాడు కోడికత్తి డ్రామా... నేడు గులకరాయి డ్రామా ఆడి ఎన్నికల్లో లబ్ధిపొందాలని చూశారని మండిపడ్డారు."ఎవరికి చెప్తావ్ నీ డ్రామాలు జగ్గుబాయ్.... నార్త్ కొరియాలో కిమ్‌లాగా... మన ఏపీలో జిమ్‌లాగా జగన్ ఉన్నారు" అని చంద్రబాబు సెటైర్లు గుప్పించారు. ఏపీలో ఎవరు ఆనందంగా ఉండకూడదని.. మొత్తం డబ్బు తన దగ్గరే ఉండాలనేది జగన్ దుర్బుద్ధి అని ఎద్దేవా చేశారు. ప్రజల నుంచి దోచుకున్న డబ్బులను జగన్, పెద్దిరెడ్డి దగ్గర జూన్ 4 తర్వాత కక్కిస్తానని చంద్రబాబు హెచ్చరించారు.

## పుంగనూరు ప్రజలకు నేడు స్వాతంత్ర్యం వచ్చింది

ప్రజాగళం జన ప్రభంజనంతో పుంగనూరు దద్దరిల్లింది. పుంగనూరు ప్రజలకు ఈ రోజే స్వాతంత్ర్యం వచ్చింది. రాబోయే రోజులు అన్నీ మంచిరోజులే. రాష్ట్రంలో, పుంగనూరులో గెలిచేది మనమే. ఇక్కడ పాపాల పెద్దిరెడ్డిని రాజకీయంగా భూస్థాపితం చేసే సరైన మొగుడు చల్లా బాబు. అతనొక బుల్లెట్‌లాగా దూసుకెళతారు. రామచంద్రారెడ్డీ మిడిసిపడుతున్నావ్. అసలు నీకూ కిరణ్ కుమార్ రెడ్డికి పోలిక ఉందా? నల్లారి కుటుంబానికి ఒక రాజకీయ చరిత్ర ఉంది. ఆయన తండ్రి రాజకీయ నాయకుడు. ఈ జిల్లా నుంచి ఇద్దరు ముఖ్యమంత్రులు ఉంటే... ఒకటి నేను, రెండో వ్యక్తి కిరణ్ కుమార్‌రెడ్డి." అని చంద్రబాబు తీవ్రస్వరంతో హెచ్చరించారు. పెద్దిరెడ్డి కొవ్వు కరిగిస్తానని చంద్రబాబు హెచ్చరించారు.పాపాల పెద్దిరెడ్డీ...నువ్వు మంత్రివి. నీ కొడుకు మిథున్‌రెడ్డి ఎంపీ. నీ తమ్ముడు ద్వారకానాథ్‌రెడ్డి తంబళ్లపల్లె ఎమ్మెల్యే. ప్రజలు, మేము నీకు బానిసలం అనుకుంటున్నావా?బాగా కొవ్వెక్కిపోయింది. పొగరుబోతు అంబోతుగా తయారయ్యావు. ప్రజలే నీ కొమ్ములు విరుస్తారు. రాజంపేట ఎంపీగా కిరణ్ కుమార్‌రెడ్డి గెలవడం ఖాయం. దేశ ప్రధానిగా మళ్లీ మోదీ అవుతారు. పాపాల పెద్దిరెడ్డీ ఇక నీకు నిద్ర ఉండదు. ఎన్డీయే అంటే అభివృద్ధి... వైసీపీ అంటే అవినీతి అని మోదీ పిలుపునిచ్చిన విషయం గుర్తుపెట్టుకో అని చంద్రబాబు హెచ్చరించారు. పెద్దిరెడ్డి కుటుంబానికి బానిసలుగా బతకడం కంటే తిరుగుబాటు చేసి భూస్థాపితం చేస్తేనే అభివృద్ధి జరుగుతుందని ప్రజలకు ధైర్యం చెప్పారు. పాలల్లో కమీషన్లు, మామిడి పంటలో కమీషను, అవులాపల్లి రిజర్వాయర్ అవినీతి.. మైనింగ్, మద్యం, ఇసుక.. అంతా అవినీతి. రాష్ట్రంలో ఏమీ మిగల్చకుండా దోచేశారని దుయ్యబట్టారు.

## ముస్లింల 4 శాతం రిజర్వేషన్లు కాపాడతా

పుంగనూరు నియోజకవర్గంలో ముస్లింలు ఎక్కువగా ఉన్నారు. కిరణ్‌కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లింలకు అన్యాయం జరగలేదు. ఇప్పుడు ఎంపీగా ఉన్నంత వరకూ అన్యాయం జరగదు. పేదలకు న్యాయం చేయడంలో కిరణ్‌కుమార్‌రెడ్డి ముందుంటారు. కిరణ్ కుమార్‌రెడ్డి అంటే నాకు గౌరవం. ఎస్సీల కోసం సబ్ ప్లాన్ తీసుకొచ్చి చట్టం చేసి అమలు చేశారన్నారు. ముస్లింల 4శాతం రిజర్వేషన్లు కాపాడతానని చంద్రబాబు హామీ ఇచ్చారు. జనసేన కార్యకర్తలు, జనసైనికులు, టీడీపీ కుటుంబ సభ్యులు, బీజేపీ నేతలు, కార్యకర్తలందరిదీ ఒకటే ఆలోచన...ఎన్డీయే అభ్యర్థులు విజయం సాధించాలి...పాపాల పెద్దిరెడ్డిని శాశ్వతంగా భూస్థాపితం చేయాలి. చల్లా బాబు చేతిలో పెద్దిరెడ్డి చిత్తుగా ఓడిపోతున్నాడని జోస్యం చెప్పారు.

## కుప్పంతో సమానంగా పుంగనూరును అభివృద్ధి

పుంగనూరులో చల్లా బాబును గెలిపించండి. కుప్పంతో సమానంగా అభివృద్ధి చేస్తాం. నేను సీఎం అయ్యాక రాజముద్రతో రైతులకు పాస్‌పుస్తకం ఇస్తాను. పుంగనూరులో ఉర్దూగురుకుల జూనియర్ కళాశాలను నిర్మిస్తాం. చింతపండు రైతులకు మద్దతు ధర దక్కేలా కృషిచేస్తాం. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం. ఎన్నికలు సజావుగా జరగాలి. భయపడొద్దు. ఎన్నికల కమిషన్ అన్ని గమనిస్తోంది. స్థానిక పోలీసులే కాదు, కేంద్ర బలగాలు కూడా ఉంటాయి. దౌర్జన్యాలకు పాల్పడేవారి మక్కెలు విరగ్గొట్టి మీకు ఓటేసే స్వేచ్ఛ ఇస్తారు. ఈప్రభుత్వాన్ని ఇంటికి పంపమని చెప్పి ఉద్యోగస్థులంతా సంఘీభావాన్ని తెలుపుతున్నారు. ఎప్పుడూ లేనివిధంగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేశారు. ఉద్యోగుల్లో ఇంత కసి ఉందని ఊహించలేదు. వారికంటే ఎక్కువ కోపం ప్రజలకుంది. పాపాల పెద్దిరెడ్డికి మళ్లీ లైసెన్స్ ఇవ్వొద్దు. ఇక్కడే రాజకీయంగా భూస్థాపితం చేయాలి. మీ ప్రాణాలకు నా ప్రాణాలు అడ్డుపెట్టి మిమ్మల్ని కాపాడుకుంటాను'అని చంద్రబాబునాయుడు భరోసా ఇచ్చారు.



చైతన్యరథం

# కౌరవ వధ తథ్యం

- 13న జరిగేది కురుక్షేత్ర యుద్ధమే..
- పవిత్ర తిరుపతి సాక్షిగా.. గెలిచేది కూటమే
- తిరుమల పవిత్రతను జగన్ మంటగలిపాడు
- అలాంటివాళ్లు మట్టికొట్టుకుపోతారు..
- డ్రామాల పాలకుడు రాష్ట్రానికి అవసరమా?
- టీడీపీ హయాంలోనే తిరుపతి అభివృద్ధి
- తిరుపతి రోడ్ షోలో చంద్రబాబు, పవన్ ఉద్ఘాటన




తిరుపతి (చైతన్యరథం): జరగబోయే కురుక్షేత్ర యుద్ధంలో కౌరవ వధ తథ్యం. మే 13న జరగబోయేది కురుక్షేత్ర యుద్ధమే. అందుకు తెదేపా, జనసేన, బీజేపీ శ్రేణులంతా సన్నద్ధంకండి. తిరుమల పవిత్రత సాక్షిగా చెబుతున్నా.. ఈ యుద్ధంలో గెలిచేది కూటమే. రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా అడుగులేస్తాం అని తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ధృఢమైన స్వరంతో స్పష్టం చేశారు. కలియుగ దైవం తిరుమల వెంకన్నను అవమానించిన వ్యక్తికి ఎందుకు ఓటేయాలి? తిరుమల పవిత్రతను దెబ్బతీసిన వాళ్లను స్వామి మట్టిలో కలిపేయడయ ఖాయమని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. తిరుపతిలో మంగళవారం రాత్రి నిర్వహించిన భారీ రోడ్ షోలో రెండు పార్టీల అధినేతలు పాల్గొన్నారు. భారీ రోడ్ షోతో జనసంద్రం పవిత్ర తిరుపతిని కమ్మేసింది. ప్రధాన రహదార్ల నుంచి సందుగొందుల్లో వరకూ జనంతో తిరుపతి కిక్కిరిసిపోయింది. కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ 'తిరుపతిలో దొంగలు పడ్డారు. ఎదుర్కొనేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలి. నేను ఇక్కడే పుట్టా. ఇక్కడే పెరిగా. ఇక్కడే చదువుకున్నా. మీ అందరి ఆశీస్సులతో దేశవ్యాప్తంగా నాయకునిగా గుర్తింపు తెచ్చుకున్నా. తిరుపతిలో గల్లీ గల్లీ నాకు తెలుసు. ఇవన్నీ నేను తిరిగిన రోడ్లే. 23 క్లైమోర్ బాంబులు పెట్టి బ్లాస్ట్ చేస్తే.. నాకు వెంకటేశ్వరస్వామి పునర్జన్మిచ్చారు. ఎన్టీఆర్, చిరంజీవి ఇక్కడ నుంచే పోటీ చేశారు. సామాజిక న్యాయానికి ఎన్డీయే కూటమి కట్టుబడి బడిఉంది. వైసీపీ ప్రభుత్వంలో మొన్నటి వరకు టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఉంటే, నేడు భూమణ కరుణాకర్ రెడ్డి. ఈవో ధర్మారెడ్డి. మున్సిపల్ మేయర్ పేరుకే వెనుకబడిన వర్గాల వ్యక్తి, పెత్తనమంతా డిప్యూటీ మేయర్‌దే అంటూ వైసీపీ సామాజిక న్యాయాన్ని బాబు ఎద్దేవా చేశారు.

## టీడీపీ హయాంలోనే తిరుపతి అభివృద్ధి

తిరుపతిలో గరుడ ఫ్లైవర్, చంద్రగిరి బైపాస్ నిర్మించా. తెలుగుగంగకు నీళ్లు తెచ్చాం. ఐఐటీ, ఐసర్ తెచ్చాం. తిరుపతిని ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చేందుకు కృషి చేశా. తిరుపతిలో హీరో మోటార్స్, టీసీఎల్, కార్బన్, డిక్సన్ వంటి కంపెనీలు తెచ్చి ఎలక్ట్రానిక్ హబ్‌గా మార్చా. దుర్మార్గుడు జగన్ వచ్చి అమర్ రాజా కంపెనీని తరిమేశాడు. వైసీపీ పాలనలో యువతకు ఉద్యోగాలొచ్చాయా? నేను అధికారంలోకి రాగానే మొదటి సంతకం మెగా డీఎస్సీపైనే పెడతా. ఏడాదికి 4 లక్షల ఉద్యోగాల చొప్పున 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాను. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి డబుల్ ఇంజిన్ సర్కార్‌తో రాష్ట్రాన్ని సర్వతోముఖాభి వృద్ధివైపు తీసుకెళ్తాం అని చంద్రబాబు ప్రకటించారు.

## జగన్ తిరుమల పవిత్రతను దెబ్బతీశారు

తిరుమల పవిత్రతను కాపాడుకునే బాధ్యత మనపై ఉంది, తిరుమతి పవిత్ర దెబ్బతీసేవారిని సమర్థ వంతంగా ఎదుర్కోవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. వైసీపీ పాలనలో 150కి పైగా దేవాలయాలపై దాడులు జరిగాయి. ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే విచారణ జరిపి దేవాలయాలు కూల్చిన వారిని శిక్షిస్తాం. వార్షిక ఆదాయం రూ.50 వేలుకు పైగా ఉన్న ఆలయాల్లో అర్చకులకు రూ.15 వేలిస్తాం. వార్షిక ఆదాయం రూ.50 వేల కంటే తక్కువ ఉన్న దేవాలయాల్లో రూ.5 నుంచి 10వేలు ఇస్తాం. పురోహితులను, వంట బ్రాహ్మణులను కులవృత్తులుగా గుర్తిస్తాం. బ్రాహ్మణ కార్పొరేషన్, బ్రాహ్మణ కో ఆపరేటివ్ సొసైటీని బలోపేతం చేస్తాం. వెంకటేశ్వరస్వామి సాక్షిగా చెబుతున్నా, తిరుపతి ఆలయం మొదలుకొని అన్ని దేవాలయాల్లో బ్రాహ్మణులను ట్రస్ట్ బోర్డు సభ్యులుగా నియమిస్తామని చంద్రబాబు వెల్లడించారు.

## డ్రామాల పాలకుడు రాష్ట్రానికి అవసరమా?

బీసీలకు 50 ఏళ్లకే ఫించన్ ఇస్తాం. బీసీలకు రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేస్తాం. ఫించన్ రూ.4 వేలకు పెంచి ఇంటి దగ్గరే అందిస్తాం. టీడీపీ మ్యానిఫెస్టో కళకళలాడుతుంటే వైసీపీ మ్యానిఫెస్టో వెలవెలబోతోంది. బాబాయిని గొడ్డలితో లేపేసిన పార్టీ, కోడికత్తి, గులక రాయి డ్రామాల పార్టీ రాష్ట్రానికి అవసరమా? రాష్ట్రంలో అభివృద్ధి లేదు. ప్రభుత్వానికి ఆదాయం లేదు.

రాష్ట్రంలో గంజాయి మాఫియా రెచ్చిపోతోంది. తిరుపతిలో సైతం గంజాయి దొరుకుతోంది. వైసీపీకి పొరపాటున ఓటేస్తే మీ ఆస్తులు మీకు దక్కవు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌తో మీ భూములు దోచుకుంటారు. తిరుపతిని పవిత్ర కేంద్రంగా నిలిపే బాధ్యత మాది. తిరుపతి ఎంపీగా శివప్రసాద్, ఎమ్మెల్యేగా ఆరణి శ్రీనివాసులు, చంద్రగిరి ఎమ్మెల్యేగా పులివర్తి నానిని భారీ మెజార్టీతో గెలిపించాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

## తిరుమల పవిత్రతను కాపాడతాం

తిరుమల పవిత్రతను కాపాడుతామని జనసేన అధినేత పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ, వైకాపా అక్రమాలపై ధ్వజమెత్తారు. ఆధ్యాత్మిక కేంద్రమైన తిరుమలను రిసార్ట్స్‌గా మార్చేసిన పాపం వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకరరెడ్డిదేనన్నారు. పవిత్ర పుణ్యక్షేత్రంలో ఎక్కడ చూసినా దళారీ వ్యవస్థ రాజ్యమేలుతోందని, శ్రీవాణి ట్రస్ట్ పేరుతో టికెట్ ధరలు పెంచారని దుయ్యబట్టారు. తితిదే కాంట్రాక్టు పనుల్లో భూమన 10నుంచి 12శాతం కమీషన్ తీసుకుంటున్నారని ఆరోపించారు.

తితిదే ఉద్యోగుల ఇంటి పట్టాలపైనా జగన్ బొమ్మేనా? అని నిలదీశారు. ఎంతోమందికి ఉపాధి కల్పించిన అమరరాజా పరిశ్రమ తిరుపతి నుంచి తరలిపోయిందని, కూటమి ప్రభుత్వం రాగానే తిరిగి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. తిరుపతి జిల్లా నుంచి అనేక పరిశ్రమలు వెళ్లిపోయాయన్నారు.. 'కరుణాకరరెడ్డి, అతని కుమారుడికి మీరు భయపడతారా? రౌడీయిజం చేసేవారికి ఎన్నాళ్లు భయపడతాం? కూటమి ప్రభుత్వం వస్తేనే వైకాపా నేతల ఆగడాలు ఆగుతాయి. ఎన్నికల్లో కరుణాకరరెడ్డి ఇచ్చే డబ్బు తీసుకుని స్వామి హుండీలో వేసెయ్యండి. ధర్మం గెలుస్తుంది.. కూటమి ప్రభుత్వం వస్తుంది. కూటమిదే పీఠం' అని పవన్ ధీమా వ్యక్తం చేశారు.



## నేడు విజయవాడలో మోదీ, చంద్రబాబు రోడ్‌షో

అమరావతి: ఎన్డీఏ కూటమి తరఫున ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుతో కలిసి విజయవాడలో రోడ్ షో నిర్వహించనున్నారు. అగ్రనేతల ప్రచారానికి భారీగా ఏర్పాట్లు చేశారు. సాయంత్రం 7 గంటలకు విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి బెంజ్ సర్కిల్ వరకు రోడ్డు షో జరగనుంది. ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో స్పెషల్ ప్రొటెక్షన్ గార్డ్స్ రంగంలోకి దిగారు. 5 వేల మంది పోలీసులతో భారీ బందోబస్త్ నిర్వహిస్తున్నారు. స్టేడియం నుంచి బెంజ్ సర్కిల్ వరకు ప్రధాని మోదీ వెళ్లే మార్గం ఇరువైపుల బ్యారికేడ్స్ ఏర్పాటు చేశారు. ప్రధాని మోదీ రోడ్ షో నేపథ్యంలో భారీ వాహనాలను ఇప్పటికే పోలీసులు దారి మళ్లించారు. ప్రధాని బుధవారం మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో తిరుపతి ఎయిర్‌పోర్టుకు చేరుకుని హెలికాప్టర్‌లో రాజంపేట లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని కలికిరికి వెళతారు. 3:45 నుంచి సాయంత్రం 5:20 గంటల వరకు బహిరంగ సభలో పాల్గొని సభా ప్రాంగణం నుంచి హెలికాప్టర్‌లో తిరుపతి ఎయిర్‌పోర్టుకు చేరుకుని, సాయంత్రం 6:25 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. గన్నవరం నుంచి రోడ్డు మార్గాన బందర్‌రోడ్‌లోని ఇందిరాగాంధీ స్టేడియానికి రాత్రి 7 గంటలకు చేరుకుంటారు. స్టేడియం నుంచి బెంజిసర్కిల్ వరకు గంటసేపు చంద్రబాబుతో కలిసి ప్రధాని మోదీ రోడ్ షోలో పాల్గొంటారు. తర్వాత గన్నవరం నుంచి నేరుగా ఢిల్లీకి వెళతారు.

చైతన్యరథం

# విశాఖను ఐటీ రాజధానిగా అభివృద్ధి చేస్తాం!

- 5కోట్ల ఆంధ్రులు గర్వపడేలా అమరావతి రాజధాని నిర్మిస్తాం
- కుటుంబసభ్యులే నమ్మని జగన్‌ను ప్రజలెలా నమ్మాలి?
- కూల్చడం మా బ్లడ్‌లో లేదు, రుషికొండ ప్యాలెస్‌ను ప్రజావసరాలకే వినియోగిస్తాం
- ల్యాండ్, శ్యాండ్, వైన్, మైన్ సొమ్మంతా ఏ పందికొక్కులు తిన్నాయో చెప్పాలి
- విజయనగరం యువగళం సభలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్



విజయనగరం: రాబోయే ఎన్నికల్లో కూటమి విజయదుందుభి మోగించి ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విశాఖపట్నాన్ని ఐటీ రాజధానిగా తీర్చి దిద్దుతామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. విజయనగరం ఎంఆర్ స్టేడియం గ్రౌండ్‌లో మంగళవారం నిర్వహించిన యువగళం సభలో యువనేత పాల్గొన్నారు. కార్యక్రమానికి జర్నలిస్టు గోపి యాంకర్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.... అధికారంలోకి వచ్చాక మూడునెలలకే జగన్ మూడు ముక్కలాట మొదలెట్టారన్నారు. కర్నూలు న్యాయరాజధాని, విశాఖ పరిపాలనా రాజధాని, శాసన రాజధానిగా అమరావతి అన్నారు. కర్నూలులో ఒక్క ఇటుక పెట్టలేదు, అమరావతిని సర్వనాశనం చేశాడు. విశాఖపట్నంలో ఒక్క భవనమైనా కట్టారా? రుషికొండకు మాత్రం గుండుకొట్టి ఒక్క వ్యక్తి బతకడానికి రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టుకున్నారు. ఆ డబ్బుతో విజయనగరం జిల్లాలో పేదలందరికీ ఇళ్లు నిర్మించే అవకాశం ఉండేది. నిబంధనలు ఉల్లంఘించి రుషికొండలో కట్టిన ప్యాలెస్‌కు కేంద్రం రూ.200 కోట్ల పెనాల్టీ కూడా విధించింది. మొత్తం రూ.700 కోట్లు దుర్వినియోగం చేశారు. రాష్ట్రపతి భవనానికి కూడా అంత ఖర్చుపెట్టలేదు. కూల్చడం టీడీపీ బ్లడ్‌లో లేదు. చంద్రబాబుకు కట్టడమే తెలుసు, కూల్చడం తెలియదు, ఎప్పుడూ నిర్మాణాలు చేయాలి, పిల్లల భవిష్యత్ మార్చాలని ఆలోచిస్తారు, బిడ్డల జీవితాలు మార్చాలని ఆలోచించే వ్యక్తి చంద్రబాబు. అధికారంలోకి వచ్చాక ముందు రుషికొండ ప్యాలెస్‌లో ఏం ఉందో పరిశీలించి, దేనికి ఉపయోగించాలో నిర్ణయిస్తామని లోకేష్ చెప్పారు.

## ఆగిపోయిన పనులన్నీ ప్రారంభిస్తాం

చంద్రబాబు అసెంబ్లీ సాక్షిగా ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ అనే నినాదంతో అమరావతి రాజధాని చట్టం తెచ్చారు. అదే సభలో జగన్ ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టేదానికి సిద్ధంగా లేను, అమరావతికి మద్దతు తెలుపుతున్నానని చెప్పి, 30వేల ఎకరాల్లో రాజధాని కట్టాలన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం అమరావతి రైతులు ల్యాండ్‌పూలింగ్ ద్వారా భూములు ఇచ్చారు. సచివాలయం, అసెంబ్లీ, రోడ్ల నిర్మాణం చేపట్టాం. 2019లో రాష్ట్రప్రజలు ఒక్క అవకాశం మాయలో పడ్డారు. జగన్ అధికారంలోకి వచ్చాక ఉత్తరాంధ్రలో ఒక్క పరిశ్రమ గానీ, ఒక్కరికి ఉద్యోగం గానీ వచ్చిందా? ఎక్కడ చూసినా భూకబ్జాలు, దోపిడీలు, ఇసుక, గంజాయి, డ్రగ్స్ మాఫియాలు, హత్యలు, అత్యాచారాలే. పక్క రాష్ట్రాల పత్రికల్లో ప్రతిరోజూ పెట్టుబడుల వార్తలు వస్తున్నాయి. పాలనా సౌలభ్యం కోసం ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలన్నది మా విధానం. అందులో భాగంగానే అనంతపురంలో కియా కార్ల పరిశ్రమ.. చిత్తూరులో ఎలక్ట్రానిక్స్.. కర్నూలులో రెన్యువబుల్ ఎనర్జీ, సిమెంట్ పరిశ్రమలు.. ఉత్తరాంధ్రను ఐటీ కేంద్రంగా అభివృద్ధి చేయడానికి అడుగులు వేశాం. భోగాపురం విమానాశ్రయం ద్వారా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని భావించి భూసేకరణ కూడా పూర్తిచేశాం. మరో నెలలో మన ప్రభుత్వం వస్తుంది, ఆగిపోయిన పనులన్నీ ప్రారంభిస్తాం. అయిదుకోట్ల ఆంధ్రులు గర్వపడేలా రాజధాని నిర్మిస్తాం, పక్క దేశాల్లో కూడా చెప్పుకునేలా రాజధాని నిర్మాణం చేపడతాం. అభివృద్ధి వికేంద్రీకరణ చేసి చూపిస్తాం. అన్ని జిల్లాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తాం. చంద్రబాబు అంటే బ్రాండ్, జగన్ అంటే జైలు, పెట్టుబడిదారులు చాలామంది వెయిటింగ్‌లో ఉన్నారు. మేం వచ్చాక మొదటివందరోజుల్లో పెట్టుబడి పెట్టడానికి సిద్ధంగా ఉన్నారు. నేను ఐటి మంత్రిగా ఉన్నప్పుడు విశాఖకు పరిశ్రమలు తెచ్చాను. ఈసారి ఎక్కువ ఉద్యోగాలు కల్పించేవారికి ప్రోత్సాహకాలు ఇస్తాం. స్థానిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తామని లోకేష్ చెప్పారు.

## కుటుంబసభ్యులే నమ్మడంలేదు

జగన్ ఒక బిల్డప్ బాబాయి. వెయ్యికోట్ల ప్రజాధనాన్ని ఖర్చుపెట్టి నువ్వే మా నమ్మకం అని బోర్డులు పెట్టారు. కుటుంబసభ్యులే ఆయనను నమ్మడం లేదు. హత్యారాజకీయాలు చేసిన అన్నను నమ్మవద్దని చెల్లి సునీత చెప్పింది. జగన్‌కు ఓటువేస్తే మా కుటుంబానికి పట్టిన గతే రాష్ట్రానికి అని చిన్నమ్మ సౌభాగ్యమ్మ చెప్పింది, జగనన్న ఊసరవెల్లి అని చెల్లెమ్మ షర్మిల చెప్పింది, వైఎస్ విజయలక్ష్మి కూడా భయపడి అమెరికా వెళ్లిపోయింది. కుటుంబసభ్యులే నమ్మని జగన్‌ను ప్రజలు ఎలా నమ్మాలి? వైసీపీ నాయకులను వారి కుటుంబసభ్యులు నమ్మడం లేదు. అంబటి రాంబాబు నీచుడు, దుర్మార్గుడు అని ఆయన అల్లుడు చెప్పారు, సొంత కొడుకుకే న్యాయం చేయలేదని ముత్యాలనాయుడు కుమారుడు చెప్పాడు. ముద్రగడ కూతురు మీడియా ముందు వైఎస్ జగన్ మా తండ్రిని ట్రాప్ లో పడేశారని, వాడుకుని వదిలేస్తాడని చెప్పింది. దువ్వాడ శ్రీను భార్య తన భర్తకు ఓటువేయద్దని చెప్పింది. జగన్, వైసీపీ నాయకులను వారి కుటుంబసభ్యులు నమ్మడం లేదు. 5కోట్ల మంది ప్రజలు ఎలానమ్మాలని లోకేష్ ప్రశ్నించారు.

## తొలిబాధితులు యువతే

జగన్‌కు ఎంటర్‌ప్రెన్యూర్ అంటే తెలియదు. ఆయన సిఎం కావడంవల్లే యువత ఉద్యోగాల్లేక ఇబ్బందులు పడుతున్నారు. 2014లో ఏపి విభజన జరిగింది. రాజధాని లేని రాష్ట్రంగా ప్రయాణం ప్రారంభించి, అమరావతిలో సచివాలయం, అసెంబ్లీ నిర్మించాం. రాష్ట్రానికి రూ.15లక్షల కోట్లు పెట్టుబడులు, 35లక్షల ఉద్యోగాలకు ఒప్పందాలు కుదుర్చుకుని, 6లక్షల ఉద్యోగాలిచ్చాం. 2019లో ఒక్క అవకాశం మాయమాటలు నమ్మి మోసపోయాం. జగన్ పాలనలో యువతీ, యువకులే మొదటి బాధితులు, అధికారంలోకి వచ్చాక 2.3 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ అన్నాడు. ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు. పిల్లలు కాలేజిల నుంచి బయటకువచ్చే సమయానికి ఉద్యోగాల్లేవు. ప్రతిఏటా కానిస్టేబుల్ పోస్టులు అన్నాడు, ఒక్క పోస్టు లేదు. స్టడీసర్కిళ్లు రద్దు చేశాడు. ఫీ రీయింబర్స్‌మెంట్ లేదు. నిరుపేద విద్యార్థులకు విదేశీవిద్య కూడా రద్దు చేశాడు. జగన్ సిఎం అయ్యాక గతంలో చంద్రబాబు తెచ్చిన పరిశ్రమలన్నీ పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. అమర్‌రాజా, లులూ, హెచ్‌ఎస్‌బీసీ హైదరాబాద్ వెళ్లిపోయాయి. ఉత్తరాంధ్రకు కోడిగుడ్డు తెచ్చాడు జగన్. ఐటీ మంత్రిని కంపెనీలు అడిగితే కోడిగుడ్డు కథలు చెబుతారు, అలాంటి వారు మనకు అవసరమా? నిరుద్యోగ యువతకు హామీ ఇస్తున్నా, తొలిసంతకం మెగా డీఎస్సీపైనే, సింగిల్ జాబ్ క్యాలెండర్‌తో ప్రతిఏటా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీచేస్తాం, అయిదేళ్లలో పెండింగ్ పోస్టులన్నీ భర్తీచేస్తాం, ప్రైవేటురంగంలో పెట్టుబడులు, పరిశ్రమలు రప్పించి 20లక్షల ఉద్యోగాలు తెస్తాం, ఉద్యోగం వచ్చేవరకు యువతకు 3వేల నిరుద్యోగ భృతి ఇస్తామని లోకేష్ తెలిపారు.

## 31మంది ఎంపీలను ఇస్తే ఏంచేశారు?

జగన్ ఊరూరా తిరిగి 25 ఎంపీ సీట్లు గెలిపిస్తే ఢిల్లీ మెడలు వంచుతానన్నాడు. 31మందిని గెలిపిస్తే ఏనాడైనా మన గురించి పోరాడారా? ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టారు. బాబాయి హత్యకేసులో సీబీఐ అధికారులు అరెస్టు చేసేందుకు వస్తే ఒక ఎంపి దొంగచాటుగా హాస్పటల్‌లో దాక్కున్నాడు. మరో ఎంపి రీల్స్ వీడియోలు చేస్తాడు. విశాఖ ఎంపి కుటుంబసభ్యులు కిడ్నాప్‌కు గురైతే హైదరాబాద్ పారిపోయాడు. వీరందరికంటే ఘనుడు విజయసాయి అనే మరో దొంగ విశాఖను దోచేసి తాడేపల్లి ప్యాలెస్‌కు డబ్బులెక్కలు చెప్పే పనిలో బిజీగా ఉన్నాడు. 31మంది ఎంపిలు చేతిలో ఉంటే ఢిల్లీని వణికించాలి. అయితే జగన్ స్వప్రయోజనాల కోసం

- (మిగతా వివరాలు 5లో)





# విశాఖను ఐటీ రాజధానిగా అభివృద్ధి చేస్తాం!

(4వ పేజీ తరువాయి)

రాష్ట్రప్రయోజనాలను తాకట్టు పెట్టారు. ఏనాడు రాష్ట్రం కోసం పోరాడలేదు. టీడీపీకి పార్లమెంటులో పులుల్లాంటి ఎంపీలు ఉన్నారు. రాష్ట్ర సమస్యలపై రామ్మోహన్‌నాయుడు ఉత్తరాంధ్ర గళాన్ని పార్లమెంటులో విన్పించారు. గుంటూరు ఎంపీ జయదేవ్ పరిశ్రమలు, పెట్టుబడుల కోసం పార్లమెంటు సాక్షిగా పోరాడారు.

## ఆ సొమ్మంతా ఏ పంది కొక్కులు తింటున్నాయో చెప్పండి

మంత్రి బొత్స సత్యనారాయణ ప్రెస్‌మీట్ చూశాక వారిలో వణుకు అర్థమైంది. ల్యాండ్, శ్యాండ్, వైన్, మైన్ మాఫియాలని ప్రధాని చెబితే అవన్నీ పాతవే అంటున్నాడు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ట్రాక్టర్ వెయ్యి రూపాయలు ఉన్న ఇసుక ఇప్పుడు రూ.7వేలకు అమ్ముతున్నారు. ఏ పందికొక్కులు ఆ డబ్బు తింటున్నాయి. గతంలో రూ.80 ఉన్న మద్యం క్వార్టర్ ధర రూ.180 అయింది... ఏ పందికొక్కు ప్రజల రక్తాన్ని తాగుతున్నారో చెప్పాలి. ఇప్పుడు ప్రజల భూములకు కొట్టేయడానికి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చారు. మనం కష్టపడి భూములు కొనుక్కున్నాం. పట్టాదారు పాస్ పుస్తకాలపై జగన్ ఫొటోలు ఎందుకు, అయనేమైనా కొనిచ్చాడా? మన భూమికి సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు ఆయన దగ్గర పెట్టుకుని జిరాక్స్ పత్రాలు మనకు ఇస్తాడంట. భూతగాదా ఉంటే అధికారులే తేలుస్తారట. ఏమరపాటుగా ఉంటే మీ బిడ్డను అంటున్న జగన్ మీ భూములు కొట్టేస్తాడని లోకేష్ హెచ్చరించారు.

## ఆంధ్రులారా మేలుకోండి... ఎన్నాళ్లీ వలసబతుకులు?

మేలుకోండి ఆంధ్రులారా, ఎన్నాళ్లు ఉద్యోగాలు, ఉపాధి కోసం పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్తాం. మనకు పౌరుషం, ఆత్మగౌరవం లేదా? మన ఓటుపైనే భవిష్యత్ ఆధారపడి ఉంది. అయిదేళ్లలో చాలా నష్టపోయాం. మళ్లీ రాష్ట్రాన్ని జాబ్ క్యాపిటల్ గా మార్చాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలి. 2019లో ప్రభుత్వం మారిన తర్వాత ఈ ప్రభుత్వం అశోక్ గజపతిరాజుని ఎంత ఇబ్బంది పెట్టిందో చూశాం. కేంద్ర, రాష్ట్ర మంత్రిగా ఆయన పనిచేశారు. ఇవ్వడమే తప్ప చేయిచాచి తీసుకునే గుణం ఆయనకు లేదు. అలాంటి కుటుంబంపై జగన్ దాడి చేశారు. ఆయనను సింహాచలం దేవస్థానం ట్రస్ట్‌బోర్డు నుంచి గెంటేశారు. సింహాచలం భూములు కొట్టేయడానికి విజయసాయి, బొత్స ప్రయత్నించారు. రాష్ట్రం మళ్లీ మరోసారి నష్టపోకూడదు. ఇప్పటికే 30ఏళ్లు వెనక్కి పోయింది. విజయనగరం గడ్డపై పసుపుజెండా ఎగురవేయాలి. గతంలో మాదిరి ప్రత్యేక శ్రద్ధ వహించి, విజయనగరం జిల్లాకు పరిశ్రమలు తెస్తాం, యువతకు ఉపాధి కల్పించి వలసలను నివారిస్తాం. జగన్‌లా నేను పరదాలు కట్టుకుని తిరగను. జగన్‌లా చెట్లు కొట్టించను. నేను ఏనాడు తప్పుచేయలేదు. ధైర్యంగా ప్రజలముందు నిలబడ్డా. మీతరపున పోరాడుతున్నందుకు రెండురోజుల కిందట కూడా నాపై. చంద్రబాబుపై కేసులు పెట్టారు. బాంబులకే భయపడని కుటుంబం మాది, జగన్ చిల్లరకేసులకు భయపడతామా? జగన్ నీ టైమ్ అయిపోయింది, ఏపి ప్రజలు నిన్ను తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి. పవనన్న మంచి స్లోగన్ ఇచ్చారు, హలో ఏపి, బైబై వైసిపి అని... అదే నినాదంతో ఈనెల 13న వైసిపికి బైబై చెప్పాలని లోకేష్ పిలుపు ఇచ్చారు.

## ఉత్తరాంధ్రకు పట్టిన క్యాన్సర్ గడ్డ బొత్స కుటుంబం

ఉత్తరాంధ్ర దద్దరిల్లింది.... యువగళం యువగర్జనగా మారింది. ఈ సభ చూశాక తాడేపల్లి కొంపలో టీవిలు పగడలడం ఖాయం. విజయనగరం రాజులు ఏలిన నేల ఇది, శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయం కొలువైన నేల విజయనగరం. బొత్స కుటుంబం ఉత్తరాంధ్రకు క్యాన్సర్ గడ్డలా పట్టారు. 2019లో బొత్స కుటుంబాన్ని గెలిపించారు, ఆ కుటుంబం జిల్లాను కేకు ముక్కలా కోసుకుని తింటున్నారు. బొత్స సత్యనారాయణ, అప్పలనర్సయ్య, చిన్నశ్రీను, బెల్లాన చంద్రశేఖర్ ఏరియాలవారీగా పంచుకున్నారు. ఉత్తరాంధ్రలో వైసిపి వచ్చాక ఒక్క ఉద్యోగం వచ్చిందా, ఒక్క పరిశ్రమ వచ్చిందా, వైసిపి వారు మాత్రం బాగుపడ్డారు, వారి కంపెనీలకు ఆదాయం పెరిగింది, వారికి అధికారమిస్తే అధికారులను అడ్డుపెట్టి భూములు కాజేస్తారు. గత టిడిపి హయాంలో విజయనగరం జిల్లా ఎంతో అభివృద్ధి చెందింది. తోటపల్లి ప్రాజెక్టుకు రూ.774 కోట్లు వెచ్చించాం. ఉత్తరాంధ్ర సుజలస్రవంతి పనులు ప్రారంభిస్తే జగన్ వచ్చాక రద్దుచేశారు. సెంచరియన్ యూనివర్సిటీ, భోగాపురం విమానాశ్రయానికి భూసేకరణ చేసి పనులు ప్రారంభించింది చంద్రబాబు. గోస్తనీ, చంపావతి నదినుంచి విజయనగరానికి తాగునీరు తెచ్చాం, ఫ్లైఓవర్లు, బైపాస్ రోడ్లు నిర్మించాం, మహారాజా ఆసుపత్రిని 300 పడకలకు విస్తరించాం, పేదలకు పెద్దఎత్తున టిడ్కో ఇళ్లు కట్టించాం. గతంలో మాదిరే ఉత్తరాంధ్రపై ప్రత్యేక శ్రద్ధపెట్టి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని లోకేష్ చెప్పారు.












## అదితి, అప్పలనాయుడులను గెలిపించండి

అశోక్ గజపతి రాజు గురించి చెప్పాలంటే రోజంతా చెప్పాల్సి ఉంటుంది. నన్ను చిన్నపుడు ఎత్తుకున్నారు, ఆయనను చూస్తూ పెరిగాను. ఆయనకున్న ప్రజాదరణ చూశాను. మాజీ కేంద్ర, రాష్ట్రమంత్రిగా గాక సామాన్యుడిలా ప్రజల జీవితాల్లో మార్పు తేవాలని ప్రయత్నించారు. అశోక్ గజపతి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు అదితి వచ్చారు.

బొత్స కుటుంబం ఎంత అవినీతి చేశారో చూశాం, విజయనగరం ఎంత వెనుకబడిందో చూశాం, అదితిని గెలిపించి శాసనసభకు పంపండి. కేంద్రంలో మన తరపున ప్రశ్నించే స్వరం విన్పించే ఎంపి కావాలి. కూటమి బలపర్చిన కలిశెట్టి అప్పలనాయుడును గెలిపించండి. చాలామంది మొదటిసారి ఓటువేయబోతున్నారు. ఓర్పు, సహనంతో సైకిల్‌కు ఓటువేసి గెలిపించండి. గుర్తుతో అయోమయాన్ని సృష్టిస్తారు. అప్రమత్తంగా ఉండి రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని యువనేత లోకేష్ పిలుపు ఇచ్చారు.



# అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం

◆ ఒక రాష్ట్రం.. ఒకటే రాజధాని, అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి మా లక్ష్యం

◆ విజయనగరం సభలో యువత ప్రశ్నలకు యువనేత లోకేష్ సమాధానాలు



విజయనగరం: ఒక రాష్ట్రం.. ఒకటే రాజధాని అనేది తమ విధానమని, అదే సమయంలో అభివృద్ధి వికేంద్రీకరణతో రాష్ట్రమంతటా పరిశ్రమలు స్థాపించి, అభివృద్ధి ఫలాలు అన్ని ప్రాంతాలకూ సమానంగా అందించాలనేది తమ ఆలోచన అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పష్టం చేశారు. అన్ని ప్రాంతాలనూ సమగ్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. విజయనగరంలోని ఎంఆర్ స్టేడియం గ్రౌండ్‌లో మంగళవారం నిర్వహించిన యువగళం సభలో యువనేత పాల్గొన్నారు. జర్నలిస్టు గోపి యాంకర్‌గా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో యువత అడిడిన ప్రశ్నలకు యువనేత లోకేష్ సమాధానాలు ఇచ్చారు.

**జర్నలిస్ట్ గోపి:** ***ఉత్తరాంధ్రకు టీడీపీ హయాంలో తీసుకువచ్చిన పరిశ్రమల గురించి మీరు వివరించారు. 2019లో మీ ప్రభుత్వం వచ్చి ఉంటే ఈ రాష్ట్ర అభివృద్ధి ఎలా ఉండేది?***

**నారా లోకేష్:** 2019లో టీడీపీ అధికారంలోకి వచ్చి ఉంటే భోగాపురం ఎయిర్ పోర్ట్, అదానీ డేటా సెంటర్ పూర్తయి ఉండేవి. విశాఖలో లక్ష మందికి ఐటీ ఉద్యోగాలు వచ్చి ఉండేవి. అనేక కంపెనీలను లైనప్ చేశాం. అనేకమంది పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమయ్యారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అశోక్ గజపతిరాజు లాంటి పెద్దవాళ్లను, కంపెనీలను ఇబ్బంది పెట్టడంతో పారిశ్రామికవేత్తలు ఏపీ వద్దని పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయారు. అమర్‌రాజా సంస్థ పొరుగు రాష్ట్రానికి వెళ్లిపోవడం వల్ల 20వేల ఉద్యోగాలు కోల్పోయాం. లూలూ వెళ్లిపోవటం వల్ల 20వేల మంది ఉద్యోగాలు కోల్పోయారు. ఇలా దాదాపు 20 లక్షల మంది యువత ఉద్యోగాలను కోల్పోయారు. అనాడు ఉత్తరాంధ్రను ఫార్మాహబ్‌గా చేయాలని మేం సంకల్పించాం. అందుకే ఎయిర్‌పోర్ట్‌కు పెద్దఎత్తున భూసేకరణ చేశాం. హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ వల్ల పెద్దఎత్తున అభివృద్ధి జరిగింది. అదేవిధంగా భోగాపురం విమానాశ్రయం వచ్చి ఉంటే ఉత్తరాంధ్ర రూపురేఖలు మారిపోయి ఉండేవి. అనాడు అశోక్ గజపతిరాజు కేంద్ర విమానయాన శాఖ మంత్రిగా ఉన్నప్పుడే ఆ ప్రాజెక్టు ముందుకు వెళ్లింది. ఆయన నాయకత్వంలోనే భూసేకరణ జరిగింది. అప్పుడు మేం చేసిన శంకుస్థాపనకే ఇప్పుడు జగన్ రెడ్డి వంగలేక రాయి పైకి తీసుకుని మళ్లీ కొబ్బరికాయ కొట్టారు. జగన్ రెడ్డికి మార్కెటింగ్ పిచ్చి ఎక్కువ. దీంతో రాష్ట్రం నష్టపోయింది.

**ప్రసాద్:** *నేను బ్యాడ్మింటన్ ప్లేయర్‌ను. రీసెంట్ సెలెక్షన్స్‌లో కూడా ఎంపికయ్యాను. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆడాలని నా కోరిక. ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రోత్సాహం లేదు. మన ప్రభుత్వంలో క్రీడల అభివృద్ధికి ఏం చర్యలు తీసుకుంటారు?*

**నారా లోకేష్:** అన్నిరంగాల్లో తెలుగువారు నెం.1గా ఉన్నారు. ఒక్క క్రీడల్లో తప్ప. క్రికెట్‌లో తెలుగువారు తక్కువగా ఉన్నారు. బ్యాడ్మింటన్‌లో ఈ మధ్య కొంత మంది రాణించారు. గోపిచంద్ బ్యాడ్మింటన్‌లో గోల్డ్ మెడల్ సాధించినప్పుడు చంద్రబాబు హైదరాబాద్‌లో భూమి ఇచ్చి ప్రోత్సహించారు. దీంతో అద్భుతమైన అకాడమీని ఏర్పాటుచేశారు. చంద్రబాబు క్రీడలను బాగా ప్రోత్సహించారు. మినీ స్టేడియంలు, ఇండోర్ స్టేడియంలు మన హయాంలో నిర్మించినవే. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాజకీయ పునరావాస కేంద్రంగా మారింది. నంద్యాలకు చెందిన ఒక వ్యక్తికి ఇచ్చారు. ఆయన ఎప్పుడూ టిక్ టాక్, యూట్యూబ్ వీడియోల్లో బీజీగా ఉంటారు. ఆయన ఏనాడూ క్రీడాకారుల గురించి పట్టించుకోలేదు. మన రాష్ట్రం నుంచి జాతీయ స్థాయిలో ఆడేవారికి కిట్లు కూడా ఇవ్వలేదు. నేను ట్వీట్ పెట్టిన తర్వాత కిట్లు ఇచ్చారు. ముఖ్యమంత్రి బాధ్యత కేవలం బటన్ నొక్కడం కాదు.. విజన్ ఉండాలి. అది మన ముఖ్యమంత్రికి లేదు. జగన్ సగం చూపు ఎప్పుడూ జైలు వైపే. తప్పులు చేశారు కాబట్టి ఆయన చూపు జైలు వైపే. దానివల్ల మనం నష్టపోయాం. మేం వచ్చిన తర్వాత గతంలో ప్రారంభించిన మినీస్టేడియాలు, ఇండోర్ స్టేడియాలు పూర్తిచేస్తాం. నియోజకవర్గాల వారీగా లీగ్ లు ఏర్పాటుచేస్తాం. అక్కడి నుంచి స్టేట్ లీగ్‌లు ఏర్పాటుచేసి యువతను ప్రోత్సహిస్తాం. క్రికెట్‌లో కూడా తెలుగువారు ఉండేలా చర్యలుతీసుకుంటాం. మంగళగిరిలో ప్రీమియం లీగ్‌లు ఏర్పాటుచేసి యువతను ప్రోత్సహిస్తాం. ఆ మోడల్ ఇతర నియోజకవర్గాల్లో కూడా తీసుకువస్తాం.

**వనిత:** *మన రాజధాని ఏది అని అడిగితే సమాధానం రావడం లేదు. ఆ గతి పట్టించారు మన జగన్మోహన్‌రెడ్డి. రాష్ట్ర విభజన తర్వాత మీరు అమరావతి రాజధాని అన్నారు. వైసీపీ వచ్చిన తర్వాత 3 రాజధానులు అంటున్నారు. మీరు వచ్చిన తర్వాత రాజధానిని నిర్ణయించడంతో పాటు ఎప్పుడు అభివృద్ధి చేస్తారు?*

**నారా లోకేష్:** చంద్రబాబు ఆనాడు అసెంబ్లీ సాక్షిగా ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని ఏర్పాటుతో పాటు అభివృద్ధి వికేంద్రీకరణకు కృషిచేశారు. రాష్ట్రం నడిబొడ్డున ఉన్న అమరావతిని రాజధానిగా నిర్ణయించారు. ఇప్పటికే చిన్న రాష్ట్రం, ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టడం ఇష్టం లేదని, అమరావతికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు జగన్‌రెడ్డి చెప్పారు. రాజధానికి కనీసం 30 వేల ఎకరాలు కావాలని చెప్పారు. చంద్రబాబు పిలుపుతో రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చారు. సచివాలయం, అసెంబ్లీ అక్కడే ఉన్నాయి. ఒక్క అవకాశం పేరుతో వచ్చిన జగన్‌రెడ్డి మూడు ముక్కలాట ఆడారు. న్యాయ రాజధాని, ఎకనామికల్ కేపిటల్, లెజిస్లేటివ్ కేపిటల్ అన్నారు. కర్నూలులో హైకోర్టుకు ఒక్క ఇటుక వేయలేదు, హైకోర్టుకు భూసేకరణ కూడా చేయలేదు. అమరావతిలో ప్రజావేదిక విధ్వంసంతో పాలన ప్రారంభించారు. విశాఖను పరిపాలన రాజధాని అని ఒక్క ఇటుక వేయలేదు. రుషికొండకు గుండు కొట్టి ఒక వ్యక్తి బతికేందుకు రూ.550కోట్లు ఖర్చుపెట్టి విలాసవంతమైన ప్యాలెస్ కట్టుకున్నారు. ఆ డబ్బుతో విజయనగరంలో పేదలకు ఇళ్లు నిర్మించవచ్చు. ఉత్తరాంధ్రలో ఒక్క పరిశ్రమ నెలకొల్పలేదు, ఉద్యోగం కల్పించలేదు. ఉత్తరాంధ్రలో ఎక్కడ చూసినా హత్యలు, అత్యాచారాలు, గంజాయి. పొరుగు రాష్ట్రాల్లో ఎక్కడ చూసినా పరిశ్రమల స్థాపన అంటూ వార్తలు చూస్తున్నాం. పరిపాలనా సౌలభ్యం కోసం ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని అమరావతి అనేది మానినాదం. కానీ అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలి. 13ఉమ్మడి జిల్లాలకు ఒక్కో జిల్లాకు ఒక్కో ప్రాధాన్యత ఇచ్చారు చంద్రబాబు. అనంతలో కార్లు తయారుచేసే కంపెనీలు,చిత్తూరులో సెల్ ఫోన్లు, టీవీలు తయారుచేసే కంపెనీలు, కడప స్పోర్ట్ కేపిటల్, కర్నూలు రెన్యూవబుల్ ఎనర్జీ పెట్టుబడులు, సిమెంట్ పరిశ్రమలు, ఉత్తరాంధ్రలో విశాఖను ఐటీ హబ్‌గా చేద్దాం. భోగాపురం విమానాశ్రయ నిర్మాణం, ఫార్మా హబ్‌గా చేస్తాం. గతంలో చేసి చూపించాం. మేం అనేక పెట్టుబడులు తీసుకువచ్చాం. ఒక్క నెల ఓపిక పట్టండి. అగిపోయిన పనులు తిరిగి ప్రారంభిస్తాం.

**జర్నలిస్ట్ గోపి:** ***రాజధాని ఎక్కడో చెప్పుకోలేని పరిస్థితి? రాష్ట్ర రాజధాని ఇది అని గర్వంగా చెప్పుకోవడానికి అందరూ ఎదురుచూస్తున్నారు.***

**నారా లోకేష్:** ఐదు కోట్ల ఏపీ ప్రజలు గర్వపడే విధంగా అమరావతిని నిర్మిస్తాం. పొరుగు దేశాలకు వెళ్లినప్పుడు మీది ఏపీనా, అమరావతా.. అద్భుతంగా ఉంది అని గర్వపడేలా చేస్తాం. ఆదే సమయంలో అభివృద్ధి వికేంద్రీకరణ చేసి చూపిస్తాం. గతంలో అడుగులు వేశాం, పెట్టుబడులు తీసుకువచ్చాం. అన్ని జిల్లాలను సమగ్రంగా అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటాం.

**మాధురి:** ***నేను బీటెక్ చదివాను. మాకు ఎలాంటి ఉద్యోగాలు లేవు. నైపుణ్య శిక్షణ కేంద్రాలు కూడా లేవు. ఐటీ కంపెనీలు కూడా లేవు. మీరు వస్తే మాకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారా?***

**నారా లోకేష్:** చంద్రబాబు అంటే ఒక బ్రాండ్. జగన్‌రెడ్డి అంటే జైలు. చంద్రబాబుని చూస్తే ఆటోమేటిక్‌గా కంపెనీలు వస్తాయి. మొదటి వంద రోజుల్లో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు. నేను ఐటీ మంత్రిగా ఉన్నప్పుడు విశాఖలో అనేక ఐటీ పరిశ్రమలు తీసుకువచ్చాను. ఇవాళ పొరుగు రాష్ట్రాలకు తరిమివేశారు. నేను అనేక మంది పారిశ్రామికవేత్తలను కలిశాను. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని కోరా. వారు ప్రోత్సహకాలు ఇవ్వాలని అడిగారు. తెల్లకాగితం ఇచ్చి మీకు ఎలాంటి ప్రోత్సహకాలు కావాలో రాయండి.. దానికింద ఎంత మందికి ఉద్యోగాలు కల్పించాలో నేను రాస్తా. ఆ ఒక్క నెంబర్ పైనే మీపై ఒత్తిడి తెస్తానని చెప్పా. 20లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ముందుకు వెళ్తాం. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబుని అక్రమంగా 53రోజులు జైల్లో పెట్టారు. ఎక్కడున్నా సింహం సింహమే. చంద్రబాబు సింహంలా బయటకు వచ్చారు. యువతకు నైపుణ్యాలు పెంచేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ద్వారా 2.30 లక్షల మందికి శిక్షణ ఇవ్వగా లక్షా 20వేల మందికి ఉద్యోగాలు వచ్చాయి. మేం వచ్చిన తర్వాత స్కిల్ అప్ గ్రేడేషన్ కార్యక్రమాలు చేపడతాం. ఏపీకి పెద్దఎత్తున పరిశ్రమలు వస్తాయి. ఉద్యోగాల కల్పన జరుగుతుంది.

**జర్నలిస్ట్ గోపి:** ***చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడు భువనేశ్వరి ఒక ట్వీట్ వేశారు. ఎవరైనా అరెస్ట్ అయితే వారి అక్రమాలు బయటకు వస్తాయి. చంద్రబాబు అరెస్ట్ అయితే ఆయన చేసిన అద్భుతాలు బయటకు వచ్చాయన్నారు. దీనిని ఎలా చూస్తారు?***

**నారా లోకేష్:** నా తల్లి సూపర్. నేను ఈ రోజు ఈ స్థాయికి వచ్చాను, ప్రజల ముందుకు వచ్చానంటే కారణం నా తల్లి. చంద్రబాబు రాజకీయాల్లో, ప్రజాసేవలో బిజీగా ఉండేవారు. నేను బాగా చదువుకోవాలి, దేశానికి సేవ చేయాలని అమ్మ ఆశించేవారు. అదేవిధంగా నన్ను ప్రోత్సహించారు. అమ్మ ఏనాడు బయటకు రాలేదు. రాజకీయాలు చేయలేదు. ఎన్టీఆర్ సీఎంగా ఉన్నప్పుడు, చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు కూడా బయటకు రాలేదు. ఎప్పుడైతే జగన్ రెడ్డి చంద్రబాబుని అరెస్ట్ చేశారో అప్పుడు బయటకు వచ్చారు. యుద్ధం చేశారు. మా తల్లిని కూడా అవమానించారు. శాసన సభ సాక్షిగా మా తల్లిని అవమానించారు. మళ్లీ ముఖ్యమంత్రి అయిన తర్వాతనే శాసనసభలో అడుగుపెడతానని చంద్రబాబు చెప్పారు. మహిళా మంత్రి, జబర్దస్త్ రోజా మహిళలను కించపరిచేలా నాకు చీర, గాజులు పంపిస్తానని చెప్పారు. ఐదేళ్లలో 31వేల మంది మహిళలు అదృశ్యమయ్యారని పవనన్న చాలా స్పష్టంగా చెప్పారు. వీరు ఎక్కడ ఉన్నారో తెలియదు. డ్రగ్స్ వాళ్లు పట్టుకుపోయారా, బ్లేడ్‌బ్యాచ్ వాళ్లు పట్టుకుపోయారో తెలియదు. మహిళల్లో కూడా చైతన్యం రావాలి. కూటమి ప్రభుత్వాన్ని గెలిపించుకోవడం ద్వారానే శాంతిభద్రతలు ఉంటాయి.

- (మిగతా వివరాలు 7లో)



**సుప్రియ:** ***నేను సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాను. నేను అన్నింటిని వదిలి పొరుగు రాష్ట్రాలకు వెళ్లే పరిస్థితి. ఇక్కడకు ఎంఎన్‌సీలను తీసుకువస్తారా?***

**నారా లోకేష్:** మేం వచ్చిన తర్వాత ఎంఎన్‌సీ కంపెనీలను తీసుకువస్తాం. గతంలో మేం అదానీ డేటా సెంటర్ తీసుకువచ్చాం. బిగ్‌డేటా తీసుకువచ్చాం. ఫిన్ టెక్ తీసుకువచ్చాం. ఎకో సిస్టమ్ ఏర్పాటుచేశాం. అంత్రోపెన్యూర్ అంటే ఏమిటో జగన్ రెడ్డికి తెలియదు. తిరిగి విశాఖను ఐటీ రాజధానిగా చేసే బాధ్యత మేం తీసుకుంటాం.



**యశస్వి భార్గవి:** ***ఇప్పుడు పేదలకే అన్ని అవకాశాలు, వసతులు సమకూరుస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో మీరేం చేస్తారు? రుషికొండ ప్యాలెస్‌ను ఏం చేస్తారు?***

**నారా లోకేష్:** చంద్రబాబు ఉద్యోగులకు 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చారు. టీఏ, డీఏ సకాలంలో ఇచ్చారు. ఏపీ అభివృద్ధిలో ప్రభుత్వ ఉద్యోగులది కీలకపాత్ర. నెల రోజులు ఓపిక పట్టండి.. ఉద్యోగులకు సకాలంలో జీతం, పెన్షన్ అందించేలా చర్యలు తీసుకుంటాం. చంద్రబాబుకి నిర్మించడమే కానీ కూల్చివేయడం తెలియదు. చిన్న చీమను కూడా ఏం చేయరు. పిల్లల భవిష్యత్ కోసమే నిరంతరం తపిస్తారు. వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తే కుటుంబ పరిస్థితులు మారతాయని బలంగా నమ్ముతారు. నెల రోజులు తర్వాత రుషికొండ భవనాన్ని ఎలా వినియోగించాలో పరిశీలిస్తాం. అక్కడ నుంచి ఒక్క ఇటుక కూడా తీయబోము.



**హిమ:** ***జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఎన్నో అప్పులు చేసి, దోచుకున్నారు. ఆ లెక్కలేమీ మాకు తెలియదు. మీరు చెబుతారా?***

**నారా లోకేష్:** అవినీతిపరుల ఆట కట్టించేందుకు ప్రత్యేక చట్టం తీసుకువస్తామని ప్రధాని మోదీ చాలా స్పష్టంగా చెప్పారు. మేం వదిలిపెట్టం. ఇసుక, మద్యం, భూకబ్జాల ద్వారా దోచుకున్నారు. ఓట్లు కొనుగోలు చేసేందుకు ఆ డబ్బుతోనే వస్తారు. అవి మన డబ్బులే. మన సొమ్మే. తీసుకుని సైకిల్‌కు ఓటు వేయాలి.

చైతన్యరథం

# అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం



**హేమంత్:** నేను లా స్టూడెంట్‌ను. జగన్‌రెడ్డి జీవో నెం.3ను రద్దుచేశారు. దీనివల్ల గిరిజన ఉపాధ్యాయులు, విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై ఎంత నిరసన తెలిపినా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదు. మీరు వచ్చిన తర్వాత ఏం చర్యలు తీసుకుంటారు? యూనివర్సిటీల్లో ప్రొఫెసర్ల రిక్రూట్‌మెంట్ జరగడం లేదు. మీరు ఏం చర్యలు తీసుకుంటారు?

**నారా లోకేష్:** జీవో నెం.3 విషయంలో న్యాయ పోరాటం చేస్తాం, జీవోను పునరుద్ధరిస్తాం. జగన్ రెడ్డి 117జీవోను తీసుకువచ్చి విద్యను ప్రజలకు దూరం చేశారు. ఆ జీవోను రద్దు చేస్తాం. విద్యను మీ వద్దకు తీసుకువస్తాం. ఉపాధ్యాయులను నియమిస్తాం.



**సత్తిరాజు:** నేను ఐటీఆర్ కట్టడం వల్ల పథకాలేవీ అందడం లేదు. ఫాం-26 ఇచ్చినా ఫలితం లేదు.నా కూతురుకు అనారోగ్యసమస్య ఉన్నా పెన్షన్ రావడంలేదు. మీరు వచ్చిన తర్వాత నాలాంటి వారికి ఏవిధంగా న్యాయం చేస్తారు?

**నారా లోకేష్:** గతంలో ఏ విధంగా చేశామో అదే విధంగా లబ్ధిదారులను గుర్తించి సంక్షేమ కార్యక్రమాలు అందిస్తాం. వాలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తాం. పెన్షన్‌తో పాటు అన్ని సంక్షేమ కార్యక్రమాలు మీ గడప దగ్గరకే అందిస్తాం. చంద్రబాబు 120 సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారు. చంద్రన్న బీమా, పెళ్లి కానుక, పసుపు కుంకుమ అందజేశాం. పట్టణానికి పనికోసం వస్తే అన్న క్యాంటీన్ ద్వారా భోజనం పెట్టాం. జగన్‌రెడ్డి రద్దు చేసిన సంక్షేమ కార్యక్రమాలు పునరుద్ధరించే బాధ్యత మేం తీసుకుంటాం.



**బోధన్ కుమార్ :** 500లకు పైగా జనాభా ఉన్న గిరిజన తండాలను పంచాయతీలుగా మారుస్తామని హామీఇచ్చి జగన్‌రెడ్డి మోసంచేశారు. మీరు గిరిజనుల కోసం ఎలాంటి కార్యక్రమాలు చేపడతారు?

**నారా లోకేష్:** టీడీపీ హయాంలో గిరిజనులకు అందాల్సిన నిధులు సబ్‌ప్లాన్ ద్వారా అందించాం. కార్పొరేషన్ ద్వారా గిరిజనులను పేదరికం నుంచి బయటకు తీసుకువచ్చే లక్ష్యంతో పనిచేశాం.విద్యను పెద్దఎత్తున ప్రోత్సహించాం. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్, విదేశీవిద్య లాంటి కార్యక్రమాలు అమలుచేశాం.ఏపీకి ఐటీడీఏను తీసుకువచ్చింది అన్న ఎన్టీఆర్. నేడు ఐటీడీఏకు నిధులు లేవు. మేం వచ్చిన తర్వాత నిధులు కేటాయిస్తాం. ఆ నిధులు గిరిజనుల అభివృద్ధి కోసం ఖర్చుచేస్తాం. గిరిజన తండాలను పంచాయతీలుగా ఏర్పాటుచేసే అంశంపై చర్చించి నిర్ణయం తీసుకుంటాం. గిరిజనులంటే జగన్‌రెడ్డికి చిన్నచూపు. జగన్ నిలిపివేసిన



**యువకుడు:** జగన్ రెడ్డి ప్రతి ఏటా జాబ్ కేలండర్ ఇస్తానని చెప్పి మాట తప్పారు. చివరి ఏడాదిలో పోలీస్ నోటిఫికేషన్ ఇచ్చారు. 2023 నవంబర్‌లో పోలీస్ నోటిఫికేషన్ ఇచ్చి జనవరి 22న ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించారు. దానితర్వాత పీఎస్టీ లేదు, మెయిన్ ఎగ్జామ్ లేదు. కేసులని తప్పించుకుంటున్నారు. కనీసం అప్‌డేట్ లేదు. మీరు వచ్చిన తర్వాత ఖాళీలు భర్తీచేయాలి.

**నారా లోకేష్:** మొదటి ఆరు నెలల్లో ఆ పోస్టులు భర్తీ చేస్తాం. ఉత్తరాంధ్రలో సైన్యంలో పనిచేసే వారు ఎక్కువ గా ఉన్నారు. వీరి కోసం ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. వచ్చే ఐదేళ్లలో పోలీసు శాఖలో రిక్రూట్‌మెంట్‌లు చేస్తాం.

**యువకుడు:** విజయనగరంలో చదువుకున్న యువత ఎక్కువగా ఉన్నారు. కానిస్టేబుళ్ల నియామకం విషయంలో విజయనగరానికి తక్కువ పోస్టులు ఉంటున్నాయి. వీటిని పెంచాలి.

**నారా లోకేష్:** మంచి సలహా ఇచ్చారు. ఇది నేను టేకప్ చేస్తా.

**జర్నలిస్ట్ గోపి:** నోటిఫికేషన్లు, ఉద్యోగాల గురించి యువత ఎక్కువగా అడుగుతున్నారు. విద్యాశాఖ మంత్రి ఇక్కడనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇక్కడ ఇంటర్ ఉత్తర్ణీత తక్కువగా ఉంది. ఇక యువతకు ఉద్యోగాలు ఎలా వస్తాయి?

**నారా లోకేష్:** విద్యాశాఖ మంత్రిని చూస్తే బాధేస్తోంది. మేం వచ్చిన తర్వాత కేజీ నుంచి పీజీ వరకు కరిక్యులమ్ రీవ్యాంప్ చేస్తాం. స్కూల్, పీజీ ఫీజు రీయింబర్స్‌మెంట్, విదేశీ విద్య,బెస్ట్ అవైలబుల్ పథకాలను పునరుద్ధరిస్తాం.

**జర్నలిస్ట్ గోపి:** రాష్ట్రపతిగా గిరిజన మహిళ ఉన్నారు. మీ ప్రభుత్వం వస్తే గిరిజనులకు ఎలాంటి ప్రాధాన్యత ఇస్తారు?

**నారా లోకేష్:** గతంలో గిరిజనుల కోసం ప్రత్యేకంగా సంక్షేమ కార్యక్రమాలు అమలుచేశాం. అందుకు ఐటీడీ ఏ ఒక ఉదాహరణ. ఆరోగ్యం, రోడ్లు, తాగునీరు అందిం చేందుకు కృషిచేశాం. ఇంకా సమస్యలు ఉన్నాయి. నిలిపివేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తిరిగి ప్రారంభిస్తాం. రాజకీయంగా గిరిజనులను ప్రోత్సహించింది తెలుగుదేశం. 2019లో గిరిజన ప్రాంతాల్లో టీడీపీ అభ్యర్థులు విజయం సాధించలేదు. ప్రజలపై కూడా బాధ్యత ఉంది. కూటమి బలపర్చిన గిరిజన అభ్యర్థులను గెలిపిస్తే రాజకీయంగా మెరుగైన అవకాశాలువస్తాయి. మంత్రివర్గంలో కూడా కీలక బాధ్యతలు వహిస్తారు.

**యువతి:** ఎండ తీవ్రత వల్ల నీటి సమస్య ఎక్కువగా ఉంది. ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తామని జగన్‌రెడ్డి హామీ ఇచ్చి మాటతప్పారు. మీరు వచ్చిన తర్వాత నీటి సమస్యను పరిష్కరించాలి.

**నారాలోకేష్:** ఆగిపోయిన పోలవరం పనులుప్రారంభిస్తాం. గ్రావిటీ ద్వారా ఉత్తరాంధ్రకు నీరు అందిస్తాం.ఉత్తరాంధ్రకు సుజల స్రవంతి ప్రాజెక్టు కీలక మైంది. దానిని పూర్తిచేస్తాం. ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం.

**జర్నలిస్ట్ గోపి:** నదుల అనుసంధానం చేస్తే ఉత్తరాంధ్రకు తాగునీటి కొరత ఉండదు. నదుల అనుసంధానానికి భరోసా ఇస్తారా?

**నారా లోకేష్:** ప్రధాని చాలా స్పష్టంగా పోలవరం గురించి మాట్లాడారు. ఏపీకి జీవనాడి పోలవరం. ఆ ప్రాజెక్టును పూర్తిచేస్తాం. పోలవరం జలాలు రాయల సీమ, ఉత్తరాంధ్రకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. చిన్న చిన్న గ్యాప్స్ ఉంటే నదులు అనుసంధానం చేసి ప్రతి ఎకరాను సాగులోకి తీసుకువస్తాం. ప్రతి గడపకు సురక్షితమైన తాగునీరు అందిస్తాం. ఆ లక్ష్యంతో మన ప్రభుత్వం పనిచేస్తుంది.

**యువతి:** ఇక్కడున్న విద్యార్థులందరూ మధ్యతరగతి నుంచి వచ్చిన వారే. జగన్‌రెడ్డి ఫీజు రీయింబర్స్ మెంట్ సరిగా అందిండం లేదు. మీరు వచ్చిన తర్వాత ఇబ్బందులు తొలగించాలి. విద్యార్థులు పార్ట్ టైం జాబ్ చేసుకుంటూ చదువుకుంటున్నారు.

**నారా లోకేష్:** గతంలో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానాన్ని అమలుచేస్తాం. ఇప్పుడు హాల్ టికెట్, మార్కుల లిస్ట్ కావాలంటే డబ్బులు కట్టాల్సిన పరిస్థితి. విద్యకు ఎంత ఖర్చైనా పర్వాలేదు.. పిల్లలను చదివించే బాధ్యత తీసుకుంటాం. పార్ట్ టైం ఉద్యోగం మంచి ఆలోచన. నేను అమెరికాలో ఉన్నప్పుడు కంపెనీలో చేరి మూడు నెలలు పనిచేసేవాడిని. నాలుగు వేరేవేరు కంపెనీల్లో పనిచేశా. దానివల్ల నాకు క్రమశిక్షణ వచ్చింది. పార్ట్ టైం జాబ్ చేయడంలో తప్పులేదు.

**రాజశేఖర్:** మన ప్రభుత్వం వచ్చాక యూనివర్సిటీలను ఏవిధంగా అభివృద్ధిచేస్తారు? జగన్‌రెడ్డి హయాంలో ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో రెండు యూనివర్సిటీలు మాత్రమే ఉన్నాయి. మరోవైపు 25 ఎంపీ సీట్లు వస్తే ప్రత్యేక హోదా తీసుకువస్తామని చెప్పి మాట తప్పారు. మీరేం చేస్తారు?

**నారా లోకేష్:** ఈ రోజు యూనివర్సిటీలు రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారాయి. దీంతో ర్యాంకింగ్‌లో మనయూనివర్సిటీలు పడిపోయాయి. యూని వర్సిటీ గ్రాంట్లు పక్కదారి పట్టించారు. మన ప్రభుత్వంలో యూనివర్సిటీల నుంచి రాజకీయాలను దూరం చేస్తాం. మెరుగైన విద్య అందిస్తాం. మూడేళ్లలో మన యూనివర్సిటీలు టాప్-20లో వచ్చే విధంగా చర్యలుతీసుకుంటాం. ఆగిపోయి న అమరావతి పనులు పూర్తిచేయాలి. పోలవరం పూర్తి చేయాలి. వెనుకబడిన జిల్లాలకు నిధులు తీసుకురావాలి. పెట్టు బడులు ఏపీకి రావాలంటే కేంద్ర సహకారం చాలా అవసరం. గ్రామాల అభివృద్ధికి ఉపాధి హామీ నిధులు కావాలి. ఇళ్లు కట్టాలంటే కేంద్ర సహకారం అవసరం. బీజేపీతో టీడీపీ-జనసేన పొత్తు పెట్టుకుంది అందుకోసమే. యువతకు పెద్దఎత్తున ఉద్యోగా లు కల్పించే బాధ్యత మేం తీసుకుంటాం.

**యువకుడు:** ఏయూలో పీజీ చేశాను. యంగ్ ఎంటర్ ప్రెన్యూర్స్‌కు గత టీడీపీ ప్రభుత్వం రుణ ప్రోత్సాహ కం 35శాతం ఇచ్చారు. జగన్‌రెడ్డి 45 శాతం ఇస్తామని చెప్పి మోసం చేశారు. మన ప్రభుత్వంలో ఏం చర్యలు తీసుకుంటారు?

**నారా లోకేష్:** మన ప్రభుత్వం వచ్చినవెంటనే దామా షా ప్రకారం ఉపకులాల వారీగా నిధులు కేటాయించి కార్పొరేషన్లను బలోపేతం చేస్తాం. ప్రజలను పేదరికం నుంచి బయటకు తీసుకువస్తాం. గతంలో కార్పొరేషన్ల ద్వారా అనేక కార్యక్రమాలు చేపట్టాం. 2 లక్షల మందికి సబ్సిడీలు ఇచ్చి పేదరికం నుంచి బయటకు తీసుకు వచ్చాం. ఆ విధానం తిరిగి తీసుకువస్తాం.

**యువకుడు:** నేను డిగ్రీ చదువుకుని ఉద్యోగాలు లేక ఆటో నడుపుకుంటున్నాను.ఆటోలో ఎక్కువమందిని ఎక్కించుకునే వెసులుబాటు కల్పించాలి.

**నారా లోకేష్:** పోలీసులకు జగన్‌రెడ్డి టార్గెట్ పెట్టి ఇష్టానుసారంగా చలాన్లు రాయి స్తున్నారు. వేధింపుల నుంచి విముక్తి కలిగిస్తాం. గ్రీన్ ట్యాక్స్, ఆ ట్యాక్స్ అని వేస్తున్నా రు. ఆటో కార్మికులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేస్తాం.ఆటో డ్రైవర్లను ఆటో యజ మానులను చేస్తాం.

**యువకుడు:** మాది సాధారణ రైతు కుటుంబం. విజయనగరంలో అద్దెకుండి చదువుకుంటున్నాను. జగన్‌రెడ్డి ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు.మన ప్రభుత్వం వచ్చాక 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామంటున్నారు. అప్పటివరకు నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. మన ప్రభుత్వంలో జూన్ నెల నుంచే నిరుద్యోగ భృతి ఇవ్వాలి.

**నారా లోకేష్:** మన ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే నిరుద్యోగ భృతి అమలుచేస్తాం. యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తాం. ఏపీని జాబ్ కేపిటల్ ఆఫ్ ఇండియాగా తీర్చిదిద్దుతాం.





# ముస్లింల సర్వతోముఖాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

- మద్దతు ప్రకటించిన తన్జీమ్ ఈ ముఫ్తియాన్ సంస్థ
- టీడీపీ అధినేతను కలిసిన సంస్థ నాయకులు
- టీడీపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ముస్లింలకు పిలుపు





హైదరాబాద్: ముస్లిం సర్వతోముఖాభివృద్ధి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడితోనే సాధ్యమని తన్జీమ్ ఈ ముఫ్తియాన్ (ముఫ్తీల జాతీయ సంస్థ) నాయకులు స్పష్టం చేశారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రపంచ ప్రఖ్యాత దియోబంద్ నగరం కేంద్రంగా పని చేస్తున్న తన్జీమ్ ఈ ముఫ్తియాన్ ప్రధాన కార్యదర్శి షేక్‌ఉల్ హదీస్ అల్లమా ముఫ్తీ జియా ఉల్లా ఖాన్ ఖాసిమి, కోశాధికారి అల్లమా ముఫ్తీ ఘుఫ్రాన్, ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షుడు ముఫ్తీ ఇస్మాయిల్ ఖాసిమి, తదితరులు మంగళవారం హైదరాబాద్‌లోని నివాసంలో చంద్రబాబుతో సమావేశమై మద్దతు ప్రకటించారు. ఈసందర్భంగా సంస్థ ప్రధాన కార్యదర్శి ఖాసిమి మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో యావత్ ముస్లిం సమాజం సంక్షేమానికి, అభివృద్ధికి బాటలు వేస్తుందని తెలిపారు. గతంలో 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి రాష్ట్ర అభివృద్ధి, ముస్లిం సమాజ సర్వతోముఖాభివృద్ధికి చంద్రబాబు చేసిన కృషిని మర్చిపోలేమన్నారు. రాష్ట్రంలో ఈనెల 13వ తేదీన జరగబోయే ఎన్నికలు మన భవిష్యత్‌ను, రాష్ట్ర ప్రజల భవిష్యత్‌ను, భావితరాల భవిష్యత్‌ను నిర్దేశిస్తాయి. ముస్లిం యువతకు ఉపాధి లభించాలన్నా, వారు సామాజికంగా,ఆర్థికంగా,రాజకీయంగా అభివృద్ధి చెందాలన్నా, ముస్లింలతో కూడిన 5 కోట్ల ఆంధ్రుల రాజధాని అమరావతి పూర్తి కావాలన్నా చంద్రబాబు నాయుడుకి, తెలుగుదేశంపార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఈ కీలక ఎన్నికల్లో అండగా నిలవాలి. చంద్రబాబుని ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా మైనారిటీలు కృషి చేయాలి.అమరావతి రాజధానిగా కొనసాగటం ముస్లిం సమాజానికి ఎంతో మేలు చేస్తుంది. అమరావతి ప్రాంతంలో గుంటూరు తూర్పు, విజయవాడ పశ్చిమ నియోజకవర్గాలతో పాటు ఇతర ప్రాంతాల్లో దాదాపు 9లక్షల ముస్లింల జనాభా, 750కి పైగా మసీదులు, పలు ఆటోనగర్లు ఉన్నాయి.ఆటో నగర్లలో అత్యధికంగా ఉపాధి అవకాశాలు ఉండేవి ముస్లిం సమాజానికే అన్న సంగతి మనం మర్చి పోకూడదని ఖాసిమి అన్నారు.

సంస్థ కోశాధికారి అల్లమా ముఫ్తీ ఘుఫ్రాన్ మాట్లాడుతూ జగన్ పాలనలో ముస్లింలపై ఒక వైపు కిరాతక దాడులు,మరోవైపు బలవంతపు మతమార్పిడిలు జరగటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## అల్లూరి స్ఫూర్తిగా అణిచివేతను ఎదిరిద్దాం

*- మన్యం వీరుడికి చంద్రబాబు నివాళి*

అమరావతి: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయనకు టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నివాళులర్పించారు. అమాయకులైన గిరిజనులపై బ్రిటీష్ పాలకుల క్రూరత్వాన్ని ఎదిరించి ప్రాణత్యాగం చేసిన తెలుగువీరుడు అల్లూరి సీతారామరాజు అన్నారు. వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి నివాళులు అర్పిస్తున్నానన్నారు. విప్లవ జ్యోతి అల్లూరి స్ఫూర్తిగా సామాన్యు లపై జరిగే ప్రతి అణచివేతను ఎదిరించాల్సిన అవసరం ఉందన్నారు. ఇన్నాళ్ళూ మనం చేసిన అటువంటి పోరాటాలు ఇప్పుడు ఎన్నికల రూపం దాల్చాయి. ఈ పోరులో ప్రజలను గెలిపిద్దాం. రాష్ట్రాన్ని నిలబెడదామని చంద్రబాబు పిలుపు ఇచ్చారు.




## చంద్రబాబు బెయిల్ రద్దు పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ వాయిదా

*- 10 వారాల తర్వాత చేపడతామన్న ధర్మాసనం*

న్యూఢిల్లీ: స్కిల్ డెవలప్‌మెంటు కేసులో చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలన్న పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ వాయిదా పడింది. ఈ పిటిషన్‌ను వేసవి సెలవుల తర్వాత విచారిస్తామని జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ పంకజ్ మిట్టల్ ధర్మాసనం స్పష్టం చేసింది. తదుపరి విచారణ 10 వారాల తర్వాత ఉంటుందని న్యాయమూర్తులు వెల్లడించారు. సెలవుల తర్వాత కూడా వెంటనే విచారణ చేపట్టాల్సిన అవసరమేమీ లేదని ద్విసభ్య ధర్మాసనం అభిప్రాయపడింది. స్కిల్ కేసులో ఆరోపణల నేపథ్యంలో ఏపీ సీఐడీ అధికారులు గతేడాది టీడీపీ అధినేత చంద్రబాబును అరెస్ట్ చేయ దం తెలిసిందే. ఈ కేసులో ఏపీ హైకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. అయితే, ఏపీ హైకోర్టు నిర్ణయాన్ని ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలని అత్యున్నత న్యాయస్థానాన్ని కోరింది.

## పోలవరం ఎన్నికల సమన్వయకర్తగా ముళ్లపూడి బాపిరాజు

అమరావతి: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పోలవరం నియోజకవర్గ టీడీపీ ఎన్నికల సమన్వయకర్తగా గోపాలపురం నియోజకవర్గానికి చెందిన ముళ్లపూడి బాపిరాజును నియమించారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## టీడీపీ అభ్యర్థి సతీమణిపై వైసీపీ మూకల రాళ్లదాడి

*- బనగానపల్లిలో ఉద్రిక్తత*

బనగానపల్లి: నంద్యాల జిల్లా బనగానపల్లిలో వైసీపీ కార్యకర్తలు రెచ్చిపోయారు. టీడీపీ అభ్యర్థి బీసీ జనార్ధనరెడ్డి సతీమణి ఇందిరమ్మపై రాళ్లదాడికి దిగారు. ఈ దాడిలో పలువురికి గాయాలయ్యాయి. పట్టణంలోని సంతమార్కెట్‌లో మంగళవారం తొలుత వైసీపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. వారు వెళ్లిపోయిన తరువాత టీడీపీ కార్యకర్తలతో ఇందిరమ్మ ప్రచారానికి వచ్చారు. ఆమె ప్రచారం చేస్తుండగా అక్కడ ఉన్న కొందరు వైసీపీ కార్యకర్తలు కవ్వింపు చర్యలకు దిగటంతో మాటామాటా పెరిగింది. తీవ్రస్థాయిలో వాగ్వాదం జరుగుతుండగా, విషయం తెలిసిన వైసీపీ అభ్యర్థి కాటసాని రామిరెడ్డి కుమారుడు ఓబుల్‌రెడ్డి వాహనాలతో మార్కెట్‌కు వెళ్లారు. ఆయనను చూసి వైసీపీ కార్యకర్తలు రెచ్చిపోయారు. ప్రచారానికి వచ్చిన ఇందిరమ్మ, టీడీపీ కార్యాకర్తలపై కర్రలు, రాళ్లతో దాడికి దిగారు. ఈ దాడిలో పలువురు టీడీపీ కార్యకర్తలకు గాయాలయ్యాయి. పోలీసులు జోక్యం చేసుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు.

## ఓటమి భయంతో రాక్షసుల్లా మారుతున్నారు

*- బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణిపై దాడిని ఖండించిన చంద్రబాబు*

అమరావతి: నంద్యాల జిల్లా బనగానపల్లెలో టీడీపీ అభ్యర్థి బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి ఇందిరమ్మపై వైసీపీ మూకలు దాడి చేయటంపై టీడీపీ అధినేత చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో ఉన్న ఇందిరమ్మపై వైసీపీ నేత కాటసాని రామిరెడ్డి కొడుకు ఓబుల్ రెడ్డి దాడికి పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

తల్లి వయసున్న మహిళలపై రాళ్లు, కర్రలతో దాడి చేసిన ఈ సంస్కార హీనులను, రౌడీలను మళ్లీ గెలిపించాలా అని ధ్వజమెత్తారు. ఓటమి భయంతో వైసీపీ సైకోలు రాక్షసుల్లా తయారవుతున్నారని మండి పడ్డారు. ఇంకెన్నాళ్లు...మరో వారం రోజుల్లో జగన్‌రెడ్డి అరాచకాలకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని చంద్రబాబు సోషల్ మీడియాలో స్పందించారు.

### 13తో అరాచకాలకు ముగింపు: లోకేష్

ఇందిరమ్మపై దాడి ఘటనను టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తీవ్రంగా ఖండించారు. బనగానపల్లె కూరగాయల మార్కెట్ సమీపంలో ఇందిరమ్మ ప్రచారం చేస్తుండగా... కాటసాని రామిరెడ్డి కుమారుడు ఓబుల్ రెడ్డి తన అనుచరులతో దాడి చేయించడం దుర్మార్గమన్నారు. ఐదేళ్లుగా జనాలను కాటు వేసిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కుటుంబం ఇప్పుడు ఓటమి భయంతో మహిళలపై కూడా దాడులకు పాల్పడడం చాలా దారుణం అన్నారు. వైసీపీ సర్కారుకు, అరాచకాలకు మే 13న ఎక్స్‌పైరీ డేట్‌ఫిక్స్ అయింది కాటసానీ అంటూ ట్వీట్ చేశారు. ఈ మేరకు దాడి వీడియోను కూడా లోకేష్ సోషల్ మీడియాలో పంచుకున్నారు.

## ఎన్డీఏకి నవతరం పార్టీ బేషరతు మద్దతు

అమరావతి: రాష్ట్రంలో సాగుతున్న రాక్షస పాలన అంతానికి ఎన్డీఏ కూటమికి నవతరం పార్టీ బేషరతుగా మద్దతు తెలిపిందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య తెలిపారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆదేశాలతో ఆ పార్టీ మద్దతును కూటమి స్వాగతించిందన్నారు. రాష్ట్రంలోని ప్రజా కంఠక, ప్రజా వ్యతిరేక, రాజ్యాంగ వ్యతిరేక పాలనను తరిమి కొట్టడానికి అన్ని పార్టీలు ఎన్డీఏకు మద్దతు తెలుపుతున్నాయన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయానికి మంగళవారం విచ్చేసిన నవతరం పార్టీ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం.. ఎన్డీఏ కూటమికి పూర్తి మద్దతు ప్రకటించారు. అనంతరం వర్ల రామయ్యతో కలిసి విలేకరులతో మాట్లాడారు.



రాష్ట్రంలో ఐదేళ్లుగా సాగుతున్న అరాచక పాలనకు ముగింపు పలికేందుకే ఎన్డీఏ కూటమికి బేషరతుగా మద్దతు ప్రకటించామని సుబ్రహ్మణ్యం తెలిపారు. ఎన్డీఏ కూటమి పార్టీల అభ్యర్థులు పోటీ చేస్తున్న చోట నవతరం పార్టీ అభ్యర్థులు పోటీ నుండి తప్పుకున్నారన్నారు.

# చివరిశ్వాస వరకు కుప్పం ప్రజలకు రుణపడి ఉంటాం

- రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు చంద్రబాబు శ్రమిస్తున్నారు
- దోచుకోవడం, ప్రజలను హింసించడం జగన్ నైజం
- జగన్ మరోసారి సీఎం అయితే రాష్ట్రం వల్లకాడే
- రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం అవసరం
- ఓటు అనే ఆయుధంతో రాష్ట్ర తలరాతను మార్చాలి
- రాక్షస పాలనకు 13న ఓటుతో సమాధి కట్టాలి
- కుప్పం నియోజకవర్గ ప్రచారంలో భువనేశ్వరి పిలుపు



కుప్పం: కుప్పం నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టమొచ్చినా ఆదుకునేందుకు చంద్రబాబు కుటుంబం అన్ని వేళలా సిద్ధంగా ఉంటుందని నారా భువనేశ్వరి అన్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసిన కుప్పం ప్రజలకు తమ కుటుంబమంతా జీవితాంతం రుణపడి ఉంటుందన్నారు. కుప్పం నియోజకవర్గంలోని శాంతి పురం మండలం అనికెర, రేగడిదిన్నెపల్లె గ్రామాల్లో చంద్రబాబు తరఫున మంగళవారం భువనేశ్వరి ప్రచా రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ తమకు కుప్పం ప్రజల నుండి ఏమీ అవసరం లేదన్నారు. చంద్రబాబుకు కూడా ఏమీ అవసరం లేదు. కానీ వైసీపీ పాలనతో రాష్ట్ర భవిష్యత్తు, రాష్ట్ర ప్రజల జీవితాలు ప్రమాదంలో పడ్డాయి. జగన్మోహన్ రెడ్డి, ఆయన పార్టీ నాయకులు రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచు కుంటున్నారు. గంజాయి, డ్రగ్స్, కల్తీ మద్యం, ఇసుక, మట్టి, గ్రావెల్, ఇలా ఏది దొరికితే దాన్ని దోచుకుని వైసీపీ నేతలు తమ జేబులు నింపుకుంటున్నారు. వైసీపీ దుర్మార్గాలను ప్రశ్నిస్తున్న టీడీపీ నాయకులు, కార్య కర్తలపై గత ఐదేళ్లుగా కక్షసాధింపు చర్యలు, దాడులు, హత్యలతో పేట్రేగిపోతున్నారు. టీడీపీ కార్యకర్తలు ఐదే ళ్లుగా నరకం అనుభవిస్తున్నారు. రాష్ట్ర ప్రజలు ధరల భారంతో ఆర్థిక సమస్యలతో నలిగిపోతున్నారు. కానీ నోరెత్తి ప్రశ్నించే పరిస్థితి లేకుండా ప్రజలకు వాక్స్వా తంత్ర్యాన్ని కూడా లేకుండా వైసీపీ నాయకులు చేశారు. ఇలాంటి క్లిష్టమైన పరిస్థితుల్లో ప్రజల పక్షాన చంద్ర బాబు,లోకేష్ నిలబడి పోరాడినందుకు వైసీపీ ప్రభుత్వం వారిని పెట్టని ఇబ్బంది లేదు. అయినప్పటికీ రాష్ట్రం కోసం, రాష్ట్ర ప్రజల కోసం మా కుటుంబం పోరాడు తోంది. రాష్ట్ర ప్రజలు కూడా తమను ఎవరు కాపాడ తారు? ఎవరు దాడులు చేస్తారు? అనేఅంశాలను పున రాలోచించుకోవాలని భువనేశ్వరి హితవు పలికారు.

## తొక్కుకుంటూ వెళ్లాలి

రాష్ట్రాన్ని దోచుకోవడానికి అలవాటు పడిన జగన్మోహన్‌రెడ్డి కన్ను ఇప్పుడు రాష్ట్ర ప్రజల భూము లపై పడింది. అందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అనే భూదోపిడీ చట్టాన్ని తీసుకొచ్చాడు. దీన్ని అమలు చేసి మనకు తెలియకుండానే మన భూములను తాకట్టు పెట్టి వాళ్ల జేబులు నింపుకోవాలని చూస్తున్నాడు. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రజలు మేల్కొని తమకు అన్యాయం చేస్తున్న దుర్మార్గపు ప్రభుత్వాన్ని గద్దె దించేం దుకు సంసిద్ధం కావాలి. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకుని రాక్షస ప్రభుత్వాన్ని గద్దె దించి, ప్రజల ప్రభుత్వానికి స్వాగతం పలకాలని కోరుతున్నాను. రానున్న 6రోజులు చాలా కీలకమైనవి. వైసీపీ ప్రలోభాలకు గురికాకుండా మీ భవిష్యత్తును ఓటుతో కాపాడుకోవాలి. వైసీపీ ప్రభుత్వాన్ని మే 13న జరిగే ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడించి బంగాళాఖాతం లో కలిపేయాలి. రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని చంద్రబాబు మేనిఫెస్టోను ప్రకటిం చారు. అదేవిధంగా మహిళల సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని సూపర్ సిక్స్, మహాశక్తి పథకాలను ప్రకటించారు. చంద్రబాబు ప్రకటించిన ప్రతి పథకాన్ని అమలు చేసి ప్రజల పక్షాన నిలబడతారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చి యువతను ఆదు కుంటారు. రాష్ట్రాభివృద్ధిని పరుగులు పెట్టించడా నికి 75ఏళ్ల వయసులో కూడా చంద్రబాబు అహర్నిశలు కష్టపడుతున్నారు. రాష్ట్ర ప్రజలు తమ కోసం కష్టపడు తున్నది ఎవరు? ఇంట్లో కూర్చుని ప్రజలను దోచుకుం టున్నది ఎవరు..అనే విషయాలను గమనించాలి. టీడీపీ కార్యకర్తలు తమ స్పీడును మరింత పెంచాలి...సైకిల్ స్పీడును పెంచాలి... అడ్డొచ్చే దుర్మార్గులను తొక్కుకుం టూ ముందుకు వెళ్లాలి... ఎక్కడావెనక్కి తిరిగి చూడ కూడదు. ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించేవరకు ఏ ఒక్కరూ విశ్రమించకూడదని భువనేశ్వరి పిలుపు ఇచ్చారు.





# పులివెందుల్లో ప్రజా వ్యతిరేకత

- భారతీరెడ్డికి చుక్కలు చూపిస్తున్న స్థానికులు
- స్వంత పార్టీ నేతల నుండే నిలదీతలు
- మీకు ఓట్లు వేసేది లేదని తెగేసి చెప్తున్న మహిళలు
- స్థానిక పార్టీ నేతలపై భారతీరెడ్డి ఆగ్రహం

అమరావతి, చైతన్యరథం: పులివెందుల వైఎస్ కుటుంబానికి కంచుకోట. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నుండి ఇప్పటివరకు వరుసగా వైఎస్ కుటుంబీకులే గెలుస్తూ వచ్చారు. ఇక్కడ ఇప్పటి వరకు వైఎస్ కుటుంబానికి ప్రజా వ్యతిరేతకత అనేది కనిపించలేదు. కానీ ఈ ఎన్నికల్లో మార్పు కనిపిస్తోంది. తన భర్త జగన్‌రెడ్డి తరఫున ఎన్నికల ప్రచారానికి వెళ్లిన వైఎస్ భారతీరెడ్డికి స్థానిక ప్రజలు చుక్కలు చూపిస్తున్నారు.

తాను ప్రచారం చేస్తే ప్రజలంతా బ్రహ్మరథం పడతారని భారతీ రెడ్డి ఆశించగా వాస్తవ పరిస్థితులు మాత్రం భిన్నంగా ఉన్నాయి. భారతీ రెడ్డి ప్రచారానికి వెళ్లిన ప్రతి చోట ప్రజలు, మహిళలు తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారు. సొంత పార్టీ కార్యకర్తలు, నేతలే భారతీ రెడ్డిని నిలదీస్తున్నారు. ఈసారి పులివెందుల్లో ప్రజా వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తోంది. ఇది గమనించే టీడీపీ అధినేత చంద్రబాబు కూడా ఈసారి వైనాట్ పులివెందుల అనే పిలుపు ఇచ్చారు. ఇప్పుడది ఆ నియోజకవర్గంలో చురుగ్గా పనిచేస్తోంది. జగన్‌రెడ్డి తాను అమలు చేసిన పథకాలు అర్హులందరికీ చేరాయని గొప్పగా చెపుతుండగా పులివెందులలోనే తమకు ఫించన్లు, ఇళ్లు అందలేదంటూ మహిళలు మొహం మీదే చెప్పేస్తున్నారు. వైఎస్ కుటుంబానికి పెట్టని కోట అయిన పులివెందుల్లోనే పరిస్థితి ఇలా ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా జగన్ పని పూర్తిగా అయిపోయినట్లేనని విశ్లేషకులు అంటున్నారు.

## స్వంతపార్టీ నేతల నుండే నిలదీతలు

తమ తాతల కాలం నుండి వస్తున్న భూములకు సంబంధించిన పాస్ పుస్తకాలపై జగన్ ఫోటో ఎందుకని కుమ్మరాంపల్లె మాజీ సర్పంచ్ భర్త భాస్కర్‌రెడ్డి ప్రచారంలో భాగంగా తమ వద్దకు వచ్చిన భారతీరెడ్డిని నిలదీశాడు. జగన్ ఫోటోను తీసేసి రైతుల ఫోటోలను పాస్ పుస్తకాలపై ముద్రించమని జగన్‌రెడ్డికి చెప్పాలని భారతీని కోరారు.

ప్రతి సమావేశంలోనూ నా ఎస్సీ, నా బీసీ, నా ఎస్టీ అంటారే తప్ప నా రైతు అని ఒక్కసారి కూడా ఎందుకు జగన్‌రెడ్డి అనడం లేదని భాస్కర్‌రెడ్డి ప్రశ్నించారు. అంతేకాదు రైతు భరోసా కింద రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే వాటాను కూడా పెంచాలని కోరారు. భాస్కర్‌రెడ్డి నిక్కచ్చిగా నిలదీయడంతో ఏం సమాధానం చెప్పాలో తెలియని దిక్కుతోచని స్థితిలో భారతీరెడ్డి ఉండిపోయారు.

## ఓటెయ్యబోమని తెగేసి చెప్పిన మహిళలు

పులివెందుల మండలంలోని ఎర్రబల్లెకొత్తపల్లిలో భారతీ రెడ్డి ప్రచారం చేస్తుండగా మహిళల నుండి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తమయింది. ఆమె పది కుటుంబాలను పలకరించగా దాదాపు ఆరు కుటుంబాల్లోని మహిళలు తమ సమస్యలను ఏకరువు పెట్టారు.

తనకు ఇళ్ల పట్టా ఇచ్చినట్లే ఇచ్చి వెనక్కి తీసుకున్నారని, ఇలా ఎందుకు తీసుకున్నారని ఒక మహిళా గట్టిగా ప్రశ్నించింది. మరో మహిళ మాట్లాడుతూ తమకు ఒక్క పథకం కూడా అమలు కాలేదని, తన ఇంట్లో ఐదు ఓట్లు ఉన్నాయని, కానీ జగన్‌రెడ్డికి మాత్రం ఓటేసేది లేదని ఖరాఖండిగా చెప్పేసింది. ఇతర మహిళలు తమకు నీళ్ల సమస్య ఉందని, పింఛన్ రావడం లేదని, ప్రభుత్వ పథకాలు అందడం లేదని ఫిర్యాదులు చెప్పారు.

## స్థానిక పార్టీ నేతలపై భారతీరెడ్డి ఆగ్రహం

కాగా పులివెందుల పర్యటనకు వెళ్తున్న తనకు ప్రతిరోజూ నిరసనలు ఎదురవ్వడం భారతీ రెడ్డికి చిరాకు తెప్పించింది. సీఎం స్వంత నియోజకవర్గంలో కూడా పథకాలు పూర్తిగా అందకపోవడమేంటని ఆమె స్థానిక నేతలపై మండిపడ్డారు. ప్రజల్లో ఇంత వ్యతిరేకత వచ్చిందాకా ఏం చేస్తున్నారంటూ పార్టీ నేతలను నిలదీశారు. ప్రజల్లో ఉన్న వ్యతిరేకత ఎన్నికల్లో ఎటువంటి ప్రభావాన్ని చూపుతుందనే ఆందోళన భారతీరెడ్డిలో వ్యక్తమయింది.

## పేదరికం లేని మంగళగిరి కోసం

# నారా లోకేష్‌ను గెలిపించాలి

- లోకేష్ ఐదేళ్లుగా కష్టపడుతూ నియోజకవర్గ ప్రజలకు దగ్గరయ్యారు
- ఆదర్శవంతమైన నియోజకవర్గంగా అభివృద్ధి చేయడమే లోకేష్ లక్ష్యం
- సూపర్ సిక్స్ పథకాలతో అందరికీ ప్రయోజనం
- పట్టణంలోని 10, 11 వార్డుల్లో యువనేత కుటుంబ సభ్యుల ప్రచారం
- పెద్దఎత్తున తరలివచ్చి మద్దతు తెలిపిన ప్రజలు



మంగళగిరి: మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు ఆలోచించి నారా లోకేష్‌కు ఓటే యాలని ఆయన కుటుంబ సభ్యులు పిలుపునిచ్చారు. మంగళగిరి పట్టణం 10,11 వార్డులలో మంగళవారం లోకేష్ కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారం నిర్వ హించారు. ముందుగా శ్రీలక్ష్మీనరసింహాస్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, లోకేష్ అత్యధిక మెజారిటీతో గెలవాలని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని ప్రార్థించారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతూ కూటమి మేనిఫెస్టో, సూపర్ సిక్స్ పథకాలు, బీసీ డిక్లరేషన్‌కు సంబంధించిన కర పత్రాలను పంపిణీ చేశారు. ఈ నెల 13న జరిగే పోలింగ్‌లో ఎమ్మెల్యే అభ్యర్థి నారా లోకేష్‌ను, ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్‌ను సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. లోకేష్ కుటుంబ సభ్యులకు మహిళలు, ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలికి హారతులిచ్చారు. ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి మద్దతు తెలిపారు. భారీగా తరలి వచ్చిన ప్రజలతో రెండు వార్డుల్లోనూ సందడి వాతా వరణం నెలకొంది. 10వ వార్డులోని కుండల తయారీ కేంద్రంలో కుండ తయారుచేసి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రెండు వార్డుల ప్రజలు తమ సమస్యలను వీరి దృష్టికి తీసుకురాగా నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ మనవడు గారపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ లోకేష్ ఐదేళ్లుగా కష్టపడుతూ నియోజక వర్గ ప్రజలకు దగ్గరయ్యారని పేర్కొన్నారు. మంగళ గిరిని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా అభివృద్ధి చేయడమే లోకేష్ లక్ష్యమని చెప్పారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు విద్యార్థులకు, నిరుద్యోగులకు మంచి మార్గాలు చూపిస్తారని, నియోజ కవర్గానికి పరిశ్రమలు తీసుకువస్తారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాజధాని అమరావతి అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ప్రజల కు మేలు చేయడం కోసమే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పాడ్డాయని తెలిపారు. కూటమి అధి కారం చేపట్టడం ద్వారా రాష్ట్ర భవిష్యత్తు మెరుగు పడుతుందన్నారు. కూటమిని ప్రజలు ఆదరిస్తున్నారని, ఈ ఎన్నికల్లో కూటమికి విజయం తథ్యమన్నారు. ప్రజ లు రాష్ట్ర భవిష్యత్తు, భావితరాల బాగు కోసం టీడీపీకి ఓటువేయాలని కోరారు. నారా లోకేష్ భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

### సూపర్ సిక్స్ పథకాలతో అందరికీ ప్రయోజనం

టీడీపీ కూటమి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకా లతో అందరికీ ప్రయోజనం చేకూరుతుందన్నారు. ప్రతి కుటుంబానికి ఉచితంగా మూడు సిలిండర్లు, తల్లికి వందనం పేరుతో చదువుకునే పిల్లలకు ఇంట్లో ఎంద రున్నా ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15వేలు, ప్రతి మహిళ లకు నెలకు రూ.15వందలు, నిరుద్యోగులకు ఉపాధి, నెలకు రూ.3వేల నిరుదోగభృతి, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం తదితర ప్రయోజనాలు ఉన్నట్లు చెప్పారు. చంద్రబాబు సీఎం అవగానే వీటిని అమలు చేస్తారని చెప్పారు. పింఛనుదారులకు నెలకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు, వంద శాతం అంగవైకల్యం ఉన్న వారికి రూ.10 వేలు పింఛన్ ఇవ్వనున్నట్లు తెలిపారు.

### వైసీపీ ఐదేళ్ల పాలనలో విధ్వంసమే తప్ప అభివృద్ధి లేదు

వైసీపీ ఐదేళ్ల పాలనలో విధ్వసంమే తప్ప అభివృద్ధి, సంక్షేమం జాడ లేదని మండిపడ్డారు. ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తికాలేదన్నారు. పోలవరం, చింతలపూడి ప్రాజెక్టులను గాలికి వదిలేశారని విమర్శించారు. మూడు రాజధానుల పేరుతో అమరావతిని సర్వ నాశనం చేసి ఆంధ్రప్రదేశ్‌ను రాజధాని లేని రాష్ట్రంగా చేశారని ధ్వజమెత్తారు. వైసీపీ పాలనలో రాష్ట్రం 20 ఏళ్లు వెనుకబడిందన్నారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు బాగుండాలంటే,సంతోషంగా ఉండాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఒక్కటే మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో గారపాటి లోకేశ్వరి,నందమూరి మాధవి మణి, గారపాటి శ్రీనివాస్, కంఠమనేని శ్రీనివాస్ ప్రసాద్, శారదా దుర్గాప్రసాద్, కవిత ప్రసాద్, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.











## యూట్యూబ్‌లో అందుబాటులోకి 'తెలుగోడు'

– ప్రపంచానికే గమ్యస్థానంగా ఆంధ్రరాష్ట్రాన్ని మార్చేందుకు ఒక నాయకుడి పోరాటమే ఇతివృత్తం తెలుగోడు చిత్రనిర్మాణం పూర్తయిందని, ఈ నెల ఆరో తేదీనుంచి యూట్యూబ్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులకు అందుబాటులోకి వచ్చిందని చిత్ర బృందం తెలిపింది. రీసౌండ్ ప్రొడక్షన్స్ సమర్పణలో డాక్టర్ మేడసాని వెంకటేశ్వరరావు దర్శకత్వంలో విజయ వాణి ప్రొడక్షన్స్ అధినేత చీల వేణు గోపాల్ ఈసినిమాను నిర్మించారు. ఈ చిత్రం ప్రధానంగా ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రపంచానికే గమ్యస్థానంగా మార్చాలని ప్రయత్నించిన ఒక రాజకీయ నాయకుడు కథ అని వేణుగోపాల్ తెలిపారు ఈ సినిమా మొదటి భాగంలో సమాజంలో ఉన్న అసమానతలు తొలగించడానికి ఆ నాయకుడు ఎటువంటి ప్రయత్నాలు చేశారు, ఇందుకోసం ఆయన చేసిన పోరాటమే ఆ సినిమా ఇతివృత్తం అన్నారు. సినిమా చాలా అద్భుతంగా వచ్చిందని, దీనిని ప్రేక్షకులు యూట్యూబ్ ప్లాట్ఫారం ద్వారా ఉచితంగా వీక్షించొచ్చని తెలిపారు. ఇది ఎప్పటికీ నిలిచిపోయే చిత్రం అవుతుందని మీడియాకు వివరించారు

# నీ కన్నా దోపిడీదారు ఎవరు జగన్‌రెడ్డి?

- ఈ ఐదేళ్లలో రూ.8 లక్షల కోట్ల దోపిడీ
- దోపిడీ సొమ్ముతో ఓట్లు కొనుగోలు చేసే యత్నం
- గోడౌన్లలో రూ. కోట్ల విలువ చేసే తాయిలాలు
- విశాఖ స్టీల్ ప్లాంట్‌పై పచ్చి అబద్ధాలు

అమరావతి, చైతన్యరథం: ఎన్నికల ప్రచారంలో జగన్‌రెడ్డి నోటికి అడ్డు అదుపు లేకుండా అబద్ధాలు చెపుతూ ఉన్నాడు. తాను చేసిన తప్పులన్నింటినీ ఎదుటి వాళ్లపైకి నెట్టి వారేదో ప్రజా వ్యతిరేకులన్నట్లు చిత్రీకరించడానికి తెగ ఆరాటపడిపోతున్నాడు. మంగళవారం ఇచ్ఛాపురంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో జగన్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు వద్ద ప్రజల నుండి దోచుకున్న సొమ్ము చాలా ఉందని, అదంతా ఎన్నికల్లో ప్రజల నుండి ఓట్లు కొనుగోలుకు ఉపయోగిస్తారంటూ గుడ్డ కాల్చి ముఖాన వేసే పని చేశారు. వాస్తవానికి ప్రజల సొత్తును దోచుకోవడంలో జగన్‌రెడ్డికి ఉన్న ట్రాక్ రికార్డు మరేవ్వరికీ లేదు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకునే దాదాపు లక్ష కోట్ల రూపాయలను సంపాదించాడు. సీబీఐ విచారణ జరిపి అధికారికంగా 42 వేల కోట్ల రూపాయల అవినీతి చేశాడని అధికారికంగా నిర్ధారించి ఆ తర్వాత కేసులు పెట్టారు. ఇప్పటికీ ఆ కేసులను నడుస్తున్నాయి. ఇక తానే ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని వనరులన్నింటినీ తన గుప్పిట్లో పెట్టుకొని అధికారాన్నంతా కేంద్రీకృతం చేసి, ప్రజలను పీల్చి పిప్పి చేసి అందర్నీ దోచుకోవడం ప్రారంభించాడు. ల్యాండ్, శ్యాండ్, వైన్, డ్రగ్స్, రేషన్ బియ్యం, ఇంకా ఇతర మాఫియాల ద్వారా దాదాపు 8 లక్షల కోట్ల రూపాయలను జగన్‌రెడ్డి కొల్లగొట్టాడు. ఆ లక్షల కోట్లను వెదజల్లి ప్రజలకు కొనేసి ఓట్లు వేయించుకోవాలని చూస్తున్నాడు. ఓటుకు ఐదు వేల వరకు పంచైనా గెలుస్తామని వైసీపీ నేతలు చెబుతున్నారు. ప్రజల్లో అన్ని రకాలుగా పలచనయిపోయిన జగన్‌రెడ్డి ధన బలాన్నే నమ్ముకున్నాడు. అది పోస్టల్ బ్యాలెట్ల ఓటింగ్‌లోనూ కనిపించింది. ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేందుకు వైసీపీ నేతలు ఒక్కొక్క ఉద్యోగికి ఐదు వేల రూపాయల చొప్పున ఆఫర్ చేశారు. చాలా చోట్ల ఉద్యోగులు వైసీపీ ఇస్తున్న సొమ్మును తిరస్కరించారు. ఒంగోల్లో అయితే ఒక ప్రభుత్వ ఉద్యోగి వైసీపీ ఇవ్వజూపిన డబ్బును వారి ముఖాన్నే కొట్టి ఆమె తిరిగి టీడీపీ శిబిరం వద్దకు వచ్చి వైసీపీని ఓడించాలని కోరుతూ తన వంతుగా పది వేల రూపాయలను టీడీపీకి పార్టీ ఫండ్‌గా ఇచ్చింది. ఇలా వైసీపీ డబ్బులతో ఓట్లు కొనుగోలు చేయాలని చూసినా ప్రజలు లొంగడం లేదు. మరోవైపున ఓటర్లకు పంచేందుకు కోట్ల రూపాయల విలువ చేసే తాయిళాలు వైసీపీ నేతల గోడౌన్లలో దొరికిన పరిస్థితిని కూడా రాష్ట్రమంతా చూశారు. ఈవిధంగా తానే తప్పులు చేస్తూ ఆ తప్పులను ఎదుటి వారికి ఆపాదించడం జగన్‌రెడ్డికి బాగా అలవాటుగా మారింది.

ఇక గాజువాక సభలోనూ జగన్‌రెడ్డి అన్ని అబద్ధాలనే చెప్పాడు. టీడీపీ అధికారంలోకి వస్తే స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటీకరిస్తారని అబద్ధాలు చెబుతున్నాడు. ఈ ఐదేళ్లలో స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణకు బీజాలు పడింది జగన్‌రెడ్డి పాలనలోనే కదా. స్టీల్ ప్లాంట్‌కు స్వంత గనులు కేటాయించాలని ఎన్ని సార్లు అభ్యర్థించినా జగన్‌రెడ్డి ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు. అదీకాక స్టీల్‌ప్లాంట్ కోసం నిర్మించిన గంగవరం పోర్టును ప్రయివేట్ వారికి కట్టబెట్టి బొగ్గు రవాణాను భారంగా మార్చి స్టీల్ ప్లాంట్‌కు నష్టాలు పెరగడానికి కారణమయ్యాడు. అదే టీడీపీ పాలనలో స్టీల్‌ప్లాంట్‌కు రుణాలు అధికమైన నడపడమే కష్టమైన సమయంలో అప్పటి ప్రధాని వాజ్‌పేయితో మాట్లాడి స్టీల్ ప్లాంట్‌కు ప్రత్యేక నిధులు ఇప్పించి మరలా గాడిన పడేలా చేశారు. అటువంటి టీడీపీపై జగన్‌రెడ్డి అబాంధాలు వేస్తున్నారు. ఇక భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను చాలా వేగంగా నిర్మిస్తున్నట్లు పెద్ద కలరింగ్ ఇచ్చాడు. చంద్రబాబే భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించగా జగన్‌రెడ్డి అధికారంలోకి రాగానే దాన్ని పక్కన పెట్టేశాడు. తీరా ఎన్నికలు దగ్గరకు వచ్చిన తర్వాత మళ్లీ శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించినట్లు చెప్పాడు. కానీ ఇంతవరకు పనుల్లో పెద్ద పురోగతి లేదు. ఇక రైల్వే జోన్‌కు భూమి ఇవ్వకపోవడాన్ని కూడా నిసిగ్గుగా సమర్థించుకుంటున్నాడు. తాము భూమి ఇస్తే కొర్రీలు పెట్టారని అంటున్నాడు. అయితే సరైన భూమినిచ్చి ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చేట్లు చేయాల్సిన బాధ్యత తనపైనే ఉందనే విషయాన్ని తెలివిగా ఏమార్చే ప్రయత్నం చేస్తున్నాడు జగన్‌రెడ్డి. అయితే వందల కోట్లు వెద జల్లినా, ఎన్ని అబద్దాలు చెప్పినా ఈసారి ప్రజలు మోసపోవడానికి సిద్ధంగా లేరు. ఈనెల 13వ తేదీన రాష్ట్ర ప్రజలు చారిత్రాత్మకమైన తీర్పునివ్వబోతున్నారు.



# ఓటమిని ముందుగానే అంగీకరించినట్లుగా జగన్ మాటలు: వర్ల

- ప్రధాని పర్యటన విధుల్లో ఉన్న అధికారులకు మరొక రోజు పోస్టల్‌బ్యాలెట్ ఓటు వేసే అవకాశం కల్పించాలి
- వైసీపీకి తొత్తుల్లా పనిచేస్తున్న పలువురు సీఐలు, ఎస్సైలను వెంటనే బదిలీ చేయాలి
- టీడీపీ మహిళా నేతల మార్ఫింగ్ ఫొటోలు సోషల్ మీడియాలో పెట్టినవారిపై చర్యలేవీ
- సీఈఓకు వర్ల రామయ్య, టీడీపీ నేతల ఫిర్యాదు



అమరావతి (చైతన్యరథం): అధికార పార్టీకి కొమ్ముకాస్తున్న పల్నాడు ప్రాంతంలోని పలువురు పోలీసు అధికారుల పైన, వేమూరు నియోజకవర్గంలో టీడీపీని గెలవనీయబోమని బహిరంగంగానే చెబుతున్న పోలీసు అధికారులపైన చర్యలు తీసుకోవాలని, మరికొన్ని అంశాలపైనా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) ముఖేష్ కుమార్ మీనాకు టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, ఇతర టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. అనంతరం వర్ల రామయ్య మాట్లాడుతూ....బుధవారం ప్రధాన మంత్రి పర్యటన విధుల్లో ఉండే అధికారులకు మరొక రోజు పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసే అవకాశం కల్పించాలి సీఈవోను కోరామన్నారు. వారికి ఈ నెల 9 తేదీన ఓటు వేసేందుకు అవకాశం కల్పిస్తామని సీఈఓ చెప్పారన్నారు. అదే విధంగా రాష్ట్రానికి చెందిన దాదాపు 1000 మంది సాయుధ దళాల పోలీసు అధికారులు మహారాష్ట్రలో ఎన్నికల విధుల్లో ఉన్నారు. అక్కడ మెదటి విడత పోలింగ్ మంగళవారం ముగిసింది. రెండో విడత పోలింగ్ ఈ నెల 20న జరుగుతుంది. అప్పటి వరకు వారిని అక్కడే ఉంచకుండా రాష్ట్రంలో ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో వారు ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా రాష్ట్రానికి పంపేలా చర్యలు తీసుకోవాలని, ఒక్కరు కూడా ఓటు హక్కు కోల్పోకూడదని చెప్పాం. దీనిపై ఇప్పటికే రెండు సార్లు లేఖలు అందించాం. అవసరమైతే ఈ అంశంపై కోర్టును ఆశ్రయిస్తామని సీఈవోకు తెలిపాం. బుధవారం సాయంత్రం లోపు తమ నిర్ణయం వెల్లడిస్తామని సీఈఓ చెప్పారని వర్ల తెలిపారు.

వేమూరు నియోజవర్గంలో గతంలో టీడీపీ యువనేత బాలకోటిరెడ్డిపై అక్రమ కేసులు పెట్టి పోలీసు కస్టడీలో వేధించిన వేమూరు సీఐ, నలుగురు ఎస్సైలపై కోర్టు ఆదేశాలతో కేసు నమోదైంది, ఆ కేసు దర్యాప్తులో ఉంది. అయితే ఆ నియోజకవర్గంలో టీడీపీ ఎలా గెలుస్తుందో చూస్తామంటూ ఆ పోలీసు అధికారులు సవాల్ చేస్తున్నారు. వారిని అక్కడ నుంచి వెంటనే బదిలీ చేయాలని కోరాం. దీనిపై సీఈవో సానుకూలంగా స్పందించారు. మరో వైపు పల్నాడులో గురజాల డీఎస్పీ, మాచర్ల సీఐ, కారంపూడి ఎస్సై, సీఐ వీళ్లు అసమర్థ అధికారులు. పై అధికారుల మాటలు సైతం లెక్క చేయకుండా స్థానిక ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి బానిసల్లా పనిచేస్తున్నారు. వీరిని బదిలీ చేయాలని కోరామని వర్ల చెప్పారు.

సజ్జల భార్గవ్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ మహిళా నేతల ఫొటోలు మార్ఫింగ్ చేసి వైసీపీ కార్యకర్తలు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. దీని వెనుక సీఎం జగన్మోహన్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామ కృష్ణారెడ్డి, సినీ దర్శకుడు రాంగోపాల్ వర్మ కుట్ర ఉంది. వీళ్లపై కేసు నమో దు చేసి చర్యలు తీసుకోవాలని కోరాం. వైసీపీ సోషల్ మీడియా బాధ్యుడు సజ్జల భార్గవ్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని వర్ల డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో ఎన్నికలు సజావుగా సాగుతాయో లేదో అంటూ జగన్ పలికిన మాటలు వైసీపీ ఓటమిని అంగీకరిస్తున్నట్లుగా ఉన్నాయి. జగన్ బీద పలుకులు చూసి వైసీపీ ఓడినట్టేనని ఆ పార్టీ నేతలకు అర్థమయింది. జగన్ ఎన్నికలకు ముందే తన ఓటమిని అంగీకరించాడు. జగన్‌కి చేతనైతే ప్రజాక్షేత్రంలో పోరాడాలి తప్ప దొడ్డిదారిన, దొంగమార్గాలలో అధికారం కోసం ప్రయత్నించొద్దని వర్ల రామయ్య హితవు పలికారు. ఈసీని కలిసిన వారిలో టీడీపీ నేతలు సయ్యద్‌రఫీ, మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, బుచ్చిరాం ప్రసాద్, బందారు వంశీ, కోడూరి అఖిల్, తదితరులున్నారు.

# జగన్ అసమర్థ పాలనలో అధోగతి పాలైన రాష్ట్రం

- రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం
- మీ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ఎన్డీఏ కూటమిని గెలిపించండి
- ప్రచారంలో సినీ నటుడు నారా రోహిత్ పిలుపు



బాపట్ల, నెల్లూరు: వైసీపీ 5 ఏళ్ల పాలనలో రాష్ట్రం అన్ని విధాల నాశనమైందని సినీ నటుడు నారా రోహిత్ అన్నారు. మంగళవారం నాడు బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గం చెరుకుపల్లి మండలం బలుసుల పాలెం, మెట్టగౌడ పాలెం, నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం జలదంకిలో ఎన్డీఏ కూటమికి మద్దతుగా నారా రోహిత్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జగన్ అసమర్థ పాలనతో రాష్ట్రం చీకట్లోకి వెళ్లిపోయిందన్నారు. 2019లో మనం తప్పు చేసి ఒక రాక్షసుడిని సీఎంగా ఎన్ను కున్నాం. ఆ రాక్షసుడి నుంచి రాష్ట్రాన్ని కాపాడుకు నేందుకు తెలుగుదేశం-జనసేన-బీజేపీ మూడు పార్టీలు ముందుకొచ్చాయి. నాడు రావణాసురుడిని చంపడానికి లక్ష్మణుడు, హనుమంతుడు, వానర సైన్యం కలిసినట్లు నేడు వైసీపీ రాక్షస పాలనను అంతం చేయడానికి మూడు పార్టీలు కలిశాయి. ఈ నెల 13వ తేదీన ఓటు ద్వారా ఆ రాక్షసుడిని అంతమొందిద్దాం. మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. పోలింగ్ రోజు ప్రతి ఒక్కరూ మీ ఓటు హక్కుని వినియోగించుకోవాలి. సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకోవాలి. రేపల్లె ప్రజల కష్ట, నష్టాల్లో తోడుండే నాయకుడు అనగాని సత్యప్రసాద్‌ని మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించాలని రోహిత్ పిలుపు ఇచ్చారు.

వైసీపీ 5 ఏళ్ల పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి లేదు, సంక్షేమం లేదు, అన్ని రంగాలు నాశనమ య్యాయి. అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గాడి తప్పిన రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టగల ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు. నాడు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా సైబరాబాద్ నిర్మించి లక్షలాదిమందికి ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించారు. విభజనతో నష్టపోయిన నవ్యాంధ్రప్రదేశ్‌కు సైతం తన అనుభవం, సమర్థతతో పరిశ్రమలు, పెట్టుబడులు తెచ్చి 5.13 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించారు. రాజధాని అమరావతి, పోలవరం రాష్ట్రానికి రెండుకళ్లుగా భావించి నిర్మాణం చేపట్టారు. లోటు బడ్జెట్‌లో సైతం అనేక సంక్షేమ పథకాలు అందించారు. ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిని గెలిపించి చంద్రబాబు నాయుడును మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలి. టీడీపీకి ఓటేసి మన పిల్లల భవిష్యత్తుకి బంగారు బాటలు వేసుకోవాలి. అందరూ 13న కచ్చితంగా పోలింగ్‌బూత్ లకు వెళ్లి ఓటేసి ఎన్డీఏ కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి. పవన్ కల్యాణ్ సినిమాలోని డైలాగు లా లాస్ట్ పంచ్ మనదైతే ఆ కిక్కే వేరబ్బా అన్నట్లు మీ లాస్ట్ పంచ్ బ్యాలెట్ పైన పడాలి. వైసీపీ ఫ్యాను రెక్కలు తెగి కింద పడాలని రోహిత్ అన్నారు.

# ఎన్డీఏ కూటమి ఘన విజయం ఖాయం

## - పయోనీర్ సంస్థ అంచనా

అమరావతి: రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధిస్తుందని మరో సర్వే వెల్లడించింది. ఇప్పటికే పలు సర్వేలు ఎన్డీఏ ప్రభంజనాన్ని అంచనా వేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో పయోనీర్ సంస్థ పేరిట ఒక సర్వే ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఏప్రిల్ 21 నుంచి మే 5 మధ్యన నిర్వహించినట్లు పేర్కొన్న ఈ సర్వేలో ఎన్డీఏ కూటమి మెజార్టీ సీట్లు గెల్చుకుంటుందని అంచనా వేసింది. పార్టీలకు వచ్చే సీట్లతో పాటు ఎంత శాతం ఓట్లు సాధిస్తాయనే విషయాన్ని ఈ సర్వే తెలిపింది. రాష్ట్ర వ్యాప్తంగా 48వేల శాంపిల్స్ సేకరించినట్లు వెల్లడించింది.

ఎన్డీఏ కూటమికి 20 లోక్‌సభ సీట్లు, 126 ఎమ్మెల్యే సీట్లు వస్తాయని తెలిపింది. వైసీపీకి 5 లోక్‌సభ సీట్లు, 33 అసెంబ్లీ సీట్లు వస్తాయని తెలిపింది. 16 అసెంబ్లీ స్థానాల్లో హోరాహోరీ పోరు నెలకొన్నట్లు తెలిపింది. ఓటు షేరు విషయానికి వస్తే ఎన్డీఏ కూటమికి 51 శాతం, వైసీపీకి 43, ఇండియా కూటమికి 4, ఇతరులకు 2 శాతం ఓట్లు వస్తాయని తెలిపింది.

**ఎవరికి ఎన్ని సీట్లు..**

| టీడీపీ + జనసేన. | వై.ఎస్.ఆర్.సి.పి | హోరా హోరీ పోటీ |
|---|---|---|
| MP - 20 | MP - 5 | MP - 0 |
| MLA-126 | MLA - 33 | MLA - 16 |

**ఓట్ల శాతం అంచనా..**

| | |
|---|---|
| NDA | 51% |
| YSRCP | 43% |
| INDIA | 4% |
| Others | 2% |

# మరో ఇద్దరు పోలీసు అధికారులపై వేటు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో మరో ఇద్దరు పోలీసు అధికారులపై ఎన్నికల సంఘం బదిలీ వేటు వేసింది. చిత్తూరు జిల్లా పలమనేరు డీఎస్పీ మహేశ్వర్‌రెడ్డి, సదుం ఎస్సై మారుతిపై ఎన్నికల సంఘం బదిలీవేటు వేసింది. వారిద్దరినీ బదిలీ చేస్తూ మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. వారి బాధ్యతలను కిందిస్థాయి అధికారులకు అప్పగించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్రయాదవ్‌పై దాడి ఘటన నేపథ్యంలోనే ఈసీ చర్యలకు ఉపక్రమించినట్లు సమాచారం. ఇటీవల ఏపీ డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డితోపాటు అనంతపురం రేంజి డీఐజీ ఆర్ఎస్ అమ్మిరెడ్డిని ఎన్నికల సంఘం బదిలీ చేసిన విషయం తెలిసిందే.

# ప్రజల భూములు కాజేయటమే లక్ష్యం

- జగన్‌రెడ్డి చెప్పేదొకటి.. చేస్తున్నది మరొకటి
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను వైసీపీ మేనిఫెస్టోలో ఎందుకు పెట్టలేదు
- చట్టం గొప్పదైతే ఎందుకు వివరాలు దాస్తున్నారు
- మంత్రులు, సలహాదారుల పొంతనలేని సమాధానాలెందుకు?
- ఈ చట్టం ప్రజలకు ఉరితాడే
- ధ్వజమెత్తిన తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో ల్యాండ్, శ్యాండ్, వైన్, మైన్ ఏదీ వదలకుండా ప్రకృతి వనరులను దోచుకున్న జగన్‌రెడ్డి ఇప్పుడు ప్రజల ఆస్తులను కొట్టేసేందుకు కుట్రపన్ని, అందుకోసం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తీసుకు వచ్చారని తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. ఈ చట్టం ప్రజలకు ఉరితాడుగా మురుతుందన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులు సమావేశంలో మాట్లాడుతూ ఈ చట్టంలో సర్వాధికారాలు టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారుల(టీఆర్వో)కే ఎందుకు కల్పించారని ప్రశ్నించారు. భూములు ఒకసారి వివాదాల రిజిస్టర్‌లోకి ఎక్కితే పేదలకు న్యాయం జరుగుతుందా? ఇప్పటికే ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు. ఇప్పుడు ప్రజల ఆస్తుల ఒరిజినల్ డాక్యుమెంట్‌లు ప్రభుత్వం దగ్గర ఉంటే వాటిని తాకట్టుపెడితే ప్రజల పరిస్థితి ఏమిటని మర్రెడ్డి ప్రశ్నించారు.

**పొంతనలేని మాటలెందుకు?**

2023, అక్టోబరు 31 నుంచే చట్టం అమల్లోకి వచ్చినట్లు జీవో జారీ చేశారు. చట్టంలో ముదు సార్లు మార్పులు చేశారు. ప్రజలకు, ప్రతిపక్షాలకు చూపించిన చట్టం ముసాయిదా వేరు. చివరికి అందులో పొందుపరిచిన అంశాలు వేరు. దీన్ని అందరూ గుర్తించారు. ఈ చట్టంపై మంత్రులు బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు, సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, అజయ్ కల్లంలు పొంతన లేకుండా, ఒకదానికొకటి సంబంధంలేని అంశాలను చెబుతూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారు. ఈ చట్టం చాలా గొప్పదని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. అదే సమయంలో ఈ అంశం ఇంకా చట్టరూపం దాల్చలేదని చెబుతున్నారు. ఈ చట్టాన్ని ఇంకా అమలు చేయలేదని ఏపీ హైకోర్టులో అఫిడవిట్ కూడా దాఖలు చేశారు. ఇలా రకరకాలు అబద్ధాలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారు. జగన్ రెడ్డి మాటతప్పడం, మడమతిప్పడం మీద పేటెంట్ పొందారు. జగన్ రెడ్డి చెబుతున్న మాటలకు, చేస్తున్న పనులకు సంబంధం లేకుండా ఉంది. ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తమ పాలిట ఉరితాడే అన్న భావనలోకి జనం వచ్చారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ గురించి వైసీపీ మేనిఫెస్టోలో ఎందుకు పొందుపరచలేదు. నిజంగా ల్యాడ్ టైటిలింగ్ యాక్ట్ ప్రజలు మేలు చేసేదే అయితే దాన్ని ఎందుకు దాచడానికి ప్రయత్నిస్తున్నారు. చట్టంలోని లోపాలపై ప్రశ్నిస్తున్న వారిపై ఎందుకు సీఐడీ ఎంక్వైరీ వేయించారు. ఆ చట్టంలో గొప్పతనం ఏంటో జగన్ రెడ్డే చెప్పొచ్చుగా. ఎందుకు నోరు తెరిచి చట్టం గురించి ప్రజలకు స్పష్టంగా చెప్పడంలేదు. ఎందుకు పొంతన లేని



మాటలు చెబుతున్నారు. ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టం అమల్లోకి వస్తే ప్రజల ఆస్తులకు రక్షణలేదనేది వాస్తవమని మర్రెడ్డి స్పష్టం చేశారు.

**టీఆర్వోలకే సర్వాధికారాలు**

అసలు ఈ టీఆర్వో ఎవరు? ఈ అధికారిని ఎవరు నియమిస్తారు. ఏ స్థాయి అధికారిని ఈ పదవిలో నియమిస్తారు. ఈ టీఆర్వోకు ఏ అధికారాలు ఉంటాయనేది స్పష్టం చేయడంలేదు. పాత వివాదాలు ఒక రిజిస్టర్‌లో, కొత్త వివాదాలకు మరో రిజిస్టర్ లో నమోదు చేస్తారంట. ఈ రిజిస్టర్లలో నమోదు అయితే ఇక భూ యజమాని కోర్టుకు వెళ్లే పరిస్థితి లేదు. వైసీపీ నాయకులు నియమించుకున్న టీఆర్వోల వద్దకే తిరగాలి. ఒక స్థలం డిస్ప్యూట్ రిజిస్టర్‌లోకి ఎక్కితే అమ్ముకోవడానికి, దానం చేయడానికి వీలు లేదు. జగన్ రెడ్డి నియమించిన టీఆర్వో దగ్గరకు వెళ్లి పరిష్కారం చేసుకోవాలి. అక్కడ కాకుంటే హైకోర్టులో రివిజన్ పిటిషన్ వేసుకోవాలి అప్పీల్‌కుకూడా అవకాశం లేదు. ఇలా అయితే పేదలకు న్యాయం ఎక్కడ జరుగుతుంది. ఇది చాలా దుర్మార్గం. ఆస్తులు అమ్ముకోవాలన్నా, కొనుక్కోవాలన్నా టీఆర్వోల వద్దకు వెళ్లి అనుమతి తీసుకోవాలి. బ్యాంకుల్లో ఆస్తులపై అప్పులు తెచ్చుకోవాలన్నా టీఆర్వోల చుట్టూ తిరగాల్సిందే. ఈ చట్టం అమలైతే ఇక టీఆర్వోల చేతిలో ప్రజలు బలికావాల్సిందే. ఇలాంటి విశేష అధికారాలు టీఆర్వోలకు కట్టబెట్టడం ప్రజల ఆస్తులను దోచుకోవడానికే. ఇప్పటికే ప్రకృతి వనరులు దోచుకున్న జగన్ రెడ్డి ప్రైవేట్ ఆస్తులను దోచుకోవడానికే ఈ చట్టాన్ని తీసుకువచ్చారని మర్రెడ్డి దుయ్యబట్టారు.

**వైసీపీకి బుద్ధి చెప్పాలి**

సచివాలయం, ఆంధ్రా యూనివర్శిటీతో పాటు పలు ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు. ప్రజల ఆస్తులను కూడా తాకట్టు పెట్టుకునే హక్కు తెచ్చుకునేందుకే ఈ చట్టం తీసుకొచ్చారు. గతంలో కోల్డ్ స్టోరేజీల్లో పప్పుశనగ పెడితే దాన్ని తాకట్టు పెట్టి రైతులుకు నోటీసులు ఇప్పించారు. అలాంటప్పుడు ఒరిజినల్ డాక్యుమెంట్లు ప్రభుత్వం దగ్గర పెట్టి జనం ఎలా ప్రశాంతంగా ఉండగలరు. ఆస్తులపై వివాదాలు టీఆర్వోకు తెలియపరచకుంటే ఆరు నెలలు జైలు శిక్ష వేస్తామనడం చాలా దుర్మార్గం. ఈ దుర్మార్గమైన చట్టాన్ని వెంటనే రద్దుచేయాలనేది ప్రజలు డిమాండ్. వైసీపీ నేతలు దోచుకోవడానికి తెచ్చిన ఈ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ ను టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేసి ప్రజలకు మేలు చేస్తామని ఇప్పటికే టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించారు. ప్రజలు దీన్ని గమనించి ప్రజల ఆస్తులను కొట్టేస్తున్న వైసీపీకి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని మర్రెడ్డి కోరారు.

## వైకాపా చెర నుంచి ఉత్తరాంధ్రను కాపాడుకుందాం



- గిరిజనులు సంఘటితమై ఎన్డీఏ కూటమిని గెలిపించాలి
- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు కొండారెడ్డి పిలుపు

అమరావతి (చైతన్యరథం): జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ఏ2 విజయసాయిరెడ్డి ఉత్తరాంధ్రను సర్వం దోచేసాడని, రాబోయే ఎన్నికల్లో వైకాపాను ఓడించకపోతే ఈసారి ఉత్తరాంధ్రను వైవీ సుబ్బారెడ్డికి కట్టబెట్టి ఊడ్చేస్తారని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు డాక్టర్ కొండారెడ్డి నరహరి వరప్రసాద్ ధ్వజమెత్తారు. రాష్ట్రాన్ని మూడు ముక్కలుగా విడగొట్టి పాలించిన జగన్‌రెడ్డి ఉత్తరాంధను విజయసాయిరెడ్డికి కట్టి భూకబ్జాలకు, భూదందాలకు పాల్పడ్డారని విమర్శించారు. విజయసాయి రెడ్డి తన వక్ర బుద్ధిని చూపించి అమాయకులైన గిరిజనుల భూములను కబ్జా చేయించి వారి పంట భూములను గంజాయి వనాలుగా మార్చాడన్నారు. రాబోయే ఎన్నికల్లో గిరిజనులు సంఘటితమై ఉత్తరాంధ్రకు వైసీపీ నేతల చెర నుంచి విముక్తి కలిగించాలని మంగళవారం ఒక ప్రకటనలో కొండారెడ్డి పిలుపు ఇచ్చారు. వైకాపాను రాబోయే ఎన్నికల్లో ఓడించకపోతే ఈసారి ఉత్తరాంధ్రను జగన్ రెడ్డి తన చిన్నాన్న వైవీ సుబ్బారెడ్డికి ధారాదత్తం చేయాలని చూస్తున్నాడు. తిరుమల పవిత్రతను అప్రతిష్ట పాలు చేసిన వైవీ సుబ్బారెడ్డిని ఉత్తరాంధ్రలో అడుగుపెట్టనివ్వరాదు. ఉత్తరాంధ్ర గిరిజనులు జాగృతం కావలసిన సమయం ఆసన్నమైంది. వైకాపా ఉన్మాదుల మోసాలకు గురి కాకుండా రాబోయే ఎన్నికల్లో గిరిజనుల ఓట్లన్నీ గంపగుత్తగా తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమికి వేసి ఉత్తరాంధ్రను అరాచక శక్తుల నుండి విడిపించాలి. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు ముందుచూపుతో అరకు లోయలో కాఫీ తోటల పెంపకాన్ని ప్రోత్సహించి ప్రపంచంలో ఓ బ్రాండ్ వ్యాల్యూ సృష్టిస్తే జగన్ రెడ్డి పాలనలో గంజాయికి కేరాఫ్ అడ్రస్ గా తయారు చేశారు. ఓట్లు అడిగేందుకు వైకాపా నాయకులు వస్తే.. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన అరకు కాఫీ తోటలు ఎక్కడంటూ నిలదీయాలన్నారు. గంజాయి సాగుకు పోగా మిగిలిన ఆ కొద్దిపాటి అరకు కాఫీ తోటలు కొద్దిమంది వైకాపా అరాచక శక్తుల చేతుల్లో ఉండిపోయాయని కొండారెడ్డి అన్నారు. నాలుగు లక్షల ఎకరాల భూముల పట్టాలు గిరిజన రైతులకు ఇచ్చామని గొప్పలు చెబుతున్న జగన్ రెడ్డి ఆ నాలుగు లక్షల ఎకరాలు ఎవరికిచ్చారో చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. రాష్ట్రంలో 1/70 చట్టాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసి ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులకు భూహక్కులు కల్పించి గిరిజనులకు తీరని ద్రోహం చేసింది. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు పెద్ద మనసుతో భూములు గిరిజనులకు ఇస్తే.. అధికారంలోకి రాగానే వైసీపీ ప్రభుత్వం గిరిజన రైతులకు అవే భూములకు పట్టాలు ఇచ్చి కొత్త నాటకానికి తెర తీసిందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో వైసీపీ నేతల కనుసన్నల్లో విచ్చలవిడిగా అక్రమ మైనింగ్ జరుగుతోంది. బాక్సైట్ తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగించి కోట్లాది రూపాయలు దోచుకున్నారని ఘాటుగా విమర్శించారు. వైకాపా అరాచక శక్తులను రాబోయే ఎన్నికల్లో గట్టిగా ఎదుర్కొని ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని గిరిజనులను కోరారు. వైకాపా అరాచక పాలన నుంచి విముక్తి కలిగించే శక్తి ఒక్క ఓటుకు మాత్రమే ఉందని ఎన్నికల్లో దాని శక్తి ఏంటో జగన్ రెడ్డికి రుచి చూపించాలని కొండారెడ్డి పిలుపు ఇచ్చారు.

## పోస్టల్ బ్యాలెట్లపై అధికారుల కుట్ర

- పలువురు ఉద్యోగుల ఓట్లు గల్లంతు
- సమాచార లోపం, ఓటింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కరువు
- ఓట్లు చెల్లకుండా చేసే యత్నాలు
- సీఎస్ జవహర్‌రెడ్డి, సీఎంఓ అధికారి ధనుంజయరెడ్డి, ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ఆంజనేయులు సూత్రధారులు
- సీఈఓకు టీడీపీ నేత బుచ్చిరాం ప్రసాద్ ఫిర్యాదు



అమరావతి (చైతన్యరథం): పోస్టల్‌బ్యాలెట్ పోలింగ్ నిర్వహణలో ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డి ఏకపక్షంగా వ్యవహరిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, టీడీపీ రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చిరాం ప్రసాద్ వ్యాఖ్యానించారు. సీఎం క్యాంప్ కార్యాలయ అధికారి ధనంజయరెడ్డి, మాజీ ఇంటెలిజెన్స్ డీజీ పీఎస్ఆర్ ఆంజనేయులతో కలిసి సీఎస్ జవహర్‌రెడ్డి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియలో పెద్దఎత్తున కుట్రకు పాల్పడ్డారని... ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని బుచ్చిరాం ప్రసాద్ డిమాండ్ చేశారు. ఉద్యోగుల్లో ప్రభుత్వ వ్యతిరేకతను గుర్తించిన జగన్ ప్రభుత్వం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను అడ్డుకునేందుకు ఈ అధికారులతో కలిసి కుట్రలకు పాల్పడుతోందన్నారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈఓ) ముఖేష్ కుమార్ మీనాను కలిసి వినతి ప్రతం అందజేశారు. అనంతరం బుచ్చిరాం ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ... వైసీపీకి అనుకూలంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జరిగేలా ప్రభుత్వాధికారులే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో పాల్గొనేలా ఎన్నికల సంఘం అన్ని జాగ్రత్తలు తీసుకుని, అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ప్రధాన కార్యదర్శిని, జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించినప్పటికి సీఎస్ జవహర్‌రెడ్డి, ధనంజయరెడ్డి, పీఎస్ఆర్ ఆంజనేయులు కలిసి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో తీవ్ర గందరగోళాన్ని సృష్టించారని ఆరోపించారు. పోలింగ్ విధుల్లో పాల్గొనే పీవో, ఏపీవోలతో పాటు ఓపీవోలుగానూ వేల మందికి పోస్టల్ బ్యాలెట్లు కేటాయించినా ఫెసిలిటేషన్ సెంటర్ల విషయంలో అధికారులు సరైన సమాచారం ఇవ్వకపోవడం తీవ్ర గందరగోళానికి దారి తీసిందన్నారు. దీనిపై అధికారులను సమాచారం అడిగినా ఎటువంటి సమాధానం ఇవ్వడం లేదని పోస్టల్ బ్యాలెట్లు తీసుకున్న ఎన్నికల సిబ్బంది ఆందోళన వ్యక్తం చేయడం బాధాకరమన్నారు. పోలీసులతో పాటు వివిధ విభాగాలకు చెందిన భద్రతా సిబ్బందికి ఫామ్ -12 కూడా ఇవ్వకపోవడంతో వారంతా ఓటు హక్కు కోల్పోయారని, ఇందుకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని బుచ్చిరాం ప్రసాద్ డిమాండ్ చేశారు. పలు కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు చెల్లకుండా చేసే కుట్ర జరుగుతోందన్నారు. ఓటింగ్లో గందరగోళంపై ఎన్నికల సంఘం స్పందించి... ప్రస్తుతం పోస్టల్ బ్యాలెట్ ఓటు రాని ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకునేలా పోలింగ్ తేదీలను మరో రెండు రోజులు పొడిగించాలని, అర్హులైన వారందరికి అవకాశం కల్పించాలని కోరారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో పాల్గొనే సిబ్బందిని వైసీపీ నేతలు అనేక ప్రలోభాలకు గురి చేస్తున్నారని ఇటువంటి చర్యలు ఏమాత్రం హర్షణీయం కాదన్నారు. ఈసీ ఆదేశాల మేరకు పీఎస్ఆర్ ఆంజనేయులు ప్రస్తుతం ఎన్నికల విధులకు దూరంగా ఉన్నప్పటికీ గతంలో ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పనిచేసినప్పటి పరిచయాలను అడ్డంపెట్టుకుని ఉద్యోగులను ప్రభావితం చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ఈ విషయంలో ఎన్నికల సంఘం అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని వైసీపీ నేతలపై చర్యలు తీసుకోవాలని బుచ్చిరాం ప్రసాద్ కోరారు.

చైతన్యరథం

## 'జనమే జయం' అని నమ్మే పవన్‌ను గెలిపించండి

**- చిరంజీవి పిలుపు**



అమరావతి: జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను గెలిపించాలని ఆయన సోదరుడు, మెగాస్టార్ చిరంజీవి పిలుపు ఇచ్చారు. సినిమాల్లోకి బలవంతంగానే వచ్చినా.. రాజకీయాల్లోకి మాత్రం పవన్ ఇష్టంతో వచ్చారని చెప్పారు. 'జనమే జయం' అని నమ్మే జనసేనానిని గెలిపించాలని పిఠాపురం ప్రజలను కోరారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ వీడియోను చిరంజీవి పోస్ట్ చేశారు. అందరికీ మంచి చేయాలి.. మేలు జరగాలి అనే విషయంలో పవన్ ముందుంటాడు. తన గురించి కంటే జనం గురించి ఎక్కువగా ఆలోచించే మనస్తత్వం నా తమ్ముడిది. ఎవరైనా అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఏమైనా చేయాలనుకుంటారు. కానీ.. పవన్ కల్యాణ్ తన సొంత సంపాదనను కౌలు రైతుల కన్నీళ్లు తుడిచేందుకు ఖర్చు పెట్టడం, సరిహద్దుల్లో ప్రాణాలకు తెగించి పోరాడే జవాన్ల కోసం పెద్ద మొత్తం అందించడం, మత్స్యకారులకు సాయం చేయడం చూస్తుంటే ఇలాంటి నాయకుడు కదా జనాలకు కావాల్సింది అనిపిస్తోంది. ఏ తల్లికైనా తన కుమారుడు కష్టపడుతుంటే గుండె తరుక్కుపోతుంది. ఏ అన్నకైనా తన తమ్ముడు అనవసరంగా మాటలు పడుతుంటే బాధేస్తుంది. అలా బాధ పడుతున్న నా తల్లికి ఒక మాట చెప్పా. నీ కొడుకు ఎంతో మంది తల్లుల కోసం, వాళ్ల బిడ్డల భవిష్యత్తు కోసం చేసే యుద్ధం ఇది చెప్పాను. మన బాధ కంటే అది ఎంతో గొప్పది అన్నాను. అన్యాయాన్ని ఎదిరించకుండా మౌనంగా ఉండే మంచి వాళ్ల వల్లనే ప్రజాస్వామ్యానికి మరింత నష్టమని నమ్మి జనం కోసం జన సైనికుడయ్యాడు. తాను బలంగా నమ్మిన సిద్ధాంతం కోసం తన జీవితాన్ని రాజకీయాల కోసం అంకితం చేసిన శక్తిశాలి పవన్ కల్యాణ్. రాష్ట్ర భవిష్యత్తు కోసం శక్తిని వినియోగించాలి అంటే చట్టసభల్లో అతడి గొంతును మనం వినాలి. 'జనమే జయం' అని నమ్మే జనసేనాని ఏం చేయగలడో చూడాలంటే పిఠాపురం ప్రజలు పవన్ కళ్యాణ్‌ను గెలిపించాలి. మీకు సేవకుడిగా, సైనికుడిగా అండగా నిలబడతాడు. మీ కోసం కలబడి మీ కలలను నిజం చేస్తాడు. గాజు గ్లాసు గుర్తుపై ఓటేసి పవన్‌ను గెలిపించాలని చిరంజీవి కోరారు.

## పవన్ కల్యాణ్‌కు హీరో నాని మద్దతు

అమరావతి: జనసేనాని పవన్‌కల్యాణ్‌కు నేచురల్ స్టార్ నాని మద్దతు తెలిపారు. ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి అడుగుపెట్టిన పవన్‌కల్యాణ్.. ఈ ఎన్నికల్లో గెలవాలని ఆకాంక్షించారు. పిఠాపురం అసెంబ్లీ పోరులో తలపడుతున్న జనసేనానికి ఆల్ ది బెస్ట్ చెప్పారు. సినీ కుటుంబంలో ఒకడిగా పవన్ కల్యాణ్ కు మద్దతు పలుకుతున్నట్లు వివరించారు. 'ఈ ఎన్నికల పోరాటంలో మీరు గెలవాలి.. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నిలబెట్టుకోవాలి. ఆల్ ది వెరీ బెస్ట్ సర్' అంటూ నాని ట్వీట్ చేశారు. ఫిల్మ్ ఇండస్ట్రీ మద్దతు కూడా పవన్ కల్యాణ్ కే ఉంటుందని నాని ఆశాభావం వ్యక్తం చేశారు.

## వివేకా హత్యలో రూ.40 కోట్లు చేతులు మారాయి: షర్మిల

కడప: వివేకా హత్య కేసులో సాక్ష్యాలు తుడిచేస్తుంటే ఎంపీ అవినాష్‌రెడ్డి ఎందుకు మౌనం వహించారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్ జిల్లా కమలాపురంలో మంగళవారం నిర్వహించిన సభలో ఆమె మాట్లాడారు. వివేకా హత్య జరిగిన రోజు ఎవరు చంపారో మాకు కూడా తెలియదు. సీబీఐ సాక్ష్యాలు, ఆధారాలను సేకరించాకే అవినాష్ హస్తం ఉందని తెలిసింది. ఆయన ఎవరెవరితో మాట్లాడారో ఫోన్ రికార్డులు స్పష్టం చేశాయి. అవినాష్ అమాయకుడని సీఎం జగన్, ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి చెబుతున్నారు. వాళ్లను అమాయకులంటే ఎవరైనా నమ్ముతారా? రూ.40 కోట్లు చేతులు మారినట్లు ఆధారాలున్నాయి. ఇన్ని సాక్ష్యాలున్నా ఐదేళ్లుగా అవినాష్‌పై ఒక్క చేయి కూడా పడలేదెందుకు? సాక్షాత్తూ ముఖ్యమంత్రే అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఆయన్ను కాపాడుతున్నారని షర్మిల ఆరోపించారు.

# సీమలో ఫ్యానుకు ముచ్చెమటలు!

- 2014లో వచ్చినన్ని సీట్లూ కష్టమే అని అంతర్గత నివేదికలు
- పులివెందుల మినహా వరుసగా మూడు సార్లు గెలిచిన సీట్లన్నీ ఓడిపోనున్న వైసీపీ
- తీవ్రంగా ఎదురీదుతున్న మంత్రి పెద్దిరెడ్డి
- నాలుగు జిల్లాల్లోని మంత్రులందరూ ఓడిపోతారని వైసీపీ అంతర్గత నివేదిక
- టీడీపీ అధినేత ప్రజాగళం సభల తరువాత నివేదికలు తెప్పించుకున్న సీఎం
- సాగునీరు, ఉపాధి విషయంలో తీవ్ర అసంతృప్తితో సీమ ప్రజలు
- ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలను లైట్ తీసుకున్న జగన్ నేడు మూల్యం చెల్లించక తప్పని పరిస్థితి
- ముస్లింల రిజర్వేషన్లపై వైసీపీ చేసిన ప్రచారాన్ని సీరియస్‌గా తీసుకోని మైనారిటీలు
- నెగటివ్ రిపోర్ట్స్‌పై ఇటీవల రోజంతా ముఖ్యమంత్రి సమీక్ష
- ఈ నెల 6న మరోసారి ప్రచారానికి విరామం ఇచ్చి మరీ సీమపై చర్చలు

తాడేపల్లి: 2024 సార్వత్రిక ఎన్నికల్లో తమను గట్టెక్కిస్తుందని రాయలసీమపై గంపెడు ఆశలు పెట్టుకున్న వైఎస్ జగన్‌కు సీమ జలక్ ఇస్తోంది. సీమలో తిరుగులేదు... ఆ సీటులో ఎదురు లేదు అనుకున్న సీట్లలో సైతం నెగటివ్‌టాక్ జగన్ శిబిరాన్ని తీవ్రంగా కలవరపెడుతోంది. సంక్షేమం ఇచ్చాం....ఎమ్మెల్యేలను వ్యక్తిగతంగా ఆర్థికంగా బలోపేతం చేశాం, అయినా ఎందుకు ఈ పరిస్థితి అని వైసీపీ అధిష్టానం తర్జనభర్జన పడుతోంది. ప్రచారానికి విరామం ఇచ్చి గత శుక్రవారం ఒక రోజంతా తాడేపల్లిలో కూర్చుని జగన్ చేసిన చర్చలు దీనిపైనే అని సమాచారం. సీమలో ఈ పరిస్థితి జగన్‌కు చాలా ఇబ్బందికరంగా మారిందని చెబుతున్నారు. 90 సీట్లతో అయినా ఎన్నికల్లో బయట పడతాం అని నేతలకు సర్దిచెబుతూ వచ్చిన వైసీపీ చీఫ్‌కు ఇప్పుడు సీన్‌రివర్స్ కావటంతో పాలుపోని పరిస్థితి నెలకొంది. తాజా పరిణామాలతో సీమలో ఫ్యానుకు తీవ్ర ఉక్కపోత పరిస్థితి కనిపిస్తోంది.

వాస్తవంగా సీమలో ప్రజలు జగన్ పాలన పట్ల అంత సంతృప్తిగా ఏమీ లేరు. ఈ విషయం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లోనే నిరూపణ అయింది. అయితే తనకుండే సహజమైన అహంకారం, అతివిశ్వాసంతో జగన్ దాన్ని తేలిగ్గా తీసుకున్నాడు. ఆ తరువాత కూడా పార్టీలో పరిస్థితులు...సీమలో స్థితి గతులపై దృష్టిపెట్టలేదు. 2019లో 52 సీట్లకు గాను 49 చోట్ల గెలిపించిన ప్రాంతాన్ని జగన్ నిర్లక్ష్యం చేయడం సీమ ప్రజల మనసులను బాగా గాయపరిచింది. ముఖ్యంగా ఈ ప్రాంతంలో సాగునీటి విషయంలో, డ్రిప్ సబ్సిడీల విషయంలో ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. 2014 నుంచి 2019 వరకు టీడీపీ హయాంలో సాగునీటి కాలువల నిర్వహణ, చెరువులు నింపడం, చివరి భూములకు నీళ్లు ఇవ్వడం, హార్టికల్చర్‌కు ప్రాధాన్యం ఇవ్వడం, పెద్దఎత్తున రైతు సబ్సిడీలు ఇవ్వడంతో రైతులు బాగా లబ్ధి పొందారు. మరోవైపు చిత్తూరు, అనంతపురం వంటి చోట్ల వచ్చిన కంపెనీలు ఆయా ప్రాంతాల్లో ఉద్యోగాలు, ఉపాధికి కారణం అయ్యాయి. అయితే నేడు జగన్ ప్రభుత్వం అటు ఇరిగేషన్‌లో కాని, ఉద్యోగ కల్పనలో గాని కనీస ప్రభావం చూపలేదు. జగన్ తన సభల్లో మీ ఇంటికి బటన్ నొక్కాను అంటున్నాడు తప్ప...ఆ ప్రాంతానికి ఏం చేశాను అనేది చెప్పలేకపోతున్నాడు. ఇవి ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి కారణమని సీమ నివేదికలు తేల్చాయట. మరోవైపు హింసా రాజకీయాలు, ఎమ్మెల్యేల మితిమీరిన దోపిడీ కూడా వైసీపీపై వ్యతిరేకతకు కారణం అని తెలుస్తోంది. వైసీపీ మూడు, నాలుగు సార్లు గెలిచిన చోట్ల అయితే కచ్చితంగా ఈ సారి వైసీపీ ఓటమి పాలవుతుందని సీఎం జగన్ కు నివేదికలు వచ్చాయట. వైసీపీ ఏర్పాటుకు ముందు కాంగ్రెస్‌కు, తరువాత వైసీపీకి కంచుకోటలుగా ఉన్న సీట్లన్నీ ఈ సారి చేజారిపోతున్నాయని వైసీపీ నివేదికలు చెబుతున్నాయి. సీమలో పెద్దిరెడ్డి కూడా చాలా బొటాబొటిగా గెలిచే అవకాశం ఉందట. పెద్దిరెడ్డికి అంగ, అర్థబలాల్లో తిరుగులేకున్నా నేడు ఎదురీదే పరిస్థితిలో ఉన్నారు. ఇక ఆర్థిక మంత్రి బుగ్గన సహా సీమ ప్రాంతంలోని మంత్రులంతా ఓటమి పాలవుతున్నారని నివేదికలు తేల్చాయని సమాచారం. కడప పట్టణంలో సైతం వైసీపీ ఓడిపోతుందని చెబుతున్నారు. బీజేపీ వల్ల ముస్లిం రిజర్వేషన్లు పోతాయి అంటూ వైసీపీ చేసిన ప్రచారం కూడా అనుకున్నంత ప్రయోజనం ఇవ్వలేదని తెలుస్తోంది. టీడీపీ గత 20 ఏళ్లలో గెలవని నందికొట్కూరు సీటు సైతం ఈ సారి తన ఖాతాలో వేసుకోబోతోంది. నెల్లూరు నగరం, మదనపల్లిలో ఎక్కువ సంఖ్యలో ఉన్న మైనారిటీలు సైతం ఈ సారి టీడీపీతోనే ఉన్నారని జగన్‌కు వచ్చిన నివేదికలు ఆ పార్టీని కలవరపాటుకు గురిచేస్తున్నాయి. బీజేపీతో నేడు టీడీపీ అధికారికంగా పొత్తు పెట్టుకుందని...వైసీపీ అంతర్గతంగా ఎప్పటి నుంచో పొత్తులో ఉందని మైనారిటీ వర్గాలు నమ్ముతున్నాయి. సీఏఏ వంటి బిల్లులకు వైసీపీ మద్దతు ఇచ్చిన విషయాన్ని మైనారిటీ వర్గాల్లోకి టీడీపీ కొంత మేర తీసుకువెళ్లగలిగింది.

2014 ఎన్నికల్లో సీమలోని 52 సీట్లకు గాను వైసీపీ 30 సీట్లు గెలుచుకోగా....టీడీపీ 22 సీట్లు గెలుచుకుంది. అయితే ఈసారి ఇది పూర్తిగా తిరగబడుతుందని వైసీపీకి వచ్చిన అంతర్గత నివేదికలు చెబుతున్నాయి. తాజాగా వచ్చిన సమాచారం ప్రకారం అయితే 20 లోపు సీట్లకే వైసీపీ పరిమితం అవుతుందని తెలుస్తోంది. దీంతో జగన్ మళ్లీ ఈ నెల 6 తేదీ తన ప్రచారానికి విరామం ఇచ్చి మరీ ఎన్నికల నిర్వహణపై రోజంతా సమీక్షించారు. కనీసం 20 నియోజకవర్గాల్లో తన మార్క్ విధానాల ద్వారా పోలింగ్ శాతాన్ని తగ్గించి ప్రత్యర్థుల గెలుపు అవకాశాలను దెబ్బకొట్టాలని ప్రణాళికలు రచిస్తున్నారు. మరి జగన్ వ్యూహాలు చివరి నిముషంలో సీమలో ఉక్కపోతను ఎంత వరకు తీర్చగలవో...ఫ్యాను స్పీడును ఎంత పెంచగలవో చూడాలి. అయితే ఇప్పటికే ఆలస్యం అయిందని....ఇప్పుడు ఎటువంటి దిద్దుబాటు చర్యలు తీసుకున్నా ఫలితం ఉండదని నేతలు అభిప్రాయపడుతున్నారు.

# పథకాలు ఆపాలని ఈసీ చెప్పలేదు: సీఈఓ

**- కొంతకాలం ఆగాలని మాత్రమే చెప్పింది**

**- పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ 70 శాతం పూర్తి**

**- అవసరమైతే 9 వరకూ అవకాశం**



అమరావతి: ప్రభుత్వం ఇచ్చే పథకాల్లో దేనినీ ఆపాలని ఎన్నికల సంఘం ఆదేశాలివ్వలేదని, కొంతకాలం తర్వాత ఇవ్వాలని మాత్రమే చెప్పిందని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈవో) ముకేష్ కుమార్ మీనా స్పష్టం చేశారు. ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ ఓటు వేసే అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు. ఉద్యోగులు జాగ్రత్తగా ఉండాలని.. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. విజయవాడలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ సుమారు 70 శాతం పూర్తయిందని సీఈవో చెప్పారు. అవసరమైతే 9వ తేదీ వరకు అవకాశం కల్పిస్తామన్నారు. సొంత నియోజకవర్గాల పరిధిలోనే ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ కోసం మొత్తం 4.30 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా 3.30లక్షల మంది వినియోగించుకున్నారని తెలిపారు. కొన్నిచోట్ల 12-డి ఫారాలు అందడంలో జాప్యం జరిగిందన్నారు. ఇప్పటి వరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోని వారు బుధవారం కూడా ఓటు వేయవచ్చన్నారు. సెక్యూరిటీ డ్యూటీకి వెళ్లిన వారికి ఈనెల 9న కూడా అవకాశం కల్పించినట్టు చెప్పారు. ఇప్పటికే 20 రోజుల సమయం ఇచ్చామని, జూన్ 3 వరకు పోస్టల్ బ్యాలెట్ గడువు పొడిగించడం కష్టమన్నారు. కొన్ని ఫెసిలిటేషన్ సెంటర్ల వద్ద ఓటర్లకు డిజిటల్ పేమెంట్ చేస్తూ.. ప్రలోభ పెడుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. దీనిపై విచారణ చేపడుతున్నామని. తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పోలింగ్ సందర్భంగా అక్రమాలకు పాల్పడిన కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేసినట్టు తెలిపారు. నేతలకు సెక్యూరిటీగా ఉన్న సిబ్బంది, ప్రధాని బందోబస్తులో ఉన్న వాళ్లకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేలా వెసులుబాటు కల్పిస్తున్నామన్నారు. పల్నాడులో హోలోగ్రామ్ ద్వారా ఓటర్లను ప్రలోభ పెడుతున్నారని, దీనిపై విచారణ జరుపుతున్నట్టు మీనా తెలిపారు. కొన్ని పథకాలకు నిధుల విడుదలపై కేంద్ర ఎన్నికల సంఘం వివరాలు కోరిందన్నారు. వాటిపై ఆయా శాఖలను వివరణ అడిగినట్లు చెప్పారు.

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

# కొంపలో కొరకంచులు!

[illegible]

# యువతే.. రాష్ట్రానికి భవిత

[illegible]

**నీరుకొండ ప్రసాద్**

[illegible]

## మాటకు మాట



**ఓటు అనే అస్త్రంతో చంద్రబాబుకు ప్రజలే బుద్ధిచెబుతారు: జగన్మోహన్ రెడ్డి**



[illegible]

# ప్రకాష్‌రెడ్డికి ఓటమి అర్థమైంది.. అందుకే సహనం కోల్పోతున్నాడు

**- అందరి లెక్కలు తేలుద్దాం.. మీరు మెజార్టీపై దృష్టి పెట్టండి**
**- మాజీమంత్రి పరిటాల సునీత సూచన**



రాప్తాడు (చైతన్యరథం): ఓటమి భయంతో ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి గ్రామాల్లో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తుంటే.. ఆ పార్టీ కార్యకర్తలు రాళ్ల దాడులు చేస్తున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె రామగిరి మండలం కుంటిమద్ది, కనగానపల్లి మండలం దాదులూరు, చంద్రాచర్ల, రాంపురం కనగానపల్లి గ్రామాల్లో పర్యటించారు. గ్రామాల్లో రోడ్ షోలు, ఇంటింటా ప్రచారాలు నిర్వహించారు. గ్రామాల్లో పరిటాల సునీతకు అడగడుగునా ఘనస్వాగతం లభించింది. కొన్నిచోట్ల పూలవర్షంతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ... గత ఎన్నికల్లో గ్రామాల వారిగా ఎంత మెజార్టీ తగ్గింది.. అలాగే అక్కడ తాను మంత్రిగా ఉన్నప్పుడు చేసిన పనుల గురించి వివరించారు. మీలో కొందరు నాకు ఓటు వేయకుండా ప్రకాష్ రెడ్డిని గెలిపించారని.. దీని వలన ఆయన మీకు ఏం చేశారో ఒకసారి ఆలోచించుకోవాలని సూచించారు. అదే తన పాలనలో మీకు ఏ సమస్య వచ్చినా నేను స్పందించిన విషయం మర్చిపోవద్దన్నారు. చిన్న చిన్న తప్పులు మా వైపు నుంచి కూడా జరిగి ఉండొచ్చని.. అలాంటివి ఏమీ మనసులో పెట్టుకోవద్దని సూచించారు. ఈ ఐదేళ్ల పాటు రాష్ట్రంలో జగన్ పాలనతోను, రాప్తాడు ప్రకాష్ రెడ్డి తీరుతోనూ ప్రజలు ఎంతో విసిగిపోయారని.. ఎన్నో బాధలు పడ్డారన్నారు. ఇక మీ కష్టాలు తీరే సమయం వచ్చిందని.. మరో నాలుగు రోజుల్లో జరగనున్న ఎన్నికల్లో ప్రకాష్‌రెడ్డికి, జగన్‌రెడ్డికి గట్టిగా తగిలేలా ఓటు రూపంలో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఎన్నికల వేళ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ఓటమి గ్రహించి.. సహనం కోల్పోతున్నారు. అందుకే ఇష్టానుసారం బూతులు మాట్లాడుతూ గ్రామాల్లో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. ఒక ఎమ్మెల్యే మాట్లాడాల్సిన మాటలు ఇవేనా అంటూ నిలదీశారు. ఆయన రెచ్చగొడితే రాంపురంలో వైసీపీ అల్లరిమూకలు రాళ్ల దాడులు చేశారన్నారు. మద్యం మత్తులో పోలీసులను సైతం లెక్కచేయకుండా దాడులు చేస్తున్నారంటే.. వారు ఏ స్థాయిలో ఉన్నారో అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రకాష్ రెడ్డికి ఇదే నా హెచ్చరిక అని.. నీ తాటాకు చప్పుళ్లకు ఎవరూ భయపడరని.. ఎన్నికల ఫలితాల తర్వాత ఎవరు ఊళ్లు విడుస్తారో చూస్తారన్నారు. మేము సహనం కోల్పోవడం లేదని.. నాయకులు సంయమనంతో ఉండాలని సునీత సూచించారు.

## టీడీపీ విజయంతోనే అభివృద్ధి సాధ్యం : మొహమ్మద్ నసీర్



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు తూర్పు నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసీర్ మంగళవారం గుంటూరు 17 డివిజన్లో సాయికృష్ణ నగర్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి వెళ్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి హామీ ఇస్తూ ముందుకు కొనసాగారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ నసీర్ మాట్లాడుతూ... రానున్న ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ విజయం సాధిస్తేనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ సందర్భంగా 17 డివిజన్లో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మహాశక్తి, బీసీలకు రక్షణ చట్టం తదితర అంశాల గురించి ప్రతిఒక్కరికి వివరించారు. వైసీపీ ప్రభుత్వంలో సామాన్యుడికి బ్రతికే స్వేచ్ఛ లేకుండా పోయింది. పేదలకు అందాల్సిన పథకాల సొమ్మును వైసీపీ ప్రభుత్వం వాళ్ల సామాజిక వర్గానికి సంబంధించిన కాంట్రాక్టర్లకు నిధులు మళ్లించి ఖజానా ఖాళీ చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నాడు. వచ్చేనెల నుండి ప్రతి ఒక్కరికి 4వేలు చొప్పున పెన్షన్ అందజేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో చంద్రబాబు ప్రవేశపెట్టిన పథకాలు ఎవరు ప్రవేశపెట్టలేదని, రానున్న రోజుల్లో రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా యువతకు ఉద్యోగాలు రావాలన్నా చంద్ర బాబు మళ్లీ అధికారంలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ మల్లంపూడి శ్రీనివాస్, వార్డ్ ప్రెసిడెంట్ సూర్య శీను, అలీ, గుంటూరు తూర్పు మహిళా అధ్యక్షురాలు వజ్జా లక్ష్మి, రహిమునిస, రతం శెట్టి జగన్, గోగినేని హరికృష్ణ, కొత్తగంటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## చంద్రన్నకు తోడుగా మేము సైతం అంటున్న ఎన్నారై టీడీపీ విభాగం

**- ప్రకాశం జిల్లా టిడిపి అధ్యక్షుడు డా.నూకసాని బాలాజీ ని కలిసిన ఎన్నారై టీడీపీ విభాగం**

ఒంగోలు (చైతన్యరథం): 2024లో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకి అండగా ఎన్నారై టీడీపీ విభాగం రాష్ట్రంలో భారీగా ప్రచారం చేస్తుంది. యువతకు చంద్రబాబు ఇచ్చిన హామీలలో ఉద్యోగాల కల్పన అంశంలో ఎన్నారై టీడీపీ విభాగం నుంచి లక్ష ఉద్యోగాలను కల్పిస్తామని ఎన్‌ఆర్‌ఐ టిడిపి విభాగం ముందుకు వచ్చింది. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీని ఎన్‌ఆర్‌ఐ టిడిపి విభాగం నేత దాసరి రమేష్ మంగళవారం జిల్లా తెదేపా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా విదేశాల్లో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఎన్‌ఆర్‌ఐ టిడిపి విభాగం కృషి చేస్తుందని బాలాజీకి తెలియజేశారు. ఇదే అంశాన్ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులతో కలిసి ప్రజలకు వివరిస్తున్నామని దాసరి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా బాలాజీ కి ఎన్‌ఆర్‌ఐ టిడిపి విభాగం పోస్టర్ను ప్రదర్శించారు.




ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి, టిడిపి రాష్ట్ర ట్రైనర్ డాక్టర్ పసుపులేటి పాపారావు, పూర్ణచంద్ర, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులు చేస్తున్న అరాచకాలను అడ్డుకున్న కొలికపూడి



తిరువూరు (చైతన్యరథం): పుట్రెల గ్రామంలో కూటమి అభ్యర్థి కి మద్దతు ఇస్తున్న వ్యక్తి బిజేపి చండిక వేణు సుమారుగా 50 సంవత్సరాలుగా తన పొలానికి వెళ్లే రహదారిని అక్రమంగా యంత్రాలతో త్రవ్వి తన పొలానికి రహదారి లేకుండా చేస్తున్నారని కూటమి అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. ఆయన మాట్లాడుతూ టీడీపీ కార్యకర్తలను భయభ్రాంతులను చేసి టీడీపీ పార్టీలో నుండి వైఎస్ఆర్ పార్టీలోకి చేరాలని టీడీపీ కార్యకర్తలను బెదిరింపులు వైసిపి నాయకులు గురి చేస్తున్నారన్నారు. అటుగా వెళుతున్న కూటమి అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావు చూసి వెంటనే తన వాహనాన్ని ఆపి దానికి సంబంధించిన అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. ప్రజల సమస్యలు తీర్చండి గాని, ప్రజలకు మీరే సమస్యలను తీసుకొనిరావొద్దు అని వైసీపీ నాయకులను హెచ్చరించారు.

## నంద్యాలలో ఘనంగా నూర్ భాషా దూదేకుల ఆత్మీయ సమావేశం

**- దూదేకులను అన్ని విధాలుగా ఆదుకుంటాం - టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్**



నంద్యాల (చైతన్యరథం): నూర్ భాషా దూదేకుల ఫెడరేషన్ డెవలప్మెంట్‌కి తెలుగుదేశంపార్టీ అన్ని విధాలుగా కట్టుబడి ఉందని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ వ్యాఖ్యానించారు. దూదేకుల ఫెడరేషన్ ఏర్పాటు చేసిందే టీడీపీని అని... ఆ ఫెడరేషన్‌కు మొట్టమొదటి చైర్మన్‌గా నంద్యాలకు చెందిన బాబు అనే వ్యక్తిని నియమించడం జరిగిందన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా నంద్యాల స్థానిక జయంతో వెజ్ వరల్డ్ నందు దూదేకుల ఫెడరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ బాబాన్ ఆధ్వర్యంలో నూర్ భాషా/దూదేకుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ... దూదేకుల ఫెడరేషన్‌కి వైసీపీ ప్రభుత్వం ఏవిధమైన సాయం చేయలేదన్నారు. ఏ ప్రభుత్వ హయాంలో దూదేకులకు మంచి జరిగిందో ప్రజలందరికి తెలుసునని, కాబట్టి ప్రజలందరూ గమనించి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. టీడీపీ అధికారంలోకి వస్తే నూర్ భాషా దూదేకుల ఫెడరేషన్‌కి రూ.100 కోట్లు కేటాయిస్తామని ఫరూక్ తెలియజేశారు. మే 13న జరిగే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను, నంద్యాల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు భూమా బ్రహ్మానందరెడ్డి, బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి తులసిరెడ్డి, డాక్టర్ రవి కృష్ణ, వాసవి స్కూల్ దస్తగిరి, కౌన్సిలర్ జైనబి తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ నియోజకవర్గం 57వ డివిజన్‌లో బోండా ఉమా ఎన్నికల ప్రచారం

విజయవాడ సెంట్రల్ (చైతన్యరథం): నియోజకవర్గ పరిధిలోని 57వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నుండి "జీ ప్లస్ 3" అపార్ట్మెంట్స్ వరకు జనసేన భారతీయ జనతా పార్టీలు బలపరిచిన తెలుగుదేశం పార్టీ విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు ఈ ఎన్నికల ప్రచార రోడ్ షో ను నిర్వహించారు.

ఈ సందర్భంగా బోండా ఉమ మాట్లాడుతూ.. గత తెలుగుదేశం పార్టీ ఈ సెంట్రల్ నియోజకవర్గంలో తాను అధికారంలో ఉండగా జరిగిన అభివృద్దే తప్ప ఈ వైసిపి పాలన లో ఒక్కశాతం కూడా పనులు ముందుకు సాగ లేదు అని,చంద్రబాబునాయుడు అనుభవమున్న వ్యక్తి,పవన్ కళ్యాణ్ నిబద్ధత కలిగిన వ్యక్తి వీరిరువురి కలయిక రానున్న రోజులలో ప్రజలకు మేలు చేయబోతుంది ,జనసేన తెలుగుదేశం కలయికతో వైసీపీ పార్టీ నేతలకు గుండెల్లో దడ మొదలయ్యిందన్నారు.

ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జీతాలు, పెన్షన్ లు కూడా వచ్చే పరిస్థితి లేదు అని. ఒక్క చాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి నిజస్వరూపం ఈ 5 సంవత్సరాలలోనే బట్టబయలైందన్నారు.

ఈ జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది, ఎన్నికలకు ఇంకా 5 రోజులు సమయం



మాత్రమే మిగిలి ఉంది ఈ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాన్ని పాల ద్రోలి మళ్లీ ప్రజలకు స్వర్ణ యుగం లాంటి తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడడానికి సైకిల్ గుర్తు మీద ఓటు వేసి పార్లమెంట్ అభ్యర్థిగా కేసినేని శివనాద్ చిన్నిని సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బొండా ఉమామహేశ్వరరావుకి గెలిపించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ ఎరుబోతూ రమణారావు, బోన సన్యాసిరావు, జనసేన నాయకులు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# నవరత్నాలతో మోసగించిన జగన్‌ను ఇంటికి సాగనంపాలి

**- టీడీపీ నాయకులు పాలకుర్తి తిక్కారెడ్డి, బి.టి.నాయుడు, ఆకెపోగు ప్రభాకర్ ప్రజలకు విజ్ఞప్తి**



కర్నూలు (చైతన్యరథం): గత 2019 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలకు నవరత్నాలంటూ, ఒక్క అవకాశమంటూ జగన్మోహన్రెడ్డి మోసపూరిత వాగ్దానాలిచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజలను నవమోసాలతో ముంచేశారనీ, అందువల్ల మే 13న జరుగబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీని గెలిపించాలనీ కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, ఎమ్మెల్సీ కర్నూలుపార్లమెంట్ ఎన్నికల కో-ఆర్డినేటర్ బి.టి.నాయుడు, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్ గార్లు జిల్లా ప్రజలకు విజ్ఞప్తిచేశారు. వారిరువురు జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా, మీడియా ప్రతినిధుల సమావేశంలో ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జగన్మోహన్రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలోని యువత ఎలాంటి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక వలసకూలీలుగా మారిపోయారనీ, అలాగే జగన్ అనుసరించిన రైతు వ్యతిరేక విధానాల కారణంగా, ముందుచూపులేని కారణంగా రైతాంగం అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడ్డారనీ, అలాగే మహిళలపై హత్యాచారాలు అధికమై వారు బయటకు వెళ్లే పరిస్థితి లేకుండా ఉందన్నారు. ముఖ్యంగా కర్నూలు జిల్లాలో ఎన్నికలలో ఓట్లు అడిగేందుకు వస్తున్న జగన్ జిల్లాకు ఏమి చేశారనీ, ఏ మొఖం పెట్టుకొని వస్తున్నారనీ ప్రశ్నించారు. ముఖ్యంగా జిల్లాలోని పశ్చిమ ప్రాంతానికి అవసరమైనటువంటి వేదవతి, గుండ్రేవుల, ఆర్.డి.యస్., యలియల్స. వంటి వాటిని నిర్వీర్యం చేసి, రైతులకు సాగునీరు, ప్రజలకు త్రాగునీరు లేకుండా చేసినందుకు మీకు ఓట్లు వేయాలా అని వారు జగన్ను ప్రశ్నించారు.

జిల్లాలోని ఆలూరు, ఆదోని, మంత్రాలయం, ఎమ్మిగనూరు, కోడుమూరు, ప్రాంతాల ప్రజలు త్రాగునీటికోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ జిల్లా నుండి 7 మంది ఎమ్మెల్యేలను, ఎంపీని వైసీపీ వారిని గెలిపిస్తే వారు ప్రజలకు త్రాగునీటిని కూడా ఇవ్వలేని నిస్సహాయులయ్యారనీ వారు తెలిపారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా 152 ఎమ్మెల్యేలు, 22 మంది ఎంపీలను 32 మంది ఎమ్మెల్సీలు ఉండి కూడా ఏమి చేతగాని వాడిగా 5 సంవత్సరాల కాలం వెళ్లబుచ్చారనీ, రాష్ట్రంలో పోలవరం కానీ, అమరావతి గురించి గానీ జగన్ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కర్నూలును న్యాయరాజధాని అన్నారు. ఎక్కడుందో చెప్పాలనీ ప్రశ్నించారు. ప్రస్తుతం జరగనున్న ఎన్నికల్లో ఎలాగైనా తిరిగి గెలువాలన్న దురాశతో చేయకూడని అక్రమాలన్నీ చేయడానికి జగన్ సిద్దమయ్యారనీ, నిన్నటి రోజు పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలలో కనీసం కవరింగ్కు కూడా సరైన గమ్ లేకుండా వేసినఓట్లను మార్చేందుకు కుట్రచేశారన్నారు. అలాగే 13వ తేదీన అక్రమాలకు పాల్పడేందుకు, డబ్బు, మద్యం, రౌడీలను సిద్దం చేసుకుంటున్నారనీ, అందుకే ప్రజలు అప్రమత్తంగా ఉండి వై.కా.పా. నాయకుల కుట్రలను దీటుగా ఎదుర్కొని ప్రతి ఒక్కరు మీ అమూల్యమైన ఓట్లను పార్లమెంటు, అసెంబ్లీకి రెండు కూడా తెలుగుదేశంపార్టీ అభ్యర్థుల సైకిల్ గుర్తుకే వేసి జిల్లాలోని 7 ఎమ్మెల్యేలను 1 ఎంపీని గెలిపించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుని చేసుకుంటేనే జిల్లాలోని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్న విషయాన్ని విస్మరించవద్దనీ ప్రతి ఒక్కరికి విజ్ఞప్తిచేశారు.

ఇప్పటికే ప్రజలు జగన్ ఓడించేందుకు సిద్దమైనందున దానిని గ్రహించి అక్రమ మార్గాలను జగన్ ఎంచుకున్నారనీ, వై.కా.పా.నాయకుల అక్రమాలపై జిల్లా, రాష్ట్ర ఎన్నికల అధికారులకు విన్నవించడం జరిగిందనీ, ఎస్పీకి కూడా విన్నవించడం జరిగిందనీ, కనుక ప్రజలు వై.కా.పా. వారికి బయపడాల్సిన అవసరం లేదనీ, ధైర్యంగా ఓటుహక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కె.నాగేంద్రకుమార్, యల్.వి.ప్రసాద్, విజయ్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ప్రజల భూములు దోచుకోవడానికి ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్



**- నియోజకవర్గ పరిశీలకులు చిటికెల రామ్మోహన్ రావు**

రాజోలు (చైతన్యరథం): రాష్ట్రంలో ప్రజల భూములు దోచుకోవడానికి ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ను తీసుకొచ్చారని రాజోలు నియోజకవర్గం పరిశీలకులు చిటికెల రామ్మోహన్‌రావు అన్నారు. రాజోలు తాసిల్దార్ కార్యాలయం వద్ద డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌రావు మాట్లాడుతూ.. దేశంలో ఏ ఒక్క రాష్ట్రంలోనూ కూడా ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ చట్టాన్ని ఏ ప్రభుత్వం తీసుకురాలేదని ఇది ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే జగన్మోహన్ రెడ్డి అడ్డగోలుగా రాష్ట్రాన్ని ప్రజల భూముల్ని దోచుకోవడానికి తీసుకొచ్చిన అక్రమ చట్టం అని రామ్మోహన్‌రావు అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కు సంబంధించిన విషయాలు ఒక్కొక్కటీ రైతులకు తెలుస్తుంటే తాత ముత్తాతల కాలం నుండి వచ్చిన ఆస్తులు గురించి రైతులు లబోదిబో మంటున్నారని ఏ సమయంలో నైనా ఆస్తులు అన్యాక్రాంతం అయ్యే ప్రమాదం ఉందని భయాందోళనలో రాష్ట్ర ప్రజలు, రైతులు ఉన్నారని అన్నారు. రిజిస్ట్రేషన్ పత్రాలు ఇవ్వకపోవడం కనీసం సివిల్ కోర్ట్ పరిధి నుండి ఈ కేసులను తొలగించడం వంటి విషయాలు ప్రజలను మరింత భయ పెడుతున్నాయని రామ్మోహన్ రావు అన్నారు. ప్రజలకు, రైతులకు నష్టం కలిగించే ఇటువంటి చీకటి చట్టాలను రద్దు చెయ్యాలని రామ్మోహన్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముదునూరి చినబాబు రాజు, కేతా శ్రీనివాస్, మంగెన భూదేవి, చెల్లింగి సత్యనారాయణ, గుబ్బల శ్రీనివాస్, చాగంటి స్వామి, గెడ్డం సింహ, పిండి సత్యనారాయణ, సర్పంచ్ ముదునూరి శ్రీనివాస్, పామర్తి రమణ, రావి మురళీకృష్ణ, బందెల పద్మ, రాపాక నవరత్నం, గోనిపాటి రాజు, అడబాల విజయ్, జిల్లెల్ల బాబా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీపై ఆ పార్టీ కార్యకర్తలకే నమ్మకం పోయింది

**- ప్రకాష్ రెడ్డి సోదరుల తీరుతో వారు విసిగిపోయారు**

**- అందుకే మా పార్టీలోకి వచ్చి చేరుతున్నారు**

**- నియోజకవర్గంలో వైసీపీ నుంచి ఇంకా కొనసాగుతున్న వలసలు**



రాప్తాడు (చైతన్యరథం): వైసీపీపై రాష్ట్ర వ్యాప్తంగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలకే నమ్మకం లేకుండా పోయిందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు కొనసాగుతున్నాయి. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో పరిటాల సునీత, పరిటాల సిద్దార్థల సమక్షంలో పలు గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు పార్టీలోకి చేరారు. అనంతపురం రూరల్ మండలం, కందుకూరు, కనగానపల్లి మండలం, వేపకుంట, చెన్నమనాయునికోట, నెమలివరం, ఆత్మకూరు మండలం, తలుపూరు, డి.కె.తండా, చెన్నేకొత్తపల్లి మండలం, హరియాన్ చెరువు, రాప్తాడు, ఇటీకలపల్లి గ్రామాల నుంచి వైసీపీ వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

ఈసందర్భంగా సునీత మాట్లాడుతూ... ఎన్నికలకు ఇక నాలుగు రోజులు మాత్రమే గడువు ఉందని.. మీరు ఒక్కొక్కరు పది మంది చేత టీడీపీకి ఓటు వేయించాలని సూచించారు. టీడీపీని గెలిపించి ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరులకు బుద్ధి చెప్పాలన్నారు. ఇప్పటికే ఆ పార్టీ పని అయిపోయిందని ఆమె అన్నారు. టీడీపీలోకి వస్తున్న వలసలు చూసి ప్రకాష్ రెడ్డి తట్టుకోలేక పోతున్నారన్నారు. పైగా నిన్నటి వరకు జెండా మోసిన నాయకుల్నే అవమానిస్తున్నారని సునీత అన్నారు.

# రాబోయేది కూటమి ప్రభుత్వమే : ఎమ్మెల్యే అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి

**- చెంచుగానిపాలెం వైసీపీ ముఖ్య నేతలు టీడీపీలో చేరిక**

**- జంపాని కి ఝలక్ ఇచ్చిన వైసీపీ నేతలు**

కావలి రూరల్ (చైతన్యరథం): రాబోయేది కూటమి ప్రభుత్వం.. కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు అని చెంచుగానిపాలెం గ్రామస్తులు చెబుతున్నారని కూటమి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. కావలి రూరల్ మండలం చెంచుగానిపాలెంకు చెందిన అన్నం వెంకటస్వామి, తాతా వెంకయ్య, అన్నం కిషోర్, బండ్ల రవీంద్ర, బండ్ల జగదీష్, బండ్ల రామకృష్ణ, దర్శి రవి, కొర్సిపాటి దుర్గారావు, కొర్సిపాటి రమణయ్య, తదితరులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.. మంగళవారం చెంచుగానిపాలెం టీడీపీ నాయకులు నాసిన జాలారావు, పోసిన శ్రీనివాసులు, పత్రి రమణయ్య, బండ్ల రాఘవులు, తాత హరిబాబు, బండ్ల రవీంద్ర అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వీరికి ఎన్డీఏ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.. జడ్పిటిసి సొంత గ్రామంలో వైసీపీ నుండి టీడీపీ లోకి చేరికలు జరగడంతో జంపానికి ఝలక్ ఇచ్చినట్లయింది. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నేతలు మాట్లాడుతూ.. కావ్య క్రిష్ణారెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలు చూసి, కావలిని అభివృద్ధి చేయగలరన్న నమ్మకంతో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందన్నారు.. రాష్ట్రంలో రాబోయేది కూటమి ప్రభుత్వం అని, అభివృద్ధి చేయగల చంద్రబాబు తో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని తెలిపారు.



# రాప్తాడులో ఎటు చూసినా సైకిల్ హవా కనిపిస్తోంది

**- ఈసారి అన్ని గ్రామాల్లో పసుపు జెండా ఎగురుతుంది**

**- ఎన్నికల ప్రచారంలో పరిటాల జ్ఞాన**



రాప్తాడు (చైతన్యరథం) : నియోజకవర్గంలో ఎక్కడ చూసినా సైకిల్ హవా కనిపిస్తోందని పరిటాల రవి పెద్ద కోడలు పరిటాల జ్ఞాన అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె ఉదయం అనంతపురం రూరల్ మండలం, సోమలదొడ్డి పంచాయతీ, పాములాయి గ్రామాల్లో.. సాయంత్రం రామగిరి మండలం, పేరూరు పంచాయతీ, ఏడుగుర్రాలపల్లి గ్రామాల్లో పర్యటించారు. గ్రామస్థులు ఆమెకు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్తూ కూటమి మ్యానిఫెస్టో చూపిస్తూ.. ఈ పథకాలు గురించి మీకు తెలుసా అని ఆరా తీశారు. అన్ని చోట్ల కూటమి మ్యానిఫెస్టో పై మంచి స్పందన కనిపించింది. ఈ సందర్భంగా పరిటాల జ్ఞాన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజా స్పందన చూస్తుంటే.. కచ్చితంగా భారీ మెజార్టీ ఖాయమనిపిస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ టీడీపీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని అన్నారు. రాప్తాడులో సునీతమ్మ అయితే అభివృద్ధి జరుగుతుందన్న అభిప్రాయం ప్రజల్లో ఉందన్నారు.

## ఒక్క అవకాశం ఇస్తేనే ఉన్నవి ఊడగొట్టాడు

**- మరో అవకాశం ఇస్తే ఏమీ మిగల్చడు... ఆలోచించి ఓటేయండి**

**- గన్నవరంలో యార్లగడ్డ వెంకట్రావు, వల్లభనేని బాలశౌరి ఎన్నికల ప్రచారం**



గన్నవరం (చైతన్యరథం): ఒకేఒక్క అవకాశం ఇవ్వాలంటూ అధికారం లోకి వచ్చిన జగన్... రాష్ట్రంలో విధ్వంసం సృష్టిస్తున్నారని ఎన్డీయే కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రా వు వ్యాఖ్యానించారు. ఒక్క అవకాశం ఇస్తేనే ఉన్నవి ఊడగొట్టారని, ఇక మరోసారి గెలిపిస్తే ఏమీ మిగల్చరని అన్నారు. మంగళవారం గన్నవరం మండలం గొల్లనపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన మచిలీపట్నం నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరితో కలిసి ఇంటింటికి వెళ్లి కూటమి మేనిఫెస్టోలోని హామీలను ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజ లంతా సైకిల్ గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యేగా, గాజు గ్లాసు గుర్తుపై ఓటేసి ఎంపీగా బాలశౌరిని గెలిపించాలని యార్లగడ్డ కోరారు. గడిచిన ఐదేళ్లుగా రాష్ట్రం మరో 20 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయిందని, దోచుకోవడం దాచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగిందన్నారు. జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తో పెద్ద ప్రమాదం పొంచి ఉందని, మరోసారి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజల ఆస్తులకు రక్షణ ఉండదన్నారు. విజ్ఞులైన ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని, రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని వెంకట్రావు పేర్కొన్నారు. పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ ప్రభుత్వంలో సగరులకు ఒరిగిందేమీ లేదు

**- కార్పొరేషన్ ద్వారా ఒక్క రూపాయి కేటాయించలేదు**

**- నారా లోకేష్, పెమ్మసాని చంద్రశేఖర్‌ను గెలిపించుకుంటామని సగరులు హామీ**



మంగళగిరి (చైతన్యరథం): భావితరాల భవిష్యత్ కోసం సగరులు అంతా ఏకమై 13న జరిగే ఎన్నికలలో టీడీపీ-జనసేన- బీజేపీ కూటమికి పట్టం కట్టాలని టీడీపీ సగర నాయకులు పిలుపునిచ్చారు. టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో మంగళవారం సగర నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సగర నాయకులు పందేటి తిరుపతయ్య, కర్నాటి శివ సత్యనారాయణ, జుట్టు ఏడుకొండలు మాట్లాడుతూ... జగన్ ప్రభుత్వంలో సగరులకు ఒరిగిందేమీ లేదన్నారు. సగరులు మద్దతు నారా లోకేష్, పెమ్మసాని చందశేఖర్‌కు తప్పకుండా ఉంటుందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీతో నారా లోకేష్‌ను, పెమ్మసాని చంద్రశేఖర్‌ను గెలిపంచుకుంటామని హామీ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో సగరులకు తీవ్ర అన్యాయం జరిగిందని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత సగరుల కుల వృత్తి అయిన భవన నిర్మాణ రంగం పూర్తిగా కుదేలైపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా సగరులు అనేక ఇబ్బందులను ఎదుర్కోవల్సి వచ్చిందన్నారు. ఇసుక ధరలను అధికంగా పెంచడంతో ఇసుక లభించక భవన నిర్మాణ కార్మికులు, దాని అనుబంధ వ్యవస్థ శ్రామికులు ఉపాధికి దూరమయ్యారని దీంతో కుటుంబాలతో పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రస్తుతం భవన నిర్మాణానికి అవసరమయ్యే సామాగ్రి ధరలు పెరగడంతో నిర్మాణ రంగం ఇప్పటికీ సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని తెలిపారు. ఎంతోమంది పనులు లేక ఇతర రాష్ట్రాలకు తరలివెళ్లిపోయారన్నారు. భవన నిర్మాణ కార్మికులకు కనీసం ప్రమాద బీమా చేయించడంలోనూ ఈ ప్రభుత్వం శ్రద్ధ చూపలేదని వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. సగర కార్పొరేషన్ కోటా కింద కోట్ల రూపాయలు మంజూరు చేసిన ఘతన చంద్రబాబుకు దక్కుతుందన్నారు. సగరులను గుర్తించి రాజకీయంగా, ఆర్థికంగా చంద్రబాబు ఆదుకున్నారని, ఆయనను ముఖ్యమంత్రి చేసుకోవడమే సగరుల ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ చిత్తు చిత్తుగా ఓడిపోతుంది

# కూటమి ప్రభుత్వమే వస్తుంది

**- ఉమ్మడి కూటమి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు**



ముమ్మిడివరం (చైతన్యరథం): గడచిన నాలుగున్నరేళ్లుగా రాష్ట్రంలో అభివృద్ధి అనేదే లేకుండా కనుమరుగైన పరిస్థితి కనిపిస్తోందని, త్వరలో జరగనున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకోవడం ద్వారా రాష్ట్ర అభివృద్ధితోపాటు నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందని ముమ్మిడివరం నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు(బుచ్చిరాజు) పేర్కొన్నారు. ముమ్మిడివరం నియోజకవర్గంలోని చెయ్యేరు గ్రామంలో మంగళవారం ఎమ్మెల్యే అభ్యర్థి దాట్ల సుబ్బరాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా సుబ్బరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలనను అంతమొందించేందుకు ఈనెల 13న జరగబోయే ఎన్నికల్లో కూటమిక ఓటువేసి అఖండ మెజార్టీతో నెగ్గించాలని సుబ్బరాజు కోరారు. ఒకప్పుడు ప్రతీ గ్రామంలో సీసీరోడ్లు, సీసీ డ్రైన్లు నిర్మాణాలు చేపట్టామని, కానీ గడచిన అయిదేళ్ల వైసీపీ పాలనలో అభివృద్ధి అనేదే లేకుండా పోయిందని విమర్శించారు. అభివృద్ధి గురించి మాట్లాడుతుంటే సంక్షేమం ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటున్న వైసీపీ పాలకులు సంక్షేమం ముసుగులో నిత్యావసర ధరలు విపరీతంగా పెంచి ఇచ్చినట్లే ఇచ్చి ఏవిధంగా దోచుకుంటున్నారో ప్రజలు గమనిస్తున్నారన్నారు. మద్యపాన నిషేదం చేస్తానని నమ్మబలికి నకిలీ మద్యంను ప్రభుత్వ దుకాణాల్లోనే అధిక రేట్లకు అమ్మి పేదల ఆరోగ్యంతోపాటు ఆర్థికంగా కూడా నడ్డి విరుస్తున్న ఈ అరాచక ముఖ్యమంత్రిని గద్దెదింపేందుకు అంతా ముందుకు కదలాలన్నారు. ముమ్మిడివరం నియోజకవర్గంలో శివారు ప్రాంతాల్లో ప్రజలు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గంలో అన్ని సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. పిలిస్తే పలికే నాయకత్వాన్ని ఎన్నుకోవాలని, ఎవ్వరు ఏ ఆపదలో ఉన్నా ముందుకు వచ్చానని గుర్తుచేశారు. గ్రామం అభివృద్ధి చెందాలి అంటే మళ్ళీ నన్ను తిరిగి ఎమ్మెల్యేగా గెలిపించి శాసన సభకు పంపాలన్నారు.అలాగే తెలుగుదేశం పార్టీ ఎప్పుడు బిసి లకు పెద్ద పీట వేస్తుందని అందుకే బిసి లకు రక్షణ చట్టం,50 సంవత్సరాలకే పెన్షన్ అలాగే పెన్షన్ నెలకు 4 వేలు పెంచిన ఏకైక ప్రభుత్వం మన ప్రభుత్వం అన్నారు. సైకో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో బీసీ కార్పోరేషన్ ను ఉత్సవ విగ్రహంగా చేశారని మండిపడ్డారు. కేవలం కార్పోరేషన్ పదవులు ఇచ్చి దానికి ఎటువంటి నిధులు సమకూర్చని ఈ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా సుబ్బరాజుకు గ్రామంలో ప్రజలు ఘన స్వాగతం పలికారు. హారతులు పట్టి బ్రహ్మరథం పట్టారు ఈకార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు..

## టీడీపీ హయాంలోనే బీసీలకు స్వర్ణయుగం

**- ఎన్నికల ప్రచారంలో ముద్రబోయిన వెంకటేశ్వరరావు వెల్లడి**



గన్నవరం (చైతన్యరథం): టీడీపీ ప్రభుత్వ హయాంలో వెనుకబడిన తరగతులకు రాజకీయపరంగా, పదవుల పరంగా న్యాయం జరిగిందని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, గన్నవరం నియోజకవర్గ టీడీపీ ఎన్నికల సమన్వయకర్త ముద్రబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. గన్నవరం నియోజవర్గ ఎన్డీయే కూటమి టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు, మచిలీపట్నం పార్లమెంట్ ఎన్డీయే కూటమి జనసేన అభ్యర్థి వల్లభనేని బాలశౌరి విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలో స్థానిక టీడీపీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మోడల్ ఈవీఎంలను చూపిస్తూ ఓటర్లను చైతన్యవంతం చేశారు. అనంతరం ముద్రబోయిన మాట్లాడుతూ... గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అసెంబ్లీ స్పీకర్‌గా, ఆర్థికశాఖ మంత్రిగా, శాసనమండలి ప్రతిపక్ష నేతగా యనమల రామకృష్ణుడుని నియమించిన ఘనత తెలుగుదేశంపార్టీకే దక్కుతుందని, ప్రస్తుతం రాష్ట్ర తెలుగుదేశంపార్టీ అధ్యక్షులుగా కింజరపు అచ్చెంనాయుడు ఉన్నారంటే తెలుగుదేశం పార్టీ బీసీలకు ఎంతటి ప్రాధాన్యత ఇస్తుందో అర్థమౌతుందన్నారు. రాబోయే శాసనసభ ఎన్నికల్లో నీతి, నిజాయితీకి మారుపేరు అయిన యార్లగడ్డ వెంకట్రావును గన్నవరం నుంచి అత్యధిక మెజారిటీతో గెలిపించి చంద్రబాబుకు కానుకగా ఇవ్వాలని, మచిలీపట్నం పోర్టుకు కేంద్రం నుంచి నిధులు సాధించే దమ్మున్న నాయకుడు వల్లభనేని బాలశౌరిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ నాయకులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎంపీసీఎస్ అధ్యక్షులు మొవ్వా శ్రీనివాసరావు, గ్రామ టీడీపీ అధ్యక్షులు మొవ్వా వేణుగోపాల్, గ్రామ ప్రముఖులు కొలుసు గంగాజలం, మండపాటి రాంబాబు, కాట్రు పాపారావు, కొలుసు సత్యనారాయణ, కాట్రు అశ్విని, తుమ్మల అంజలి, కసుకుర్తి వేణుబాబు, పుసులూరి పూర్ణవెంకట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఎంతో ప్రమాదకరం

**- రద్దు చేయాలని డిమాండ్ చేసిన పిడుగురాళ్ల రైతులు**



గురజాల (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 2022ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ మంగళవారం పిడుగురాళ్లకు చెందిన మండలం పార్టీ కన్వీనర్ గండికోట వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పలువురు రైతులు స్థానిక ఆర్‌ఐకి వినతిపత్రం అందజేశారు. ప్రజల ఆస్తులకు రక్షణగా ఉండాల్సిన ప్రభుత్వమే అధికారికంగా దోచచేందుకు కుట్ర పన్నిందని, ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తో ప్రజల స్థలాలు, పొలాలు, భూములు తదితర ఆస్తులకు రక్షణ లేకుండా పోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని పలువురు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కోరుముట్ల ఆంజనేయులు, యడ్లపల్లి శివన్నారాయణ, కామేపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు గోళ్ళ గోపాలంరావు, షేక్ సైదు, సాధం హనుమయ్య, ఇతర సీనియర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఈ రాష్ట్రానికి చంద్రబాబు పాలన ఎంతో అవసరం

**- మైలవరంలో వసంతకృష్ణ ప్రసాద్ ఎన్నికల ప్రచారం**



మైలవరం (చైతన్యరథం): వైసీపీ ఐదేళ్ల పరిపాలనలో అన్నివిధాలుగా సర్వనాశనమైన ఈ రాష్ట్రానికి తిరిగి గాడిన పెట్టాలంటే అది ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమని నియోజకవర్గ కూటమి అభ్యర్థి వసంతకృష్ణ ప్రసాద్ వ్యాఖ్యానించారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మైలవరం మండలం తోలుకోడు, వెదురుబీడెం గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కూటమి మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న వసంతకృష్ణ ప్రసాద్ మరికొద్ది రోజుల్లో జరిగే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపిస్తే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. అనంతరం ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ... చంద్రబాబు పాలన చారిత్రక అవసరమని ప్రజలంతా ఎన్డీయే కూటమికి మద్దతు తెలిపాలని కోరారు. మన ప్రజా రాజధాని అమరావతిలోనే ఉండాలన్న... పేదలకు ఇసుక ఉచితంగా రావాలన్న... ఎన్డీయే కూటమి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ఈ నెల 13న జరుగునున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీచేస్తున్న తనకు (వసంత వెంకట కృష్ణ ప్రసాద్) ఈవీఎం మిషన్‌లోని 4వ నెంబర్‌పై నొక్కి సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని, ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న కేశినేని శివనాథ్ (చిన్ని)కి ఈవీఎంలోని 1వ నంబర్‌పై నొక్కి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అక్కల రామ్మోహన్ (గాంధీ), టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఓవైపు ప్రచార హోరు, మరో వైపు వలసల జోరు

**- టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య**



**నందిగామ (చైతన్యరథం):** నియోజకవర్గ టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. నందిగామ పట్టణం 13,14 వార్డుల్లో తంగిరాల సౌమ్యకు ప్రజలు ఘనస్వాగతం పలికారు. అడుగడుగునా పూలవర్షంతో సాధరంగా ఆహ్వానించి అభిమానం చాటుకున్నారు.

ఎన్నికల సమయం దగ్గరపడటంతో పట్టణంలో కూటమి అభ్యర్థి ప్రచారంలో దూసుకెళు న్నారు. గెలుపే లక్ష్యంగా నియోజకవర్గంలో పర్యటిస్తూ ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. పలువురు వైసీపీ నేతలు భారీగా టీడీపీలో చేరుతున్నారు. రాష్ట్రం, నియోజకవర్గంలోలో అభివృద్ధి జరగాలంటే టీడీపీతోనే సాధ్యమని అన్నారు. మాయ మాటలతో మోసం చేస్తున్న మొండితోక వసూల్ బ్రదర్స్‌కు సార్వత్రిక ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలన్నారు. వీరులపాడు మండలం దాచవరం గ్రామం వైసీపీకి చెందిన సుమారు 15 కుటుంబాలు రామిసెట్టి సీతారామయ్య, శ్రీనివాసరావు, , చిట్టారెడ్డి వెంకటేశ్వర్లు, సాంబ, తోట రమేష్, చిట్టారెడ్డి గురవయ్య శ్రీనివాసరావు, రామకృష్ణలు మరియు నందిగామ పట్టమం 14వ వార్డు కు చెందిన గంగవరపు శ్రీనివాసరావు వారి అనుచరులు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. కూటమి అభ్యర్థి శ్రీమతి తంగిరాల సౌమ్య స్థానిక నేతల సమక్షంలో పసుపుకండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

## ప్రజల కోసం పని చేసేవారే అసలైన ప్రజా నాయకుడు

**- ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ, ప్రజల్ని అభ్యున్నతి మార్గంలో నడిపేది కూటమే**

**- గడపగడపనా ఎన్నికల ప్రచారంలో వర్ల కుమార్ రాజా విజ్ఞప్తి**



**పామర్రు (చైతన్యరథం):** ఒక్క సారి గెలిపించండి.. అభివృద్ధి అంటే ఏంటో, ప్రజా సంక్షేమం అంటే ఎలా ఉండాలో చేసి చూపిస్తానని ఎన్డీయే కూటమి అభ్యర్థి వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. పమిడిముక్కల మండలం కూడేరు, లంకపల్లి, శ్రీరంగపురం, సమితలగుంట, అలినీఖిపాలెం, చొరగుడి గ్రామాల్లో కూటమి నేతలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మే 13న సైకిల్ గుర్తుని గుర్తుంచుకోవాలన్నారు. వైసీపీ నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకుని వేల కోట్లు వెనకేసుకున్నారని, ఆ డబ్బుతో ప్రలోభాలకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేయాలని ప్రయత్నిస్తున్నారని, వారికి భయపడి తప్పటడుగేస్తే ఐదేళ్లు ఇబ్బందులు పడతామని అన్నారు. ఐదేళ్ల క్రితం చేసిన చిన్న తప్పిదానికి ప్రజలు ఎలా మూల్యం చెల్లించుకుంటున్నారో గుర్తు చేసుకోవాలన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు, రైతులు, మహిళలు ఇతర అన్ని వర్గాలకు మేలు జరగాలంటే అది కూటమితోనే సాధ్యం అన్నారు. కూటమి అధికారంలోకి రాగానే.. నిధులు సమర్ధవంతంగా వినియోగించుకొని ప్రతి ఇంటికి కుళాయి ఏర్పాటు చేస్తామన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో పేదవాని జీవన దశ దిశ మార్చబోతున్నామని అన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఒక్క అవకాశం ఇవ్వండి.. నియోజకవర్గాన్ని, పల్నాడు ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపించి చూపిస్తామని వర్ల కుమార్ రాజా హామీ ఇచ్చారు.

## గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో వైసీపీకి షాక్ !

**- టీడీపీలోకి వైసీపీ రాష్ట్ర ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి రెబ్బా కిషోర్**



**గుంటూరు (చైతన్యరథం):** గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 22వ డివిజన్‌కు చెందిన సీనియర్ వైసీపీ నాయకుడు, వైసీపీ రాష్ట్ర ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి రెబ్బా కిషోర్ గళ్ళా మాధవి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వీరికి గళ్ళా మాధవి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రెబ్బా కిషోర్ మాట్లాడుతూ... వైసీపీలో ఎస్సీలకు విలువ లేకుండా పోయిందని, ఎస్సీ కార్పొరేషన్‌ను జగన్‌రెడ్డి నిర్వీర్యం చేసారని, దళితులపై థమనకాండ జరుగుతున్న కూడా తాము చూస్తూ ఉండిపోయాం తప్ప, నోరెత్తి ఇది అన్యాయం అని చెప్పలేని స్థితిలో తాము ఉండిపోయామని, ఇక ఆ పార్టీలో ఉండలేమన్న భావనతో వైసీపీని వీడి టీడీపీలో చేరినట్లు కిషోర్ తెలిపారు.

**గుజ్జనగుండ్ల అభివృద్ధికే మొదటి ప్రాధాన్యం**

టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే గుజ్జనగుండ్ల అభివృద్ధికే మొదటి ప్రాధాన్యం ఇస్తామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ,జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి గళ్ళా మాధవి హామీ ఇచ్చారు. మంగళవారం 39,42,43వ డివిజన్ లలో గుజ్జనగుండ్ల, బొర్రాయి సెంటర్, సాయి కృష్ణ నగర్, సుగాలీ కాలనీ, యస్.వియస్ కాలనీలో గళ్ళా మాధవి ఎన్నికల ప్రచారంలో ప్రారంభించారు. డివిజన్‌లో వెనుకబడిన ప్రాంతాలు ఉన్నాయని రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ కూడా సక్రమంగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సాధారణంగా ప్రజలు సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా కోరుకుంటారు. పాలకులు దానికి తగ్గట్టు అభివృద్ధి సంక్షేమంపై దృష్టి పెట్టాలని మాధవి తెలిపారు. ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమ వైపు నడిపి ఏకైక నాయకుడు నారా చంద్రబాబునాయుడు అని మాధవి కొనియాడారు. ఈ కార్యక్రమంలో సింగంశెట్టి వీరయ్య,షేక్ మీరాబీ, వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్, లంకా ఉదయ్, కొమ్మినేని కోటేశ్వరావు, జమ్ముల వీరాంజనేయులు, వడ్లమూడి వెంకటేశ్వరావు, బెజవాద కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థులను గెలిపించండి

**- విజయవాడలో ఎన్నికల ప్రచారం చేపట్టిన నేతలు**



**విజయవాడ (చైతన్యరథం):** వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని గెలిపించాలని, అధి కారంలోకి రాగానే మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటినీ పూర్తి స్థాయిలో అమలు చేస్తామని కూటమి నాయకులు వ్యాఖ్యా నించారు. మంగళవారం విజయ వాడలోని 64వ డివిజన్, 106వ బూత్‌లో టీఎన్‌టీయూసీ నాయకుడు పరుచూరి ప్రసాద్ ఆధ్వర్యంలో బీజేపీ, జనసేన నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలు తెలియజేసే బాండ్లను అందించారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు సదుపాయం, 18 ఏళ్లు నిండిన ఆడబిడ్డలకు ఏడాదికి రూ.18వేల ఆర్థిక సాయం, ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు, చదువుకునే విద్యార్థులకు రూ.15వేలు చొప్పున అందిస్తామని, నిరుద్యోగులకు రూ.3వేల భృతితో పాటు 20 లక్షల ఉద్యోగాలు, రైతులకు ఏడాదికి రూ.20 వేలు పెట్టుబడి సాయంతో పాటు బీసీ రక్షణ చట్టంతో పాటు ఇంటింటికి తాగునీటి సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. ఈనెల 13వ తేదిన జరగబోయే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బోలిశెట్టి వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరి కి వైద్యం చేయండి

**- ఆర్ఎంపీ డాక్టర్ల ఆత్మీయ సమావేశంలో టీడీపీ నేతలు**




**ఉదయగిరి (చైతన్యరథం):** నియోజకవర్గాన్ని పరిపాలిస్తున్న, కుటుంబంతో, ఉదయగిరి ప్రాంతం జబ్బున పడిందని, దీనిని బాగు చేయవలసిన బాధ్యత మీ అందరి పైన ఉందని, వింజమూరు టిడిపి ప్రధాన పార్టీ కార్యాలయంలో జరిగిన ఆర్ఎంపీ ఆత్మీయ సమావేశంలో తెలుగుదేశం నేతలు విన్నవించారు. ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ సోదరుడు కాకర్ల సునీల్ ఆధ్వర్యంలోమంగళవారం జరిగిన అత్మీయ సమావేశంలో ఆర్ఎంపీ డాక్టర్లను ఉద్దేశించి టిడిపి నాయకులు మాట్లాడుతూ, ఉదయగిరి కి పట్టిన జబ్బు వదలాలంటే మీరందరూ తెలుగుదేశానికి మద్దతు ఇవ్వాలని తెలిపారు. ప్రస్తుత పాలకులు చేస్తున్న పనులు మీ అందరికీ తెలుసునని, చదువుకున్న మేధావులైన మీరు, పదిమందికి తెలిసేలాగా ప్రస్తుత పరిస్థితులను వివరించాలన్నారు. అభివృద్ధికి అమడ దూరంలో ఉదయగిరి ఉందన్నారు. దీనికి కారకులు గత 40 సంవత్సరాలుగా పాలిస్తున్న కుటుంబమే అని తెలియజేశారు. కనుక మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు ఉమ్మడి ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా కాకర్ల సురేష్ పోటీ చేస్తున్నారని వారిద్దరు గుర్తు సైకిల్ అని వారుతెలిపారు.

మీ పవిత్రమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి అభివృద్ధికి బాటలు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాకర్ల సునీల్ తెలుగుదేశం పార్టీ నెల్లూరు జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి మాజీ పోలీస్ హౌసింగ్ బోర్డ్ ఛైర్మన్ చిరంజీవి రెడ్డి , తెలుగుదేశం పార్టీ నెల్లూరు జిల్లా పార్లిమెంట్ వైద్య విభాగ అధికార ప్రతినిధి డాక్టర్ షేక్ సిరాజ్ (గ్రామీణ వైద్యుల సంఘం) కమ్యూనిటీ పారామెడికల్ వెల్ఫేర్ అసోసియేషన్ నెల్లూరు అధ్యక్షులు డాక్టర్ ఖాజా మియా షేక్, ప్రధాన కార్యదర్శి వీల్ నారాయణరావు, ఉపాధ్యక్షులు సయ్యద్ ఖాజా మొహిద్దిన్, ఎం శ్రీహరి నాయుడు, జి హజరత్ అయ్యా , ఉదయగిరి నియోజకవర్గ గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

## టీడీపీతోనే గిరిజనులకు న్యాయం

**- టీడీపీ ఎస్టీసెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ధారునాయక్**




**బాపట్ల (చైతన్యరథం):** టీడీపీతోనే గిరిజనులకు న్యాయం జరుగుతోందని టీడీపీ ఎస్టీసెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ధారునాయక్ వ్యాఖ్యానించారు. మంగళవారం బాపట్ల జిల్లా, అద్దంకి నియోజకవర్గంలో జరిగిన గిరిజనుల ఆత్మీయ సమ్మేళనంలో అద్దంకి నియోజకవర్గం టీడీపీ కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవితో కలిసి ఎం.ధారునాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధారునాయక్ మాట్లాడుతూ... గడిచిన ఐదేళ్లలో గిరిజనులను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ద్రోహం చేశాడని, గిరిజనులకు చెందాల్సిన 16 సంక్షేమ పథకాలను రద్దు చేసి రద్దుల ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోతారని ఎద్దేవా చేశారు. వైసీపీ పాలనలో గిరిజనులు జీవితాలు మరో 20 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయాయని, రాష్ట్రంలో రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తానని జగన్ మాట ఇచ్చి మడమ తిప్పాడన్నారు.

గిరిజన యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన జగన్... గిరజనులను గంజాయి సాగుకి పరిమితం చేశారని మండిపడ్డారు. గిరిజన సబ్‌ప్లాన్ నిధులు పక్కదారి పట్టించి దోచుకున్నారని అన్నారు. సొంత బాబాయినే చంపేసిన ఈ జగన్‌రెడ్డి ప్రజలకు మేలు చేస్తానని చెప్పడం వింతగా ఉందన్నారు. ఆయన మాయమాటలునమ్మి మోసపోవద్దని... అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే టీడీపీ కూటమి అధికారంలోకి రావాల్సిన అసవరం ఎంతైనా ఉందన్నారు. రోజురోజుకు కూటమికి ప్రజల మద్దతు పెరుగుతుంటే వైసీపీకి నిద్ర పట్టడంలేదని, మరో ఐదు రోజుల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో అద్దంకి నియోజకవర్గం నుంచి గొట్టిపాటి రవిని అఖండ మెజారిటీతో గెలిపించాలని అప్పుడే నియోజకవర్గంలో గిరిజనులకు సరైన న్యాయం జరుగుతుందని ధారునాయక్ వెల్లడించారు.

# కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ పెన్షనర్ల కష్టాలు తీరతాయి

**- చంద్రబాబు గెలుపు- పెన్షనర్ల పిలుపు పోస్టర్లను ఆవిష్కరించిన ప్రత్తిపాటి**



**చిలకలూరిపేట (చైతన్యరథం):** అనంతరం రాబోయే కూటమి పాలనలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్‌దారుల కష్టాలన్నీ తీరతాయని మాజీమంత్రి, చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు పెన్షన్‌దారులందరికీ 1వ తేదీనే జీతాలు, పింఛన్లు అందిస్తామని స్పష్టం చేశారు. పెన్షనర్లకు ఇవ్వాల్సిన బకాయిల విడుదలతో పాటు వారి కోసం కార్పొరేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావును కలిసి మద్దతు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం-పెన్షనర్ల సంక్షేమం కోసం చంద్రబాబు గెలుపు- పెన్షనర్ల పిలుపు పేరిట రూపొందించిన పోస్టర్లను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. తమను ఆదుకోవడానికి మంచి మనసుతో ఆలోచించిన చంద్రబాబు నాయకత్వంలో తెలుగుదేశం కూటమి విజయానికి కృషి చేస్తామని తెలిపారు. అఖిల భారత రాష్ట్ర పెన్షనర్ల సమాఖ్య మాజీ ప్రధాన కార్యదర్శి, ఏపీ ఎన్జీవో సంఘం మాజీ అధ్యక్షుడు పూర్ణచంద్రరావు మాట్లాడుతూ... ఉద్యోగులను, పెన్షనర్లను, సామాన్య ప్రజానీకాన్ని నడ్డివిరిచిన జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. జగన్‌రెడ్డి పాలనలో ఉద్యోగులకు, పెన్షనర్లకు జరిగిన అన్యాయం గతంలో ఎప్పుడూ జరగలేదని వారంతా ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాల హయాంలో ప్రతి నెలా ఒకటో తేదీన ఠంచనుగా వచ్చే పెన్షన్లు జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 10వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఎదురుచూడాల్సిన పరిస్థితి తెచ్చారన్నారు. ఫలితంగా 17 లక్షల కుటుంబాలు ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు నాలుగున్నరేళ్లపాటు చెల్లించలేదన్నారు. ఆస్పత్రులకు బిల్లులు చెల్లించకపోవడంతో సరైన వైద్య సేవలు అందని దుస్థితి ఏర్పడింది అన్నారు పూర్ణచంద్రరావు. అందుకే పెన్షనర్లు, కుటుంబసభ్యులు, ఉద్యోగులు అందరూ టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులను గెలిపించుకుని చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాలని వారంతా పిలుపునిచ్చారు. జగన్ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో ఉద్యోగులపై 1500కి పైగా కేసులు పెట్టారని అన్నారు. ప్రశ్నించే ఉద్యోగులపై అక్రమ కేసులు పెట్టి జైలుపాలుచేసిన జగన్‌రెడ్డిని ఇంటికి సాగనంపాలని, ఓటు అనే ఆయుధంతో అరాచక పాలనకు బుద్ధి చెప్పాలని తెలిపారు.

# ఎన్డీయే కూటమి అభ్యర్థిగా సుజనా గెలుపు ఖాయం

**- విజయవాడ పశ్చిమలో మాజీ మంత్రి దేవినేని ఉమా ఎన్నికల ప్రచారం**



**విజయవాడ (చైతన్యరథం):** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఒక మంచి మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్ది పేద ప్రజలకు సేవచేసే అవకాశం ఎన్డీయే కూటమి అభ్యర్థి సుజనా చౌదరికి కల్పించిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరావు పేర్కొన్నారు. మంగళవారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ... రాజకీయరంగంలో నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రెండుసార్లు రాజ్యసభ సభ్యునిగా నాలుగు సంవత్సరాలు కేంద్రమంత్రిగా అటు పోలవరం నిధులు తీసుకురావడంలో ఎంతో కృషి చేశారు. మరోసారి పేద ప్రజలకు సేవ చేసే అదృష్టాన్ని ఎన్డీయే కూటమి సుజనా చౌదరికి ఇవ్వడం జరిగిందన్నారు. తప్పకుండా మంచి మెజారిటీతో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుండి సృజనాచౌదరి ఎమ్మెల్యేగా గెలవబోతున్నారని ఉమా విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నేతలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# దందాలు చేసే సంస్కృతి నాది కాదు

**- 2వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో గద్దె రామ్మోహన్**



**విజయవాడ తూర్పు (చైతన్యరథం):** తాను నమ్ముకున్న సిద్ధాంతం కోసం, పదిమందికి సాయం చేయడమే తప్ప, ప్రజల వద్ద దంధాలు చేసి వసూలు చేసుకోవడం తనకు తెలియదని శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ తెలిపారు. మంగళవారం సాయంత్రం 2వ డివిజన్ మసీదు రోడ్, యారం వారి వీధి, కార్మిక నగర్, పడవలరేవు ఏరియాలలో గద్దె రామమోహన్ తన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి అభ్యర్థులగా పోటీ చేస్తున్న తనను ఎమ్మెల్యేగా, కేశినేని చిన్నిని ఎం.పిగా గెలిపించాలని గద్దె రామ్మోహన్ ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాచరిక పాలన నిర్బంధం పాలన కొనసాగుతుందని దీనికి ఈ నెల 13న చరమ గీతం పాడేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నార న్నారు. బలహీన వర్గాలను ఇబ్బందులు పెడుతున్న జగన్ రెడ్డి ఆయన పార్టీ నాయకులు పేదల పొట్ట కొడుతున్నారు. రౌడీయిజం చేయడం, కమీషన్లు చేయడం తన నైజం కాదని, ప్రశాంత వాతావరణంలో ఒకరికి ఒకరు సాయం చేసుకుంటు, అభివృద్ధి దిశగా ముందుకు సాగాలనే విధంగా ముందుకు సాగుతున్నానన్నారు. శాంతిభద్రతలు సమన్వయం కోసమే ఎవరితో తగాదాలుకు పోకుండా ఉంటున్న తనను ఆశీర్వదించాలని గద్దె రామమోహన్ ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో పోతంశెట్టి నాగేశ్వరరావు, దాసరి గాబ్రియేలు, సుగసాని కృష్ణ ప్రసాద్, ఎలిశల శ్రీనివాస్, వెల్లంకి సుధాకర్, పి.రత్న శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వం దిగిపోవాలి... ఎన్డీయే కూటమి అధికారంలోకి రావాలి

**- మాజీ శాసనమండలి చైర్మన్ ఎమ్.ఏ షరీఫ్ పిలుపు - చీరాలలో ఎన్డీయే కూటమి అభ్యర్థుల తరుపున ఎన్నికల ప్రచారం**



**చీరాల (చైతన్యరథం):** రాష్ట్రాభివృద్ధి జరగాలంటే వైసీపీ ప్రభుత్వం దిగిపోవాలని, మైనారిటీల అభ్యున్నతి జరగాలంటే ఎన్డీయే కూటమి అధికారంలోకి రావాలని మాజీ శాసనమండలి చైర్మన్ ఎమ్.ఏ షరీఫ్ పేర్కొన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా చీరాలలో పర్యటించిన ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కూటమి మేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరించి ఎన్డీయే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. చంద్రబాబు ప్రభుత్వం ముస్లిం పిల్లల చదువుల కోసం రూ.50 వేలు ఆర్థిక సాయం చేసిందన్నారు. రంజాన్ తోఫా ఇవ్వడంతో పాటు ముస్లిం ప్రార్థనాల మందిరాల మరమ్మ తులు, నూతన భవన నిర్మాణాల కోసం ఒక్కో జిల్లాకు ఏకంగా రూ.2.5 కోట్లు మంజూరు చేసిందని గుర్తుచేశారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో మైనారిటీలకు చేసింది వీసమెత్తు లేకపోగా రాష్ట్రంలో వారిపై దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోతు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ కార్యకర్తలు దాడులు చేస్తుంటే పోలీసులు, అధికారులు బాధితులైన మైనారిటీలనే బెదిరింపులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. వేల ఎకరాల వక్ఫ్ భూములను కబ్జా చేశారని, మైనారిటీ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశారని. చంద్రబాబు అమలు చేసిన ముస్లిం విద్యార్థులకు విదేశీ విద్య పథకాన్ని రద్దు చేశారని విమర్శించారు. జగన్‌రెడ్డి దృష్టిలో ముస్లింలు ఓటు బ్యాంకు తప్ప మరేదీ కాదని అన్నారు. ముస్లిం మైనార్టీలతోపాటు బడుగు,బలహీన వర్గాలు అభివృద్ధిలోకి రావాలంటే ఎన్డీయే కూటమి అధికారంలోకి రావాలన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో బాపట్ల పార్లమెంట్ కూటమి అభ్యర్థి కృష్ణ ప్రసాద్, చీరాల నియోజకవర్గ కూటమి అభ్యర్థి ఎం.ఎం కొండయ్యను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీలో చేరిన వంశీ అనుచరుడు

**- పార్టీ కండువాకప్పి ఆహ్వానించిన యార్లగడ్డ**



**గన్నవరం (చైతన్యరథం):** గతకొద్ది రోజులుగా గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ అనుచరులు ఒక్కొక్కరుగా ఆ పార్టీ వీడి టీడీపీలో చేరిపోతున్నారు. తాజాగా ఉంగుటూరు మండలం పొట్టిపాడు గ్రామ మాజీ సర్పంచ్ కుమారుడు వంశీ ప్రధాన అనుచరుడిగా కొనసాగిన గుద్దేటి సుధాకర్ మంగళవారం సాయంత్రం టీడీపీలో చేరారు. ప్రసాదంపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో ఉన్న యార్లగడ్డ వెంకట్రావు సమక్షంలో ఆయన టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. యార్లగడ్డ వెంకట్రావు సుధాకర్‌ను ఆయన అనుచరులను సాదరంగా ఆహ్వానించి పసుపు కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు.

# చరిత్ర సృష్టించబోతున్నాం... కూటమిదే విజయం

**- బుజిబుజి నెల్లూరులో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం**



**నెల్లూరు (చైతన్యరథం):** నెల్లూరు పార్లమెంటు నుంచి భారీ మెజారిటీతో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అలాగే నెల్లూరు రూరల్ నుంచి చరిత్ర సృష్టించే మెజారిటీతో తెలుగుదేశంపార్టీ కూటమి అభ్యర్థిగా నేను గెలవబోతున్నామని కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన బుజిబుజి నెల్లూరులో పర్యటించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే అవ్వా,తాతలకు నెలకు 4వేల రూపాయల పెన్షన్ నేరుగా ఇంటివద్దకు తెచ్చి అందిస్తారని, ఏప్రిల్, మే, జూన్ పెన్షన్‌కు రూ.1000లు కలిపి జులై నెలలో మొత్తం రూ.7000లు పెన్షన్‌ను చంద్రబాబు నాయుడు అందిస్తారని అన్నారు. ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎన్నో కష్టాలు పడ్డారని, ఈ కష్టాలు పోవాలంటే తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రావాలన్నారు. ప్రజలకు అందుబాటులో లేని వ్యక్తులకు ఓటు వేయవద్దని, నిత్యం మీ కోసం అందుబాటులో ఉండే తనను దీవించాలన్నారు. మే 13న జరగబోయే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మూడో విడతలో 61.5 శాతం పోలింగ్

– అసోంలో అత్యధికంగా 75 శాతం – మహారాష్ట్రలో అతి తక్కువగా 55 శాతం



ఢిల్లీ: సాధారణ ఎన్నికల్లో భాగంగా మూడో దశ పోలింగ్ పశ్చిమ బెంగాల్లో చెదురుమదురు సంఘటనలు తప్ప అంతా ప్రశాంతంగా జరిగింది. ఎన్నికల సంఘం తెలిపిన వివరాల ప్రకారం మూడో విడతలో 61.5 శాతం పోలింగ్ నమోదైంది. బిజేపీ పాలిత రాష్ట్రమైన అసోంలో అత్యధికంగా 75 శాతం పోలింగ్ నమోదవ్వగా మహారాష్ట్రలో అత్యల్పంగా 55 శాతం రికార్డయ్యింది. మొత్తం 94 స్థానాల్లో మూడో దశ పోలింగ్ జరగాల్సి ఉండగా సూరత్ స్థానంలో బిజేపీ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికవ్వడంతో 93 స్థానాలకే ఎన్నికలు నిర్వహించారు. ప్రధాని సొంత రాష్ట్రమైన గుజరాత్‌లోని అన్ని స్థానాలకు ఈదఫాలో ఎన్నికలు జరిగాయి. 93 స్థానాల్లో దాదాపు 1300 అభ్యర్థుల జాతకాలు ఈవీఎం బాక్సుల్లో నిక్షిప్తమై ఉన్నాయి. ప్రధాని మోదీ ఈ ఉదయం అహ్మదాబాద్‌లోని ఓ పోలింగ్ బూత్‌లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కానీ మూడో దశ పోలింగ్‌లో బీజేపీ మంత్రులు అమిత్ షా, జ్యోతిరాదిత్య సింధియా, ప్రహ్లాద్ జోషి, కాంగ్రెస్ నేత దిగ్విజయ్ సింగ్, ఎస్పి నుండి డింపుల్ యాదవ్, మహారాష్ట్రలోని బారామతి నుండి శరద్ పవార్ కూతురు సుప్రియా సూలె పోటీలో ఉన్నారు. కాగా అసోం తర్వాత బెంగాల్లో అత్యధికంగా 73 శాతం పోలింగ్ జరిగింది. కానీ గుజరాత్‌లో మాత్రం కేవలం 56 శాతం మాత్రమే ఓటింగ్ నమోదయ్యింది. అటు ఉత్తరప్రదేశ్‌లోనూ 55 శాతం మాత్రమే పోలింగ్ జరిగింది. చత్తీస్‌ఘర్‌లో 67 శాతం, బీహార్‌లో 56 శాతం ఓటింగ్ నమోదయ్యింది. గత రెండు దఫాల్లో 66 శాతంగా పోలింగ్ నమోదు కాగా మూడో దశలో పూర్తి ఓటింగ్ వివరాలు వచ్చిన తర్వాత మరికొంత శాతం పెరిగే అవకాశముంది.

## రిజర్వేషన్లపై విపక్ష ఇండియా కూటమి కుట్ర బహిర్గతం : మోదీ



ఢిల్లీ : రిజర్వేషన్లపై విపక్ష కూటమి కుయుక్తులను ఈరోజు ఇండియా కూటమిలో ఓ భాగస్వామ్య పార్టీ నేత బట్టబయలు చేశారని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహారాష్ట్రలోని బీడ్‌లో మంగళవారం జరిగిన ర్యాలీని ఉద్దేశించి ప్రధాని ప్రసంగించారు. పశుగ్రాస కుంభకోణంలో దోషిగా తేలిన నేత రిజర్వేషన్లపై వ్యాఖ్యలు చేస్తూ విపక్ష ఇండియా కూటమి కుట్రను అంగీకరించారని చెప్పారు. ముస్లింలకు రిజర్వేషన్లను కల్పించాల్సి ఉందని ఆయన అన్నారని ప్రధాని తెలిపారు. కాంగ్రెస్‌తో ఏ ఒక్క జాతీయవాద శక్తి లేదని ప్రధాని చెప్పారు. అసలైన ఎన్సీపీ, అసలైన బాల్ థాక్రే శివసేన బీజేపీతో ఉండగా నకిలీ ఎన్సీపీ, నకిలీ శివసేనలు కాంగ్రెస్‌తో జట్టుకట్టాయని ఎద్దేవా చేశారు. వీరంతా బూటకపు హామీలు ఇస్తూ నకిలీ వీడియోలు తయారుచేయడంలో నిమగ్నమయ్యారని ఆరోపించారు. కాంగ్రెస్ తాను పనిచేయదు..పనిచేసేవారిని చేయనివ్వదని, ఇదే ఆ పార్టీ అలవాటని ప్రధాని మోదీ దుయ్యబట్టారు.

## ప్రతి సోమవారం ముడతల దుస్తులే వేసుకోండి..

- ఉద్యోగులకు సీఎస్ఐఆర్ సూచన



న్యూఢిల్లీ : ఆఫీసులకు వెళ్తున్నామంటే చాలు చాలామంది ఇస్త్రీ చేసిన దుస్తులనే వేసుకుంటారు. మరికొందరు అయితే ఫార్మల్స్, ఇన్‌షర్ట్, టై, షూ ఇలా ప్రొఫెషనల్‌గా రెడీ అయి వెళ్తుంటారు. అలాంటిది ఇస్త్రీ లేకుండా ముడతలు పడ్డ దుస్తులను వేసుకుని రావాలని ఆఫీసులే చెబుతుంటే ఎలా ఉంటుంది. ప్రముఖ రీసెర్చ్ సంస్థ కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ సెర్చ్ (సీఎస్ఐఆర్) ఇదే నిర్ణయం తీసుకుంది. ప్రతి సోమవారం రోజు ముడతలు పడ్డ దుస్తులనే వేసుకురావాలని ఉద్యోగులకు సూచించింది. ఈ మేరకు వాహ్ మండేస్‌ను ప్రారంభించింది. ముడతలు మంచివే.. అనే నినాదం కూడా ఇచ్చింది. ఇదేంటి ఎవరైనా ఆఫీసులకు డీసెంట్‌గా రావాలని చెబుతారు.. ఇలా ముడతలు పడ్డ దుస్తులను ఎందుకు వేసుకురమ్మని ఆలోచిస్తున్నారా! ఇదేదో ట్రెండ్ అవ్వాలని తీసుకున్న నిర్ణయం కాదు. దీనివెనుక పెద్ద సామాజిక కోణమే ఉంది.

పర్యావరణ హితం కోసమే ఈ వినూత్న నిర్ణయం తీసుకున్నామని సీఎస్ఐఆర్ మహిళా డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎన్. కలై సెల్వి వెల్లడించారు. సాధారణంగా ఒక జత దుస్తులను ఐరన్ చేసినప్పుడు 200 గ్రాముల కార్బన్ డయాక్సైడ్ విడుదలవుతుందని ఆమె చెప్పారు. దానిని నివారించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. వారం పొడవునా కాకుండా కనీసం ఒక్క రోజు అయినా ఇలా ఇస్త్రీ లేని దుస్తులను ధరించేలా వాహ్ మండేస్ స్కీమ్ తీసుకొచ్చామని చెప్పారు. ఇంధన అక్షరాస్యతలో భాగంగా విద్యుత్ వినియోగాన్ని 10 శాతం తగ్గించడంపై కూడా సీఎస్ఐఆర్ దృష్టి సారించింది.

# బెయిలిస్తే.. సీఎం విధులు నిర్వర్తించొద్దు : కేజ్రీవాల్‌కు సుప్రీం సూచన

- ♦ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికల ప్రచారం నిర్వహించుకోవాల్సిందన్న సుప్రీంకోర్టు
- ♦ సుప్రీంకోర్టు వ్యాఖ్యలకు తీవ్ర అభ్యంతరం చెప్పిన ఈడీ
- ♦ రాజకీయ నాయకులైనంత మాత్రనా కేసులో మినహాయింపులుండవన్న ఈడీ



ఢిల్లీ : ఢిల్లీ మద్యం విధానం కుంభకోణం కేసులో నిందితుడిగా తిహార్ జైలులో ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు కీలక సూచన చేసింది. మధ్యంతర బెయిల్ కోసం వేసిన పిటిషన్ ను మంగళవారం విచారించిన సుప్రీం కోర్టు తాజాగా అరవింద్ కేజ్రీవాల్ కు కీలక సూచన చేసింది. ఈ కేసులో బెయిల్ గనుక ఇస్తే ముఖ్యమంత్రి పదవి బాధ్యతలు నిర్వర్తించవద్దని సుప్రీం కోర్టు పేర్కొంది. అయితే దీనిపై సుప్రీం కోర్టు ఎలాంటి లిఖిత పూర్వక ఉత్తర్వులు జారీ చేయలేదు. లోక్ సభ ఎన్నికల వేళ ఒక పార్టీ నేతగా ఎన్నికల ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయపడింది. అయితే బెయిల్ మంజూరు చేస్తే గనుక ముఖ్యమంత్రి పదవీ బాధ్యతలు మాత్రం నిర్వర్తించరాదని సుప్రీం కో ర్టు వ్యాఖ్యానించింది. ఇదిలా ఉండగా ఢిల్లీలోని రౌజ్ ఎవెన్యూ కోర్టు అరవింద్ కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీని మే 20 వరకు పొడిగించింది. మధ్యంతర బెయిల్ పిటిషన్‌ను అత్యవసరంగా విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు "అరవింద్ కేజ్రీవాల్ ప్రజలు ఎన్నుకున్న ముఖ్యమంత్రి అని, లోక్ సభ ఎన్నికలు ఐదేళ్లకొకసారి మాత్రమే వస్తాయని ఈ సమయంలో ఒక పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికల ప్రచారం చేసుకోవాల్సి అవసరం ఉందని"ధర్మాసనం వ్యాఖ్యానించింది. అయితే ఇందుకు ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తీవ్ర అభ్యంతరం తెలిపింది. ముఖ్యమంత్రి అయినంత మాత్రన ఈ కేసును ప్రత్యేకంగా పరిగణించ కూడదని తెలిపింది. రాజకీయనేతలకు మినహాయింపులు ఉండకూడదని, ఈ కేసులో కేజ్రీవాల్ దర్యాప్తునకు అసలు సహకరించలేదని ఈడీ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ దశలో ఆయనకు బెయిల్ ఇస్తే ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్తాయని ఈ డీ ఆందోళన వ్యక్తం చేసింది. ఒకవేళ మీరు బెయిల్ ఇస్తే ఆయన సీఎం పదవీ బాధ్యతలు నిర్వర్తించేందుకు అనుమతించబోమని ఈడీ తెలిపింది. అందుకు కేజ్రీవాల్ తరఫు న్యాయవాది మాట్లాడుతూ...కేజ్రీవాల్ ఎలాంటి ముఖ్యమైన పత్రాలపైనా సంతకాలు చేయరని, ఆకారణంతో లెఫ్టినెంట్ గవర్నర్ ఆ పత్రాలను తిరస్కరించకుండా చూడాలని కోరారు. ఇరు పక్షాల వాదనలను విన్న సుప్రీం కోర్టు అరవింద్ కేజ్రీవాల్ కు మధ్యంతర బెయిల్ పై తీర్పును రిజర్వ్ చేసింది.

## బెంగాల్ సర్కార్‌కు సుప్రీం ప్రశ్న..? : సీజేఐ చంద్రచూడ్

- సూపర్‌న్యూమెరరీ పోస్టులను ఎందుకు సృష్టించారు ?



బెంగాల్ : బెంగాల్ టీచర్ల రిక్రూట్మెంట్ కేసును ఇవాళ సుప్రీంకోర్టు విచారించింది. 25 వేల మంది ఉద్యోగులను తొలగించాలంటూ కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ బెంగాల్ సర్కారు సుప్రీంను ఆశ్రయించింది. ఆ కేసును సీజేఐ చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. టీచర్ల నియామక ప్రక్రియను తప్పుపడుతూ కోర్టులో కేసు ఉండగా ఎందుకు అదనంగా సూపర్‌న్యూమెరరీ పోస్టులను సృష్టించారని, వెయిటింగ్ లిస్టులో ఉన్న అభ్యర్థుల్ని ఎందుకు రిక్రూట్ చేశారని సీజేఐ చంద్రచూడ్ ప్రశ్నించారు. ఉద్యోగాలను రద్దు చేసే అధికారం హైకోర్టుకు లేదని సీనియర్ న్యాయవాది జైదీప్ గుప్తా వాదించారు. ఆ సమయంలో సీజేఐ కొన్ని ప్రశ్నలు వేశారు. రిక్రూట్మెంట్ అభ్యర్థులకు చెందిన ఓఎంఆర్ సీట్లు ఉన్నాయా అని ఆయన ప్రశ్నించారు.

సున్నితమైన ఈ అంశంలో టెండర్ ఎందుకు జారీ చేయలేదని అడిగారు. డిజిటల్ కాపీలను దాచి పెట్టడం కమీషన్ బాధ్యత అని సీజే తెలిపారు. పరీక్షలకు చెందిన డిజిటల్ డేటా సీబీఐకి కూడా దొరకలేదన్నారు. టీచర్ల నియామకంలో వ్యవస్థీకృత నేరం జరిగిందని సీజేఐ చంద్రచూడ్ అన్నారు. ఈ రోజుల్లో ప్రభుత్వ ఉద్యోగాలు చాలా తక్కువ అని, ఇక వాళ్ల అపాయింట్‌మెంట్‌ను కూడా మలినం చేస్తే వ్యవస్థ ఎలా నడుస్తుందని సీజే ప్రశ్నించారు. ప్రజలకు వ్యవస్థపై నమ్మకం పోతోందన్నారు.

## కుల్గామ్‌లో ఎన్‌కౌంటర్..

- లష్కరే టాప్ కమాండ్ బాసిత్ అహ్మద్ దార్ సహా ఇద్దరు ఉగ్రవాదులు హతం

కశ్మీర్ : దక్షిణ కశ్మీర్‌లోని కుల్గాం జిల్లా రెద్వానీ ప్రాంతంలో ఉగ్రవాదులు, భద్రతా బలగాల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. మృతుల్లో లష్కరే తోయిబా టాప్ కమాండర్ బాసిత్ అహ్మద్ దార్ సైతం ఉన్నాడు. 2021 ఉగ్ర కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటున్నాడు. శ్రీనగర్‌తో పాటు దక్షిణ కశ్మీర్‌లో భద్రతా దళాలు, మైనారిటీలపై దాడులతో సహా 18 కంటే ఎక్కువ కేసుల్లో అతని ప్రమేయం ఉందని అధికార వర్గాలు తెలిపాయి. అతడి తలపై రూ.10లక్షల రివార్డు సైతం ఉందని కశ్మీర్ ఐజీపీ వీకే బిర్డి పేర్కొన్నారు. కశ్మీర్‌లో ఎన్నికల ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించాలని చూస్తే సహించబోమన్నారు. సోమవారం మధ్యాహ్నం సమయంలో ఈ ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నారనే సమాచారం పోలీసులకు అందిందని కశ్మీర్ ఐజీపీ తెలిపారు. పోలీసులతో పాటు భద్రతా బలగాలు సంఘటనా స్థలాలు చుట్టుముట్టాయని.. ఈ క్రమంలో ఉగ్రవాదులు, భద్రతా బలగాల మధ్య భారీగా ఎదురుకాల్పులు జరిగాయన్నారు. ఎన్‌కౌంటర్‌లో నిషేధిత లష్కరే తోయిబా సంస్థ టాప్ కమాండర్ బాసిత్ దార్‌తోపాటు రెద్వానీకి చెందిన ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారని ఆయన చెప్పారు. ఈ మధ్యాహ్నం ఆపరేషన్ ముగిసిందని, సంఘటనా స్థలం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుందని తెలిపారు.



ఇదిలా ఉండగా.. శనివారం సాయంత్రం పూంచ్ జిల్లాలోని సూరన్‌కోట్ తహసీల్‌లోని దన్నా షాసితార్ ప్రాంతంలో ఎయిర్‌ఫోర్స్ వాహనాలపై ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో ఐదుగురు వైమానిక సిబ్బంది గాయపడ్డారు. గాయపడిన సిబ్బందిలో విక్కీ పహాడే వీరమరణం పొందారు. దాడి ఘటన అనంతరం 20 కిలోమీటర్ల పరిధిలో భద్రతా బలగాలు భారీ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాయి. డ్రోన్లతోనూ ఉగ్రవాదుల గురించి ఆరా తీస్తున్నారు. పూంచ్ దాడి తర్వాత సోమవారం ఆర్మీ ఇద్దరు ఉగ్రవాదుల స్కెచ్‌లను విడుదల చేసింది. ఈ ఉగ్రవాదుల ఆచూకీ గురించి ఎవరైనా సమాచారం ఇస్తే వారికి రూ.20లక్షలు ఇస్తామని అధికారులు ప్రకటించారు. ఈ క్రమంలో పలువురిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.